7-1Pg1exHMNWJQE.qxdo/p:7-1Pg1exHMNWJQE.qxd 1/1/02 8:49 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

7-1-2026 బుధవారం సంపుటి: 31 సంచిక: 337 పేజీలు: 16 వెల: 6.50

సిందూర్ నిలిపివేతకు పాక్ లాబీయింగ్

5లో

నేపాల్‌లో మత ఘర్షణలు భారత్ సరిహద్దులు మూసివేత



జ్యోతి యర్రాజీని అభినందిస్తున్న మంత్రి లోకేష్

## జ్యోతి యర్రాజీకి రూ.30 లక్షలు సాయం

అండగా ఉంటామని మంత్రి లోకేష్ హామీ

ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.. మంత్రి అభినందన

**విజయవాడ, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షి ణ కొరియాలోని గుమి వేదికగా ఇటీవల జరిగిన ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం గెలిచిన విశాఖకు చెందిన స్టార్ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 100మీటర్ల హర్డిల్స్‌లో 12.96 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరి సరికొత్త ఛాంపి యన్ షిప్ రికార్డు నెలకొల్పిన జ్యోతి యర్రాజీని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు.

>>2



మిథాలీ రాజ్

## ఉమెన్ టీమ్ మెంటార్‌గా మిథాలీ

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్ణయం

కోచ్‌గా గ్యాసీ స్టీడ్ నియామకం

ఎసిఎ అధ్యక్షుడు కేశినేని నాని వెల్లడి

**విజయవాడ, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ (ఎసిఎ)ను ఏడాది కాలంలోఎంతో అభివృద్ధి చేశామని ఆ సంస్థ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మంగళవారం విజయవాడలో ఎసిఎ పరిపాలనా కార్యాలయం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్, ఎసిఎ కార్యదర్శి సానా సతీశ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడారు కేశినేని శివనాథ్. విశాఖపట్నం స్టేడియాన్ని పునరుద్ధరణ చేశామని తెలిపారు. ఎ గ్రౌండ్‌లానే బి గ్రౌండ్‌లో కూడా రెస్ట్ రూమ్స్ పెట్టబోతున్నామని వెల్లడించారు. విశాఖ స్టేడియంలో కుర్చీలు మారుస్తున్నామని వివరించారు. మిథాలిరాజ్‌ను ఉమెన్ టీమ్‌మెంటార్‌గా నియమించబోతున్నామని వెల్లడించారు. ఎసిఎ చరిత్రలో ఈఏడాది జరిగినన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు గతంలో ఎన్నడూ

>>2

## 31 నుంచి పార్లమెంట్ ఫిబ్రవరి 1న బడ్జెట్?!



### ఆదివారం కావడంతో సందిగ్ధత

పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీదే తుది నిర్ణయం: రిజిజు

**న్యూఢిల్లీ, జనవరి 6:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీ ఆదివారం రావడంతో ఇపుడు ఆరోజు ఎలా ప్రవేశపెడతారన్న చర్చ రసవత్తరంగా కొన సాగుతోంది. 2017నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అయితే 2026లో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ మారుతుందా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్ట వచ్చని కొన్ని ఊహాగానాలు లేచాయి. బడ్జెట్‌ను వారాంతంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. 2025లో బడ్జెట్‌ను శనివారం నాడు ప్రవేశపెట్టారు. అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015 ఫిబ్రవరి 28 (శనివారం), 2016 ఫిబ్రవరి 28 (ఆదివారం) తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సరైన సమయంలో తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. 2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టే వారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్య మయ్యేది. కొత్త ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్ 1) ప్రారంభమైన తర్వాత కూడా కొన్ని

>>2

# పెట్టుబడుల ఫ్లో ఎపి వైపే

సమిష్టి కృషి. మంచి ఫలితాలు, ఇవే అభివృద్ధి మంత్రం

విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం... ట్రూ డౌన్‌కు నాంది పలికాం

సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

రూ.19,391 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం

11,753 మందికి ఉద్యోగావకాశాలు

ఎపి ఐటి ఇన్‌ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరణ



మంగళవారం సచివాలయంలో జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు, మంత్రులు

**విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 2025వ సంవత్సరంలో సమిష్టి కృషి చేయడం వల్లే పెట్టు బడుల్లో మంచిఫలితాలు సాధించామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి సంఘటితంగా ఉంటూ. తనకు సహకరించిన మంత్రులందరికి ఆయన అభినందనలు తెలిపారు. ఇదే మనం చేయాల్సిందన్నారు. ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్ర బాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపిబి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యా టకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టు బడులను 14వఎస్ఐపిబి సమావేశం ఆమోదించింది. మొత్తం గా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపిబి సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సిఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో

>>2

# తీర ప్రాంత రక్షణే లక్ష్యం

గ్రేట్ గ్రీన్ వాల్, 50శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనుల్లో పురోగతి కనబడాలి

నెలాఖరులోపు రూట్ మ్యాప్

సచివాలయంలో అటవీశాఖ సమీక్షలో డి.సిఎం పవన్



మంగళవారం సచివాలయంలో గ్రేట్ గ్రీన్‌వాల్ ఆప్ ఎపి ప్రాజెక్టుపై అధికారులతో సమీక్షిస్తున్న డిసిఎం పవన్

**సచివాలయం, జనవరి 6 ప్రభాతవార్త:** తీర ప్రాంత అడవుల రక్షణ, ఆక్రమణల నిరోధానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరులోపు అందుకు సంబం ధించి ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశిం చారు. తీర ప్రాంతం వెంబడి ఉన్న మొక్కలకు భద్రత కల్పించడం, అటవీ భూములు ఆక్రమణలకు గురికాకుండా చూసే బాధ్యతను తీర ప్రాంత నివాసిత సమాజాలకు అప్పగించాలని తెలిపారు. రాష్ట్రాన్ని 50శాతం పచ్చదనంతో నింపడం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తనకు వ్యక్తిగతంగా నిర్దేశించిన లక్ష్యాల్లో ఒకటని, ఈ ప్రాజెక్టును ప్రతి ష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ శాఖలతో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మంగళవారం వెలగపూడి, సచివాలయం 2వ బ్లాక్‌లోని క్యాంపు కార్యాల యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "భారత దేశంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. సుమారు 974 కిలోమీటర్ల పొడవు ఉన్న తీర ప్రాంతాన్ని విపత్తుల నుంచి రక్షి ంచడంతోపాటు రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముఖ్య మంత్రి నాయకత్వంలోని కూటమి

>>2





## టిటిడి పరకామణి కేసు ఆ పోలీసులపై క్రిమినల్ కేసులు పెట్టండి

శాఖాపరమైన చర్యలు అవసరం

కేసు దర్యాప్తులో ముందుకు వెళ్లవచ్చు

సిఐడి, ఎసిబి అధికారులకు హైకోర్టు ఆదేశం

కానుకల లెక్కింపు సమగ్ర నివేదికివ్వండి

విచారణ 8కి వాయిదా

**విజయవాడ, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి పరకామణి కేసు విచారణలో ఎపి హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికా రులపై క్రిమినల్ కేసులు నమోదు

>>2

ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోనే

# సీమ సస్యశ్యామలం



మంగళవారం పబ్లిసిటీ సెల్లో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు

సీమ లిఫ్ట్‌పై వైసిపిదంతా దుష్ప్రచారం

అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మట్లేదు

పోలవరం- బొల్లాపల్లి- కృష్ణ లింక్ ప్రణాళికపైనా దృష్టి

జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

**సచివాలయం, జనవరి 6 ప్రభాతవార్త:** దార్శనికుడైన చంద్రబాబు, స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్య మంత్రులుగా పని చేస్తున్న కాలంలోనే రాయలసీమకు జీవనాడిలా ఉన్న ప్రతి నీటి వనరుకీ పునాది వేయడం జరిగిందని, తద్వారా కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారిందని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సాగునీటి రూపంలో కృష్ణా జలాలను తీసుకురావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపిన నాయకుడు నందమూరి తారకరామారావు అన్నారు. 1983లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన రాయలసీమ కరువును నివారించేందుకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని గుర్తించి, దూరదృష్టితో తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలుగోడు బ్యాలెన్సర్, గోరకల్లు,

>>2

## ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు



45 సమస్యాత్మక కేంద్రాలపై నిఘా

ప్రాక్టికల్ పరీక్షలు కఠినతరం

ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశం

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షల నిర్వ హణపై విద్యా మండలి కీలక నిర్ణయాలు తీసు కుంది. రాష్ట్రంలోని అన్ని ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా ఆదేశించారు. ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు రెండు విడతలుగా ఈ ప్రాక్టికల్స్ జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను నేరుగా బోర్డు కార్యాలయానికి అనుసంధానం చేయాలని, దీనివల్ల పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని రంజిత్ బాషా తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 45 సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేకంగా సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి, వాటిని రాష్ట్ర కార్యా లయం నుంచే నిరంతరం పర్యవేక్షి ంచనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల పబ్లిక్ పరీక్షలు, ఇంటర్ విద్యలో చేపడుతున్న కార్యక్రమాలపై నిర్వ హించిన సమీక్షలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారి ఇంటర్ మొదటి ఏడాది పరీక్షల విధా నంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టినట్లు రంజిత్ బాషా వివరించారు. ఈ మార్పులపై పరీక్షా కేం ద్రాల సిబ్బంది, అధికారులు సంపూర్ణ అవ గాహనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వ ర్తించాలని సూచించారు. ఫిబ్రవరి

>>2



## సోనియాకు అస్వస్థత

ఆస్పత్రికి తరలింపు

ఆందోళన అనవసరం

వైద్యుల ప్రకటన

**న్యూఢిల్లీ, జనవరి 6:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ మరోసారి అనారోగ్యానికి గుర య్యారు. తీవ్రమైన దగ్గు, శ్వాసకోశ సమ స్యలతో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసు పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరి స్థితి స్థిరంగా ఉంది. ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని ఆసుపత్రి

>>2

## రాజధానిలో అనాథలకు పెన్షన్

కృష్ణా నదీ తీరాన్ని మెరీనాగా అభివృద్ధి

వాటర్ ఫ్రంట్, జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు

పిపిపిలో ల్యాండ్ స్కేప్ పనులు

సిఆర్‌డిఎ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధా నిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లను మైనర్లు అయిన అనాథలకు వర్తింప చేయ్యాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాజధాని ప్రాంత నిర్మాణాలు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాజధాని అమరావతిలో జరిగిన ఏపీ సీఆర్డీఏ 57వ అథారిటీ సమావేశం జరిగింది. మంత్రులు నారా యణ, పయ్యావుల కేశవ్, సీఎస్ విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఆర్థిక శాఖల ఉన్నతాధి కారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రైతు లకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో వీధి శూల ఉన్న 112 ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటా యింపునకు అంగీకారం తెలిపారు. రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లను మైనర్లు అయిన అనాథలకు వర్తింప చేయ్యాలని ఆమోదం తెలిపారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీరాన్ని మెరీనా తరహాలో అభివృద్ధి పరచాలనే ప్రతిపాదనలను ఈ సీఆర్డీఏ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వాటర్ ఫ్రంట్, జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ల్యాండ్ స్కేప్ పనులకు పీపీపీ విధానంలో చేపట్టేందుకు టెండర్లు పిలవాలని కూడా నిర్ణయించారు. ఏపీసీఆర్డీఏలో 754 పోస్టులకు ర్యాటిఫికేషన్ చేసేందుకు సీఎం ఓకే చెప్పారు. ఈ ప్రాంతంలో తల్లిదండ్రులతో పాటు భూమి లేని ఏడుగురు మైనర్లకు పెన్షన్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారన్నారు. వాణిజ్య ప్లాట్లకు గతంలో వాస్తు వద్దన్నారు. అయితే వాటిలో కొన్నింటిని పరిశీ లించాలని కోరారని పేర్కొన్నారు. వీటి తోపాటు ఇలాంటివి 112 ఉన్నాయని,

>>2



## నేడు ఢిల్లీకి చంద్రబాబు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లను న్నారు. బుధవారం సీఎం ఢిల్లీ పర్యటన ఖరారు అయినట్లు కీలక సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో చంద్ర బాబు భేటీ కానున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఫిబ్రవరి 1న ఆది వారం 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఇదే సమయంలో కీలక బిల్లు లను సభలో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ క్రమంలో అమిత్‌షా తో చంద్రబాబు భేటీలో

>>2

# పెట్టుబడుల ఫ్లో ఏపి వైపే

>> భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సిఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ '2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టిసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఎపిలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం:** విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ.3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎపికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని సిఎఇ పేర్కొన్నారు.

**ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిపై ఫోకస్:** 'సూర్యలంక అత్యంత సురక్షితమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్ బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరుపేట వద్ద ఉన్న చిన్ని చిన్న ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పొరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఎపిటిడిసి రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల ఆదాయం టూరిజం కార్పొరేషన్‌కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు- పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఎపి ట్రావెల్ మార్ట్‌లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి." అని సీఎం చెప్పారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు మేలు.**

"మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ సమీపంలో మరింత భూమిని పరిశ్రమల కోసం సిద్ధం చేయండి. ఎంప్లాయిమెంట్ పోర్టల్ కూడా త్వరలోనే అందుబాటులోకి రావాలి. స్పేస్ సిటీ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయి. మాకవరపాలెం వద్ద ఫుడ్ పార్క్ సహా అల్యూమినియం డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలు వచ్చేలా చూడండి. దీని కోసం ఇండస్ట్రియల్ పార్క్ సిద్ధం చేయండి అని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్ఐపిబి సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి ఐటి ఇన్‌ఫ్రా పోర్టల్ ను ప్రారంభించారు. 14వ ఎస్ఐపిబి సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టిజి భరత్, కందుల దుర్గేష్, బిసి జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సిఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ఎస్ఐపీబీ సమావేశంలో పెట్టుబడులు**

**14వ ఎస్ఐపీబీ సమావేశంలో 14 సంస్థలకు చెందిన రూ. 19,391 కోట్ల పెట్టుబడులు, 11,753 ఉద్యోగ అవకాశాలకు ఆమోదం లభించింది. ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలను గమనిస్తే ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్ బాపట్ల జిల్లా రూ. 187.58 కోట్లు, 250 ఉద్యోగాలు, సైవెన్, యూనిఫై కన్సార్షియం, బాపట్ల జిల్లా రూ.183.87 కోట్లు, 196 ఉద్యోగాలు, శుభం ఇంద్రనీర్ కన్సార్షియం, బాపట్ల జిల్లా రూ.64.44 కోట్లు, 100 ఉద్యోగాలు. ఇస్కాన్, సత్యసాయి జిల్లా రూ.425.20 కోట్లు, 1035 ఉద్యోగాలు, సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్, అనంతపురం జిల్లా రూ.200.82 కోట్లు, 245 ఉద్యోగాలు, నవ ఫుడ్ సెంటర్, తిరుపతి జిల్లా రూ.44.42 కోట్లు, 500 ఉద్యోగాలు, వెబ్ సోల్ రెన్యూవబుల్, నాయుడుపేట రూ.3538 కోట్లు, 1980 ఉద్యోగాలు, టాటా పవర్, నెల్లూరు జిల్లా రూ. 6675 కోట్లు, 1000 ఉద్యోగాలు, రామ్ కో సిమెంట్స్, నంద్యాల జిల్లా రూ.1500 కోట్లు300 ఉద్యోగాలు, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్, కడప జిల్లా రూ.5571 కోట్లు, 5000 ఉద్యోగాలు, ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్, తిరుపతి జిల్లా రూ.578 కోట్లు 382 ఉద్యోగాలు, పయనీర్ క్లీన్ యాంప్స్, చిత్తూరు జిల్లా రూ.159 కోట్లు, 600 ఉద్యోగాలు, రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్, విజయనగరం జిల్లా రూ.234 కోట్లు 165 ఉద్యోగాలు, రిలయెన్స్ కన్స్యూమర్స్, అనకాపల్లి జిల్లా రూ.30 కోట్లు.**

# కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితులకు బెయిల్

**మదనపల్లె క్రైమ్, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసులో 6 మంది నిందితులకు మదనపల్లె ఏ డీజే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నవంబర్ 10వ తేదీ మదనపల్లి ఎటువంటి అనుమతులు లేకుండా గ్లోబల్ హాస్పిటల్ లో కిడ్నీ మార్పిడి చేస్తుండగా యమునా అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో 13 మంది నిందితులపై కేసు నమోదు చేశారు. వీరిలో ఏ 1 ఆంజనేయులు, ఏ 2 పార్థసారధి రెడ్డి లతో పాటు మరో ఏడు మందిని అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించగా, వీరిలో 6 మందికి సోమవారం మదనపల్లి ఏ డి జె కోర్ట్ జడ్జి సూర్యనారాయణమూర్తి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బెయిల్ పొందిన వారిలో ఏ 2 పార్థసారధి రెడ్డి, పిల్లి పద్మ, సత్య, సూరిబాబు, కొండయ్య, సుమన్ లు ఉన్నారు. దీంతో మంగళవారం సాయంత్రం వారు సబ్ జైలు నుంచి బయటకు రావడం జరిగింది.




మంగళవారం దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలంటూ ఆప్ అగ్రనేత సౌరబ్ భరద్వాజ్ నేతృత్వంలో ఆందోళన



మంగళవారం న్యూఢిల్లీ కౌసల్యభవన్‌లో సాంస్కృతిక వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్

# క్రిమినల్ కేసులు పెట్టండి

>> చేయాలని ఆదేశాలిచ్చింది. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సిఐడి, ఎసిబి అధికారులని ఆదేశించింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సిఐడి నివేదికలో స్పష్టంగా ఉందని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. సిఐడి, ఎసిబి దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని ఆదేశాలు జారీ చేసింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు తెలిపింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 8కి వాయిదా వేసింది. తిరుమల పరకామణిలో కానుకల లెక్కింపు విషయంలో సమర్పించిన నివేదికపై తిరుమల తిరుపతి దేవస్థానంను హైకోర్టు మంగళవారం కొన్ని ప్రశ్నలు అడిగింది. లెక్కింపునకు లుంగీలతో వచ్చే బదులుగా ప్రత్యామ్నాయ విధానాన్ని ప్రస్తావించలేదని ప్రస్తావించింది. కానుకల లెక్కింపునకు టేబుళ్ల ఏర్పాటుపై వివరాలు లేవని పేర్కొంది. ఇటతో చర్చించి వివరాలు కోర్టు ముందు ఉంచుతామని టీటీడీ తరఫు న్యాయవాది తెలిపారు. కేసులో ప్రమేయం ఉన్నవారిపై శాఖాపరమైన చర్యలు అవసరమని హైకోర్టు వ్యాఖ్యానించింది.

## సిసి కెమెరాలు

>> 23 నుంచి మార్చి 24 వరకు జరగనున్న పబ్లిక్ పరీక్షలతో పాటు ప్రాక్టికల్స్‌ను కూడా అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకే ఈ కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. సీసీ కెమెరాల నిఘా నేపథ్యంలో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం ఉండదని అధికారులు చెబుతున్నారు.

# నేడు ఢిల్లీకి చంద్రబాబు

>> అమరావతికి చట్టబద్ధత పైన తుది నిర్ణయం జరిగే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ.. 2026-27 బడ్జెట్ పైన కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ సమయంలో ఏపీకి కేంద్రం నుంచి మద్దతు కోరుతూ ఇప్పటికే చంద్రబాబు గత ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులకు వినతులు ఇచ్చారు. ఈ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశం అయ్యారు.

ఏపీకి కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాల్లో ప్రాధాన్యత పెరిగేలా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక, కీలక మైన అమరావతికి చట్టబద్ధత పైనా చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే 2024 నుంచి అమరావతి ఏపీ రాజధానిగా కేంద్రం చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు లేఖ రాసింది. 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంది. దీంతో. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఏపీ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ ఈపార్లమెంట్ లో బిల్లు ప్రతిపాదించేందుకు కసరత్తు జరుగుతోంది. అదే విధంగా కేంద్రం ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రతిపాదించనుంది. జమిలి ఎన్నికలపైన బిల్లు తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. దీంతో మిత్రపక్షాలతోనూ ఈ అంశాల పైన బీజేపీ నాయకత్వం చర్చిస్తోంది.

# రాజధానిలో అనాథలకు పెన్షన్

>> వాటిని లాటరీ పద్ధతి ద్వారా ఇచ్చేలా నిర్ణయం తీసుకుందమని పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ చేసిన ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకరించారు. కృష్ణా రివర్ ఫ్రంట్‌లో మెరీనా వద్ద 60 బోట్లు పార్కింగ్‌కు పీపీపీ మోడ్‌లో ఒక ఎకరం ఇచ్చేందుకు సీఆర్డీఏ అంగీకరించింది సీడ్ యాక్సెస్ రోడ్డు మీద నాలుగున్నర ఎకరాల ల్యాండ్ పూలింగ్ పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఈ భూమికి బుధవారం ల్యాండ్ అక్విజేషన్‌కు నోటీసు ఇస్తున్నామని.. ఇది తప్పనిసరి పరిస్థితుల్లో ఇవ్వాల్సి వస్తోందన్నారు. ప్రొసీజర్ ప్రకారం ఆ భూమిని తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

అమరావతి రాజధాని నగరంలో మౌలిక వసతుల కల్పన, భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని చెప్పారు. సమావేశం అనంతరం మంత్రి నారాయణ, మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం లాంటివి అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందులోభాగంగా రైల్వే ట్రాక్, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డుకు 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించామన్నారు. బుధవారం ఎండ్రాయి, వడ్డమాను గ్రామాల్లో ఈ కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రకటించారు.

పెదకూరపాడులోని ఎండ్రాయి, తుళ్లూరు మండలంలోని వడ్డమానులో తాను పాల్గొంటానని మంత్రి నారాయణ తెలిపారు. ఆయా గ్రామాలకు వీలైనంత తొందరలో మౌలిక వసతులు కల్పిస్తామని ప్రకటించారు. ముందు ఈ గ్రామాల్లో 2 లైన్ల రహదారుల నిర్మాణం పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు. 16666.57 ఎకరాలు మొత్తంగా ల్యాండ్ పూలింగ్‌కు తీసుకోవాలని నిర్ణయించామని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ వేసేటప్పుడు గతంలోనే కృష్ణానది, విజయవాడ చెన్నై హైవే, అవుటర్ రింగ్ రోడ్డుకు రూపకల్పన జరిగిందన్నారు. త్రీమెన్ కమిటీలో రైతులు తెచ్చిన సమస్యలపై పరిశీలించి పరిష్కరించే అంశంపైనా కూడా చర్చించామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

# సీమ సస్యశ్యామలం

>> అవుకు, గండికోట వంటి అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ మార్గంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టులను విస్తరించి, రాయలసీమ సాగునీటి కలను సాకారం చేసే దిశగా అహర్నిశలు కృషి చేశారన్నారు. నేడు రాయలసీమలో ఏ ప్రాజెక్ట్, రిజర్వాయర్ పేరు పలికినా ప్రజలకు గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమకు జీవనాడిలా మారిన ప్రతి నీటి వనరుకీ వీరిద్దరి ప్రణాళిక, పట్టుదల, పరిపాలనా దక్షతే పునాది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగునీటి ప్రాజెక్టులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ కారణంగా రాయలసీమలోని జలాశయాలు, చెరువులు అన్నీ జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్ట్, రాయలసీమకు జీవనాడిగా పరిగణించదగ్గదని, 2019 నాటికే 3850 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వ పాలనలో ఆ పంపులను వినియోగించకపోవడం వల్ల రాయలసీమ రైతులపై ద్రోహం చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో హంద్రీ-నివాకు కేవలం రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే రూ.3880 కోట్లు ఖర్చు చేసిందన్నారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రూ.3145 కోట్లు అదనంగా వెచ్చించి కృష్ణమ్మ నీరు కుప్పం బ్రాంచ్ కెనాల్ చివరి మైలు వరకు, అలాగే మడకసిర బ్రాంచ్ కెనాల్ (490 కి.మీ) వరకు ప్రవహించేలా చేసి, రాయలసీమ రైతుల కలలను నెరవేర్చడం జరిగిందన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గోరకల్లు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల భద్రతా పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని, తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో కొత్త స్టాప్‌లాక్ గేట్ అమర్చడం, శ్రీశైలం ప్రాజెక్ట్ ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు కేటాయించడం అనేది తమ ప్రభుత్వం చురుకుదనం, బాధ్యతాయుత పరిపాలనకు సంకేతాలు అన్నారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి సాగునీటి ప్రాజెక్ట్, రిజర్వాయర్ పునరుద్ధరించబడుచున్నాయని, చెరువులు, ట్యాంకులు నిండిపోతున్నాయన్నారు. రైతులు రెండో పంట కూడా సాగు చేయగలుగుతున్నారన్నారు. ఇది రాయలసీమ రైతుల జీవితాల్లో నీటి రూపంలో పునర్జీవాన్ని నింపిన చారిత్రాత్మక మార్పుగా నిలిచిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులు చేస్తున్న అసత్య ప్రచారాంలో ఏమాత్రం పసలేదని, వారి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మరని మంత్రి పేర్కొన్నారు. అలాగే గోదావరి వరద జలాల (ప్రతీ సంవత్సరం 3,000-4,000 టీఎంసీలు) వినియోగానికి పోలవరం- బొల్లాపల్లి- కృష్ణ లింక్ ప్రణాళికపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. బొల్లాపల్లి రిజర్వాయర్ (178 టీఎంసీ సామర్థ్యం) ద్వారా రాయలసీమ, బనకచర్ల, నల్లమలసాగర్ ప్రాంతాలకు నీరు అందించాలన్నది ప్రభుత్వ దృక్పథం అన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారులు ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# తీర ప్రాంత రక్షణే లక్ష్యం

>>ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంది. తీర ప్రాంతం మొత్తాన్ని 5 కిలోమీటర్ల వెడల్పు పచ్చదనంతో నింపేయాలి. ఆ పరిధిలో మడ, సరుగుడు, తాటిచెట్లు లాంటి మొక్కలతో నింపేసి తుపానులు లాంటి విపత్తుల నుంచి తీర ప్రాంతానికి, తీర ప్రాంతం వెంబడి ఉన్న ఆవాసాలకు రక్షణ కల్పించాలి. ఇప్పటికే మన కోస్తా తీరం వెంబడి 402 కిలోమీటర్ల పరిధిలో 500 మీటర్ల వెడల్పున అటవీ శాఖ మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు చేపడుతోంది. మిగిలిన భూముల్లో కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిధిలో ఉన్న భూ విస్తీర్ణం ఎంత? అందులో అటవీ శాఖ పరిధిలో ఎంత ఉంది? ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల చేతులో ఉన్న భూమి ఎం? అన్న అంశాలపై అధ్యయనం జరిపాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**మూడు దశల్లో గ్రేట్ గ్రీన్ వాల్** "గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును మూడు దశల్లో ముందుకు తీసుకువెళ్లాలి. మొదటి దశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉండే ప్రాంతం మొత్తం మొక్కలు పెంచాలి. మలి దశలో తీర ప్రాంతానికి ఆనుకుని ఉండే కాలువలు, రోడ్లు, డొంకల వెంబడి మొక్కలు నాటాలి. చివరి దశలో వ్యవసాయ భూముల్లో రైతులకు కూడా ఉపయోగపడే విధంగా మొక్కలు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. మిస్టీ, కాంపా, గ్రీన్ క్లైమెట్ ఫండ్‌తో పాటు సిఎస్ఆర్ నిధులు, ఉపాధి హామీ నిధులతో పెద్ద ఎత్తున చెట్లు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. స్థానిక సమాజాలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ.. ఉన్న మొక్కలను రక్షించడం, తీర ప్రాంతం వెంబడి ఆక్రమణలను నిరోధించడంపై దృష్టి సారించాలి" డి.సిఎం పవన్ అన్నారు.

50 శాతం గ్రీన్ కవర్ మనకు ప్రతిష్టాత్మక కార్యక్రమం

"50 శాతం గ్రీన్ కవర్ ముఖ్యమంత్రి మనకు ప్రత్యేకంగా అప్పగించిన కార్యక్రమం. దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత నాతోపాటు అందరిపైనా ఉంది. గ్రీన్ వాల్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తే గ్రీన్ కవర్ కూడా పెంచినవారమవుతాము. జిల్లాల వారీగా ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలన్నింటినీ భాగస్వామ్యం చేయాలి. మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలి. అటవీశాఖతో పాటు ఉద్యానశాఖ, నీటిపారుదల, గిరిజన సంక్షేమ శాఖ, హెచ్.ఆర్.డి., పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి తదితర విభాగాల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి. వారం వారం లక్ష్యాలకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి. గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ పనుల్లో కచ్చితమైన పురోగతి కనబడాలి" అని అధికారులకు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

**నోటిఫై కాని మడ అడవుల గుర్తింపుకు కృషి**

"రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఎకరాల విస్తీర్ణంలో నోటిఫై కాని మడ అడవులు ఉన్నట్టు శాటిలైట్ ద్వారా గుర్తించాం. ఆ పది వేల ఎకరాలు కూడా నోటిఫై చేసి అటవీ శాఖకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా అటవీశాఖ పరిధిలో లేని ఈ మడ విస్తీర్ణంలో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. మడ అడవుల రక్షణతోపాటు గ్రేట్ గ్రీన్ వాల్ ఆవశ్యకతపై తీర ప్రాంత ప్రజలు, నాయకులకు ప్రత్యేక అవగాహక కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ లో భాగస్వామ్యం కావాల్సిన ప్రతి శాఖ విడివిడిగా సమీక్షలు ఏర్పాటు చేయాలి. అన్ని శాఖల సమన్వయంతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లాలి. ఈ ప్రక్రియ మొత్తం జనవరి నెలాఖరు లోపు పూర్తి చేయాలి" అని అధికారులకు డిప్యూటీ సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖల ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారుడు మల్లికార్జునరావు, పిసిసిఎఫ్ పి.వి. చలపతిరావు, అడిషనల్ పిసిసిఎఫ్ శాంతిప్రియ పాండే, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గ గ్రామీణ రోడ్లకు రూ.10 కోట్లు

**సచివాలయం, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ని ప్రొద్దుటూరు శాసన సభ్యులు వరదరాజుల రెడ్డి కలిశారు. మంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా పంట పొలాల మధ్య రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో పండ్లతోటలు అధికంగా ఉన్న నేపథ్యంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తే మార్కెటింగ్ సదుపాయాలు మెరుగవుతాయని, ప్రొద్దుటూరు హార్టికల్చర్ హబ్‌గా ఎదుగుతుందని వివరించారు. సాస్కీకింద ఇప్పటికే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 10 కోట్లు కేటాయించినట్టు పవన్ తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో మరిన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 1న బడ్జెట్?!

>> నెలల పాటు బడ్జెట్ ఆమోదం పొందకపోయేది. ఈ సమయంలో ప్రభుత్వ ఖర్చుల కోసం పార్లమెంట్ ఓట్ ఆన్ అకౌంట్ ను ఆమోదించాల్సి వచ్చేది. ఈ జాప్యాన్ని నివారించడానికి 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తోంది. ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలు కూడా ఉన్నాయి. కోవిడ్19 సమయంలోను, పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012లో ఆదివారం నాడు సభ జరిగింది. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్ తేదీపై ప్రభుత్వం సంప్రదాయం, సౌలభ్యం మధ్య సమన్వయం సాధిస్తూ త్వరలోనే తుది నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

## సోనియాకు అస్వస్థత

>> వర్గాలు స్పష్టం చేశాయి. సీనియర్ పల్మోనాలజిస్ట్ (ఊపిరితిత్తుల నిపుణుడు) నేతృత్వంలోని వైద్య బృందం ఆమెకు చికిత్స అందిస్తోంది. ఢిల్లీలో గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం చాలా ఘోరంగా ఉంది. దీని కారణంగానే ఆమె అనారోగ్యానికి గురైనట్టు వైద్యులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గతంలో కూడా ఆమె శ్వాసకోశ సమస్యలతో బాధపడ్డారు. గత డిసెంబర్ లో సోనియా 79వ పుట్టినరోజును జరుపుకున్నారు. మరోవైపు, సోనియా ఆసుపత్రిలో చేరారన్న వార్తతో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నాయి. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంకోవైపు, సోనియా ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. వయోభారంతో ఉన్న సోనియా తరచూ ఆసుపత్రికివెళ్లి పరీక్షలు చేయించుకుంటున్న సంగతి తెలిసిందే. గతంలో రెండు పర్యాయాలు కూడా సంపూర్ణ ఆరోగ్య పరీక్షలుచేయించుకన్నారు. అప్పట్లోకూడా ఈ వార్తలు వైరల్ కావడంతో పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి.

# మెంటార్‌గా మిథాలీ



>>జరగలేదని చెప్పుకొచ్చారు. ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు కూడా జరిగాయని తెలిపారు. మహిళా క్రికెటర్ల పేర్లు రెండు గేట్స్‌కి పెట్టామని వెల్లడించారు. త్వరలో మహిళా క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సెంటర్‌గా మంగళగిరి స్టేడియాన్ని మార్చబోతున్నామని తెలిపారు. బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లాగా మూలపాడును డెవలప్‌మెంట్ చేయబోతున్నామని వివరించారు. కడప స్టేడియంలో మౌలిక వసతులు సరిగా లేవని చెప్పుకొచ్చారు. అక్కడ రూమ్స్ నిర్మించబోతున్నామని తెలిపారు. రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో రూరల్ క్రికెటర్స్‌ను వెలికితీసి కోచింగ్ క్యాంప్‌లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విదేశీ కోచ్‌ను ఆంధ్ర టీమ్‌కి నియమించబోతున్నామని వివరించారు. వరల్డ్ కప్ సమయంలో మహిళా క్రికెటర్స్‌ను మంత్రి నారా లోకేశ్ ఎంకరేజ్ చేశారని తెలిపారు. ఆ టీమే వరల్డ్ కప్ గెలవడం ఆనందంగా ఉందని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. మిథాలిరాజ్‌ను ఉమెన్ టీమ్ మెంటార్‌గా నియమించబోతున్నామని వెల్లడించారు. అండర్-14 టాలెంట్ హంట్ నిర్వహించ బోతున్నామని ప్రకటించారు. క్రికెట్ అసోసియేషన్స్‌కు రూ.10లక్షల నుంచి రూ. 50 లక్షలకు పెంచుతున్నామని వెల్లడించారు. తమ దృష్టికి వచ్చిన నూతన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని ఎసిఎ సెక్రటరీ సానా సతీశ్ పేర్కొన్నారు. న్యూజిలాండ్ ప్లేయర్ గ్యాసీ స్టీడ్‌ను ఎసిఎ కోచ్‌గా నియమించబోతున్నామని సానా సతీశ్ పేర్కొన్నారు.

# రూ.30 లక్షలు సాయం

>>అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిప్రతిష్టలను పెంచారని ప్రశంచారు. జ్యోతి యర్రాజీ కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఒలంపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇందుకు అన్ని విధాల తాము అండగా నిలుస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కసి, పట్టుదలే వల్ల ఈ స్థాయికి వచ్చారని, భవిష్యత్‌లో దేశం మొత్తం తన వెంట నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వచ్చే ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధత కోసం జ్యోతి యర్రాజీకి రూ.30.35 లక్షల ఆర్థిక సాయాన్ని మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

07-01-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
చవితి ఉ.6.53, పంచమి తె.6.22
మఖ, మ.12.00
వర్జ్యం : రా.8.09-9.47
దు.ఉ.11.51-12.36
శుభసమయం : ఉ.8.00-9.00,
సా.6.30-7.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఏర్పడినా అధిగమిస్తారు. మిమ్మల్ని మాయ మాటలతో మోసగించాలనుకునే వారు భంగపడతారు.

**వృషభం:** ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. సహనాన్నీ, ఓర్పును కలిగి ఉండండి. శ్రమ అధికం.

**మిథునం:** ముఖానికి చిరునవ్వు ఇచ్చిన అందం, చికాకు ఇవ్వదు. బంధువులతో ఇష్టాగోష్ఠులు సాగిస్తారు.

**కర్కాటకం :** అర్థం లేని రాజకీయాలు చోటు చేసుకుంటాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**సింహం:** విరుద్ధమైన ఆలోచనలు మానసిక సంతోషానికి గురిచేస్తాయి. కీలక వ్యవహారాలు పూర్తి చేస్తారు. వస్త్రలాభం.

**కన్య:** సన్నిహితులు నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**తుల:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** తండ్రి తరఫు నుండి ఆస్తిలాభం పొందుతారు. కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక ఋణాలు కొంత వరకు తీరుస్తారు. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి.

**మకరం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది.

**కుంభం:** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు. సంతానంలో వస్తున్న మార్పులు ఆలోచింపచేస్తాయి. ధనలాభం కలదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

07-01Pg3exHMNWJQECKR.qxd:07-01Pg3exHMNWJQECKR.qxd 1/1/02 8:02 AM Page 1





హోం మంత్రి అనితతో ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్


## హోం మంత్రి అనితను కలిసిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సునీతా కృష్ణన్

**విజయవాడ. జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల రక్షణ కోసం ప్రజ్వల ఫౌండేషన్ ద్వారా అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్ రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మహిళల రక్షణను మరింత బలోపేతం చేయడానికి పోలీస్ స్టేషన్లలో సెక్సువల్ అఫెండర్స్ రిజిస్ట్రీలను ఏర్పాటు చేయడం, లైంగిక దాడుల బాధితుల కోసం వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సునీతా కృష్ణన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. మహిళల రక్షణలో ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత అభినందనీయమని తెలిపారు. సునీతా కృష్ణన్ సూచనలు, ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో మహిళల రక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.

# బ్లో అవుట్ బాధితులని ఆదుకుంటాం: సీఎం

### - బ్లో అవుట్ ప్రమాదంపై ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

విజయవాడ. జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఇరుసుమండలో జరిగిన బ్లో అవుట్ ప్రమాదం బాధితులందరిని ఆదుకుంటామని ఎపి సిఎం చంద్రబాబు వెల్లడించారు. బాధితులందరికి పరిహారం అందజేస్తామన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో జరిగిన బ్లో అవుట్ ప్రమాదంపై ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను సంబంధిత అధికారులు సిఎంకు వివరించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సిఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసి సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు అందుతున్న సహాయ చర్యలపైనా ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు.



ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని, వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సిఎం చంద్రబాబు సూచించారు. సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. పచ్చని కోనసీమలో బ్లోఅవుట్ ప్రజలను మరోసారి భయభ్రాంతులకు గురి చేసింది. భీకర ధ్వనితో పేలుళ్లు, ఎగసిన మంటలతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో స్థానికులు ఇళ్లను వదిలి సురక్షి త ప్రాంతాలకు తరలివెళ్లారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి5 డ్రిల్లింగ్ సైటులో సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో గ్యాస్ లీకేజీ ఆరంభమైంది. 12.35 గంటలకల్లా నిప్పు తోడవడంతో 30 మీటర్ల ఎత్తున అగ్నిజ్వాలలు ఎగసిపడ్డాయి. ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో రిణావంతో సమీపంలోని ఇరుసుమండ, లక్కవరం గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు ఇరుసుమండ సమీపంలోని మోరి 5 సైటులో 1993లో గ్యాస్, చమురు నిక్షేపాల వెలికితీత ప్రారంభమైంది. తర్వాత కాలంలో ఈ బావిలో నిక్షేపాల పీడన స్థాయి తగ్గిపోయి నీరు ఎక్కువగా వచ్చింది. ఇందులో నిక్షేపాల వెలికితీతకు 2024లో డీప్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీకి లీజుకు అప్పగించారు. తాజాగా 2,700 మీటర్ల లోపల కొత్త జోన్‌లోకి వెళ్లేటప్పుడు లాగింగ్ టూల్ టెస్టింగ్ ద్వారా బాంబింగ్ ప్రక్రియ నిర్వహించారు. సోమవారం అనూహ్యంగా 2,500 పీడన స్థాయి (పీఎస్ఐ)లో గ్యాస్ బయటకు రాగా నియంత్రించేందుకు కెమికల్ మడ్ పంపింగ్ ప్రక్రియ చేపట్టారు. పీడన స్థాయి విపరీతంగా ఉండటం, మడ్ పంపింగ్ అదుపు చేయకపోవడంతో గ్యాస్ భారీగా ఎగజిమ్మింది.

# తిరుమల సమాచారం

## కాశీ, ఉజ్జయిని తరహాలో అమరావతిలో పవిత్ర హారతులు

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర హిందూ పుణ్యక్షేత్రాలు గంగానదీతీరంలోని కాశీ, ఉజ్జయినీలో నిర్వహిస్తున్న పవిత్ర హారతులు తరహాలో అమరావతిలో పవిత్ర హారతులు ఇచ్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులకు సూచించారు.



ఆ రెండు పుణ్యక్షేత్రాల్లోనేగాక మరెక్కడ పవిత్ర హారతులు ఇస్తున్నారనేది టిటిడి అధికారుల కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో అమరావతిలో హారతులు ఇచ్చేందుకు వేదమంత్రోచ్చరణలు, దీపాల కాంతులు,ఘంటానాదాల మధ్య పవిత్ర హారతి కార్యక్రమం భక్తులకు మరింత దైవానుభూతిని పెంచుతుందన్నారు. పలురాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు టిటిడి ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాయాలని ,సమన్వయం చేసుకోవాలని సూచించారు.

## తిరుమలలో మారిషస్ అధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్‌బీర్‌గోకుల్ దంపతులు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు.పద్మావతి విశ్రాంతి గృహం వద్ద ఆయనకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆర్1 భాస్కర్, ఓఎస్డి సత్రానాయక్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు.



## తిరుమల ఆఫ్‌లైన్‌లోవి ఇక ఆన్‌లైన్‌లోనే - 9నుండి అందుబాటులోకి

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ఆఫ్‌లైన్‌లో జారీచేసే టిక్కెట్లు ఈనెల 9వతేదీ నుండి ఆన్‌లైన్‌లోకి మార్చేశారు. భక్తులు ఈ టిక్కెట్లను 9వతేదీ నుండి 1+3 విధానంలో టిక్కెట్ బుకింగ్‌కు అనుమతి ఉంటుంది. ఈ ఆన్‌లైన్‌లో 800 టిక్కెట్లను ఉదయం 9గంటలకు



విడుదల చేస్తే మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంచుతారు. టిక్కెట్ పొందిన భక్తులు అదేరోజు సాయంత్రం 4గంటలకు దర్శనానికి వెళ్ళాల్సి ఉంటుంది. అదేరోజు ఆన్‌లైన్‌లో ఎక్కడ నుండి పొందాలనేది ఇప్పుడు భక్తులు కొంత అయోమయంలో ఉఆన్నరు. అదేగాక టిక్కెట్ల బుకింగ్‌లో దుర్వినియోగం గాకుండా ఆధార్ ధృవీకరణ, ఫోన్‌నంబర్ వంటి వివరాలు తప్పనిసరి.శ్రీవాణికోసం భక్తులు క్యూలైన్లో నిలబడే అవస్థలు ఉండవు. ఇకవిమానాశ్రయంలో జారీచేసే ఆఫ్‌లైన్ 200 టిక్కెట్లు యధావిధిగా అమలులోఉంటుంది.

# పరకామణి కేసులో ఊహించని పరిణామం!

### - అప్పటి పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులకు హైకోర్టు ఆదేశం

### - నిందితుడు రవికుమార్‌ను తప్పించడం వెనుక కీలకమెవరో!?

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** మూడు సంవత్సరాల క్రిందట తిరుమల పరకామణిలో చోరీ కేసు ఉదంతం ఇప్పుడు చిలికిచిలికిగాలివానలా మారి అప్పటి పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే వరకు పరిస్థితి దారితీసింది. ఈ కేసులో క్షేత్రస్థాయిలో దర్యాప్తు, విచారణ చేపట్టిన సిఐడి అధికారులు ఇచ్చిన నివేదికలతో రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం మంగళవారం ఈ కేసుతో సంబంధం ఉన్న అప్పటి పోలీస్ అధికారులపైక్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తును మరింత వేగంగా ముందుకు తీసుకెళ్ళాలని సిఐడి, ఏసిబి అధికారుల బృందాన్ని ఆదేశించింది. మళ్ళీ ఈ కేసు విచారణను గురువారం(రేపటికి)కు వాయిదా వేసింది. నిందితులతో పోలీసులు చేతులు కలిపి ఈ కేసును పక్కదారిపట్టించారని సిఐడి నివేదిక ఇచ్చింది. సిఐడి నివేదికల ఆధారంగా నిందితులతో కొందరు పోలీస్ అధికారులు చేతులు కలిపారని స్పష్టంగా ఉందని తెలిపింది. వారిపై శాఖాపరమైన చర్యలతో బాటు క్రిమినల్ చర్యలు కూడా అవసరమని అభిప్రాయంతో దర్యాప్తులో తేలిన అంశాలపై సిఐడి, ఏసిబి విచారణ కొనసాగించవచ్చని న్యాయస్థానం ఆదేశించింది. ఇప్పటికే 2023లో పరకామణి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ,సిఐడి అధికారుల విచారణకు హాజరైన అప్పటి తిరుమల వన్‌టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, టూటౌన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను ఇప్పటికే విఆర్‌కు పంపారు. ఇప్పుడు వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేయనుండటంతో పరిణామం ఎక్కడకు దారితీస్తుందనేది ఆందోళన కలిగించే అంశం. ఇదేగాక ఈ కేసుకు సంబంధించిన పత్రాలు తారుమారుచేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న గత వన్‌టౌన్ సిఐ విజయకుమార్‌కూడా విఆర్‌లో ఉన్నారు. ఆయనపై ఎలాంటి విచారణ చేపట్టనున్నారనేది ఉత్కంఠగా మారింది. తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్ 29న నెలలో అమెరికన్ డాలర్లు చోరీ చేసినా ,గత ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ చేసినా నిందితుడైన సివి రవికుమార్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేకపోయారని, ఈ కేసులో నిందితుడిపట్ల ఉదాసీనత చూపాల్సినఅవసరం ఏముందని సిఐడి అధికారులు గత నవంబర్‌నెలలోనే అప్పుడు తిరుమలలో పనిచేసిన సిఐ జగన్మోహన్‌రెడ్డిని, సిఐ చంద్రశేఖర్‌ను, ఎస్ఐ లక్ష్మీరెడ్డిని విచారణ చేసి వివరణ రాబట్టారు. ఇంకా ఈ కేసులో మీపై ఎవరైనా ఒత్తిడి చేశారా,టిటిడి అధికారులు ,అప్పటి బోర్డు కలుగజేసుకుందా అనే ప్రశ్నలు కూడా సమాధానాలు రాబట్టి నివేదిక సిద్ధం చేయడం సంచలనంగా మారింది.

2023 ఏప్రిల్‌లో పరకామణిలో గుమస్తాగా ఉన్న సివి రవికుమార్ ఏకంగా 920 విదేశీ డాలర్లు, 11నోట్లు చోరీ చేసిన తరువాత అప్పటి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ చేసిన తరువాత చట్టప్రకారం నిందితుడ్ని ఎందుకు అరెస్ట్ చేయలేదనేది ఇంకా కీలకంగా మారింది. చివరకు మూడునెలల్లోనే లోక్‌అదాలత్‌లో కేసు రాజీ చేసుకున్నారనేది పోలీసుల సమాచారం. టిటిడిలో ఉన్నతాధికారులు, బోర్డు కీలకమని సిఐడి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కేసులో ఇప్పుడు గత పోలీస్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుకు సిద్ధమవడంతో ఇక ఏం జరగనుందనేది సంచలనంగా మారింది.

## ఎస్ హెచ్ జి ఉత్పత్తులకు బ్రాండింగ్ మహిళా సంఘాలకు సుస్థిరాదాయమే లక్ష్యం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ప్రభాతవార్త జనవరి 6** సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీ అమరావతి, జనవరి 06: రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు బ్రాండింగ్ చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సెర్ప్ విభాగాన్ని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు తయారు చేస్తున్న 23 వేల పైచిలుకు వివిధ రకాల ఉత్పత్తులకు దేశీయంగా, అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసేందుకు వీలుగా ఈ బ్రాండ్ ఉపకరిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వ హించారు. వ్యవస్థీకృతంగా ఈ ఉత్పత్తులను విక్రయించేందుకు వినూత్నంగా, విభిన్నంగా బ్రాండింగ్ చేయాలని స్పష్టం చేశారు. అరకు కాఫీ తరహాలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో బ్రాండ్ రూపొందిస్తే ఉత్పత్తులకు మరింత విలువ పెరుగుతుందని సూచించారు. ఈ వ్యవ స్థీకృత విధానం వల్ల మహిళలకు ఆర్థిక ప్రయో జనం కలిగించాలన్నదే కూటమి లక్ష్యమన్నారు.

## అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులు వేగవంతం

### - అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి : టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వెంకటపాళెంలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులను వేగంగా పూర్తిచేయాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుఅధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో అక్కడ ఆలయం అభివృద్ధిని సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఉపమాకలోని ఎస్వీ



ఆలయం, తెలంగాణ కరీంనగర్‌లో పద్మావతి ఆండాళ్‌సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం,అనంతవరం ఎస్వీ ఆలయం, కుప్పంలో నిర్మించనున్న 141 ఆలయాలు, నవీమంబైలో,ముంబై బాంద్రాలో, కొండగట్టు అంజన్న ఆలయాం పరిధిలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిఏచాయలన్నారు. మంగళవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఇంజనీరింగ్ పనులు అభివృద్ధిపై, సకాలంలో పూర్తిచేయాల్సిన అవసరంపై బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, నరేశ్‌కుమార్, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మాం, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. వచ్చే వేసవినాటికి భక్తులకు ఇబ్బంది లేకుండా వసతి సౌకర్యం, క్యూలైన్లు, రహదారులు, తాగునీరు తదితర సౌకర్యాలపై ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని ఛైర్మన్ నాయుడు సూచించారు. నిర్మాణాలకు సంబంధించి ఏదేని పాలనాపరమైన సమస్యలు తలెత్తితే పాలకమండలి దృష్టికి తీసుకురావాలన్నారు.

## ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు వేదపారాయణదారుడు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేదపారాయణదారుగా పనిచేస్తున్న వి.వెంకటనాగరాజుశర్మ 10లక్షలు ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు విరాళమిచ్చారు.

ఈ విరాళాల డిడిని మంగళవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌ను కలసి అందించారు. దాత స్వామివారి సేవకుడుగా పనిచేస్తూ స్వామివారిపై భక్తితో ఈ విరాళం అందించడం విశేషం.



# గోదావరి జిల్లాల్లో కొత్తగా 43 ఇసుక రీచ్‌లు

### - ఇప్పటి వరకు 25 లక్షల టన్నులు అందుబాటులోకి - పారదర్శకంగా ఉచిత ఇసుక పాలసీ విధానం

### - ఇసుక సరఫరా అక్రమ కార్యకలాపాల నివారణపై మంత్రి కొల్లు రవీంద్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, జనవరి 06 (ప్రభాతవార్త) :** ఉమ్మడి గోదావరి జిల్లాల్లో 43 ఇసుక రీచ్ లు ఉన్నాయని, వాటి ద్వారా ఇప్పటి వరకు 25 లక్షల టన్నుల ఇసుకను అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని మైన్స్ శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఇసుక సరఫరా అక్రమ కార్యకలాపాల నివారణ, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని క్రమబద్ధమైన విధానాలతో ముందుకు సాగుతోందన్నారు. ఇటీవల నిర్వహించిన ఇన్వెస్ట్మెంట్ మీట్ ద్వారా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం ప్రభుత్వంపై దేశ, విదేశీ పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతోందని, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మంత్రి గణాంకాలను ప్రస్తావిస్తూ, గత ఏడాది కాలంలో దేశానికి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడుల్లో సుమారు 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం రాష్ట్ర పాలనపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు. గనులు, ఇసుక రంగంలో పారదర్శక విధానాల ద్వారా రాష్ట్రం లో ఇప్పటికే 25 లక్షల టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చామని, అందులో 10 లక్షలు ఇక్కడ నుండి అందుబాటులో తీసుకుని రావడం జరిగింది అని తెలిపారు.గోదావరి జిల్లాల్లో 43 కొత్త ఇసుక రీచులు పనిచేస్తున్నాయని తెలిపారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో ఇసుక ధరలు అధికంగా ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వ విధానాల వల్ల గణనీయంగా ధరలు తగ్గాయని వివరించారు. ఇది పారదర్శక పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. గనులు, ఇసుక విధానంపై మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక పాలసీని అమలు చేసారు.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సంకటహారచతుర్ధి పూజలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 6, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం వేడుకగా సంకటహార చతుర్ది పూజలు నిర్వహించారు. స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ ఆద్వర్యంలో అభిషేకాది క్రతువులు నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. యాగశాలలో గణేషహోమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్, పాలకమండలి పాల్గొన్నారు.

- దుర్గమ్మవారి సేవలో సాయిధరంతేజ్: దుర్గమ్మవారిని మంగళవారం సినీనటుడు సాయిధరం తేజ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- భక్తులకు మరింత భద్రత : దుర్గమ్మవారిని దర్శించుకోటానికి వచ్చే భక్తులకు మరింత భద్రత అందించాలని ఇఒ వికె శీనా నాయక్ అన్నారు. మంగళవారం ఆలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన సెక్యూరిటీ సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ ఎంతో దూర ప్రాంతాల నుండి భక్తితో కష్టపడి వచ్చే భక్తులతో ఎంతో మర్యాదగా మెలగాలన్నారు. భక్తులను జై దుర్గా నామస్మరణంతో పలకరించాలని, గౌరవంగా మెలగాలన్నారు. వృద్దులు, గర్భిణీలు, చిన్న పిల్లలతో మరింత శ్రద్ధగా మెలగాలన్నారు. భక్తులే దేవుళ్ళు వారికి చేసే సేవ శ్రీ అమ్మవారికి చేసే సేవ అని క్యూలైన్లలో భక్తులనుద్దేశించి మర్యాద మన్ననలతో మెలగాలన్నారు.



సాయిధరంతేజ్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## తిరుపతి వాసుల్లో భక్తి భావం పెంచాలనే సంకల్పమే నగరసంకీర్తన

**తిరుపతి,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి నగరంలో నగరవాసుల్లోనేగాక ఇక్కడకు వచ్చే యాత్రికులు, భజనకళాకారుల్లో ఒక అనుభూతిని కలిగించాలని రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి భజన కళాకారులు చేపట్టిన నగరసంకీర్తన రెండేళ్ళు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భజన కళాకారులు వాసుదేవరెడ్డి, పొన్నాల జేజిరెడ్డి ,మునినాధ రెడ్డి ,సుశీల ,జయమ్మ పద్మావతి కల్పన ,తదితరుల సంకల్పంతో పలువురు సంకీర్తన మండలి సభ్యులు ద్వితీయ వార్షికోత్సవం వేడుకగా జరుపుకున్నారు. తిరుపతి నగరంలో ప్రతి శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ నగర సంకీర్తన నిర్విరామంగా నిర్వహిస్తున్నారు.

# భూరికార్డుల్లో తప్పులకు జగన్ పాలనే కారణం

### - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ.జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** భూరికార్డుల్లో తప్పులకు జగన్ పాలనే కారణమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం జరిపిన రీ సర్వే 1.0 లో అనేక తప్పులు దొర్లాయన్నారు. ఆనాటి పాపాలను ఇప్పటికీ కడుగుతున్నామని తెలిపారు. రీసర్వే 1.0పై గ్రామసభలు పెడితే 2.5 లక్షల ఫిర్యాదులు వచ్చాయన్నారు. అనంతరం కూడా జాయింట్ ఎల్పీఎమ్ లతోపాటు అనేక సమస్యలపై ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. వాటిల్లో చేయదగినవి వంద శాతం పరిష్కరించామని స్పష్టం చేసారు. విస్తీర్ణం విషయంలో రీసర్వే సమయంలో రైతులు చెప్పిన సరిహద్దులే కీలకమని వ్యాఖ్యానించారు. వందేళ్ల క్రితం జరిగిన బ్రిటీష్ వాళ్ల గొలుసు కొలత పద్ధతి కారణంగా భూ విస్తీర్ణంలో సమస్యలు వచ్చాయని అందువల్లే కొంత మంది రైతుల డాక్యుమెంట్‌బీప్మిజికు, వాస్తవ భూమికి స్వల్పంగా తేడా ఉందన్నారు. రైతులు చెప్పిన సరిహద్దులను సరిగ్గా కొలవ లేదనుకుంటే మళ్లీ సర్వేకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎల్పీ నెంబర్లలో కరెక్షన్లు రెండు నెలల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఎల్పీఎంల సబ్ డివిజన్ ను మార్చి 31 వరకు పూర్తి చేస్తామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఒకటి, రెండు తప్పులుంటే వెనువెంటనే సరిచేస్తామని వెల్లడించారు. నూతన సంవత్సరం బహుమతిగా భూ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. రాష్ట్రంలో 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగిస్తూ కొత్త సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని తొలి సంతకం చేశారు. మిగిలిన 5 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. 5 కేటగిరీలకు చెందిన భూములను 22 ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. స్వతంత్ర సమరయోధులు, సైనిక ఉద్యోగులకు భూములు, ప్రైవేటు పట్టా భూములు, రాజకీయ బాధితులకు చెందిన భూములను 22 ఏ జాబితా నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధిత పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములు 22ఏలో ఉండేందుకు వీల్లేదని, ప్రయివేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాలని ఆదేశించారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A ఇ-వేలం-స్థిరాస్తి/లు యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూరిబా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

B.O.: విశాఖపట్నం : సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్డు, ఎల్లెన్ సోల్లీ షోరూమ్‌పైన, విశాఖపట్నం-530003

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0219/648799 | రూ. 30,82,495.06 & 19-07-2021 | భౌతికంగా స్వాధీనత | [illegible] ... 530018. | రూ. 23,81,000 | రూ. 2,38,100 | 27-01-2026 | రూ. 10,000 | 16-01-2026 | 28-01-2026 | తెలియదు |

ప్రదేశము : విశాఖపట్నం, తేది : 07.01.2026

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


జ్ఞాపకాలతో బతికేవాడు వృద్ధుడైపోతాడు, బావి పథకాలతో జీవించేవాడు యువకుడిగానే ఉంటాడు.

-హాబ్స్

# వరిసాగులో రారాజు మనమే

వరి సాగులో భారత దేశం చైనాను దాటేసింది. వరి ధాన్యం ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే నంబర్ 1స్థాయిని సాధించింది. దీంతో భారత్ ప్రపంచ ఖ్యాతిని అర్జించినట్లయింది. మొత్తంగా100 కోట్ల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తితో ఘనత సాధించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎంతో గర్వంగా వెల్లడించారు నూతన వంగడాల ఆవిష్కరణ సందర్భంగా ఆయన ఈ విషయా న్ని ప్రకటించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అధ్వర్యంలో రూపొందించిన 25 పంటలకు సంబంధించి 154 రకాల అధిక దిగుబడి విత్తనాలను ఆయన విడుదల చేశారు. ఆహార కొరతతో ప్రారంభమైన భారత దేశ ధాన్య సమీకరణ ప్రపంచానికే ఆహారమం దించే స్థాయికి చేరింది. "వరి ఉత్పత్తిలో భారత్, చైనాను అధిగమించింది. ప్రపంచంలోనే అత్యధిక వరి ఉత్పత్తి దారుగా ఎదిగిన వైనాన్ని ఆయన విశదీకరించారు. చైనా 14.52 కోట్ల టన్నుల వరిని ఉత్పత్తులను సాధించగా చేయగా,భారత్ 15.01 కోట్ల టన్నులను ఉత్పత్తి చేసింది అంతర్జాతీయ మార్కెట్లకు భారత్ నుంచి బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నాం. దేశంలో సమృద్ధిగా బియ్యం నిల్వలు ఉన్నాయి.ఈ కొత్త విత్తనాలతో దిగుబడులను మరింతగా పెంచుకోవాలని భారత వరి పరిశోధకుల తాపత్రయం. భారత్‌లో దాదాపు 60 వేల వరి రకాలున్నాయని ప్రతీతి. ఇంత వరకు 7205 రకాల విత్తనాలు రూపొందించినట్లు లెక్కలు నమోదైనాయి. 1969 నుంచి 2014 వరకు 3,963 విత్తనాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం హయాంలోనే 3236 అధిక దిగుబడి విత్తనాలను మార్కెట్ కు విడుదల చేశారు. 2024 -25లో బియ్యం ఉత్పత్తి బాగా పెరిగింది. కానీ ఇప్పుడు బియ్యం ఉత్పత్తిలో 152 మిలియన్ మెట్రిక్ టన్నుల దిగుబడులను సాధించి చైనాను వెనక్కి నెట్టిందన్న విషయం ఎంతో గర్వంగా ఉంది. ఇదే సమయంలో చైనా 146 మిలియన్ మెట్రిక్ టన్నుల వద్దే ఆగిపోయింది. దీంతో ప్రపంచ ఉత్పత్తిలో భారత్ 28 శాతం వాటా సాధించినట్లయింది. 172 దేశాలకు భారత్ బియ్యం ఎగుమతి అవు తున్నది. బాసుమతి, బాసుమతేతర బియ్యాన్ని భారత్ ఉత్పత్తి చేస్తోంది. భారత్ అత్యధిక బియ్యం ఉత్పత్తిలో చైనాను దాటడం వెనుక తైవాన్ వంగడాల పాత్ర కూడా ఉందని స్పష్టంగా చెప్పుకోగలం. చైనాకు ప్రధాన శత్రువు తైవాన్ సహకారం భారత్ తీసుకోవడం ఆ దేశానికి ఆగ్ర హానికి కారణమైంది. ఉంది. ఏదిఏమైనా జీరోనుంచి ప్రపంచ రికార్డు స్థాయిలో అత్యధిక ఉత్పత్తి సాధించడం భారత్ కు గర్వ కారణమే! స్వాతంత్రం వచ్చినప్పుడు భారత్ అమెరికా వద్ద గోధు ములు పీఎల్ 480 పథకం క్రింద దిగుమతి చేసుకునేది.మొదటి హరిత విప్లవంతో ఆహార భద్రతను సాధించిన ఇండియా అనేక వ్యవసాయ సంస్కరణలతో ఇప్పుడు మిగులు బియ్యం ఉత్పత్తి చేయగలుగుతోంది. తొలినాటి పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికే పెద్దపీట వేసారు. రెండో ప్రణాళికలోపారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పించారు. కాని మూలధనం కొరత తదితర అంశాల వల్ల అది అనుకున్న లక్ష్యాలను సాధిం చలేదు.అలాగే వ్యవసాయ ఉత్పత్తి కూడా ఆశించినంతగా పెరగలేదు.దాంతో మళ్లీ వ్యవసాయానికిమూడో పంచవర్ష ప్రణాళిక లో ప్రాధాన్యత ఇచ్చారు. భారీ నీటి పారుదల ప్రాజెక్టులు నాగార్జునసాగర్, భాక్రానంగల్ ప్రాజెక్టులు నెలకొల్పారు.దాంతో సాగునీటి పారుదలపెరిగి పంటలు వేసే విస్తీర్ణం పెరిగింది. సాంప్రదాయ సాగు నుండి రైతు సేంద్రీయ సాగు వరకు ఎన్నో మజిలీలు దాటాడు.లాల్ బహదూర్ శాస్త్రి హయాంలో కూడాఆహార కొరత తీవ్రంగా ఉండేది.పాకిస్తాన్ యుద్ధం కూడా భయపెట్టింది. అప్పట్లో ప్రజలను చైతన్యం చేయడానికి జైజవాన్, జై కిసాన్ అనే నినాదంతో అటు సైనికులకు, మరో వైపు అన్నదాతలకు స్ఫూర్తినిచ్చారు. వ్యవసాయ విధానం ప్రయోగశాలలకే పరిమితమైంది.అధిక దిగుబడుల నిచ్చేవంగడాల కోసం పరిశోధనలు ప్రారంభమైనాయి. ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధీ పాలనలో వ్యవసాయ ఉత్పత్తులను పెంపు స్వయం సంవృద్ధి లక్ష్యాలసాధనకు అవసరమైన చర్యలు చేపట్టారు. వ్యవసాయ పరిశోధనలకు, వరి,ఇతర పంటల అధిక దిగుబడినిచ్చే వంగడాల రూపకల్పనకు ప్రోత్సాహం కల్పించారు. రసాయనిక ఎరువులు,పురుగు మందుల ఉత్పత్తి మనమే చేరుకోగలిగాము. ప్రయోగాత్మకంగా అధిక దిగుబడినిచ్చే వంగడాలను సాగు చేసారు.అదే హరిత విప్లవానికి శ్రీకారం చుట్టింది. రైతులకు సహకార సంఘాలు ద్వారా స్వల్పకాలిక రుణాలు,భూమి మరమ్మతు చేయడానికి దీర్ఘకాలిక రుణాలు మంజూరు ప్రారంభించారు. దాంతో భారత్ క్రమంగా ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వావలంబన సాధించడం ప్రారంభించింది. భారత ఆహారసంస్థ (ఎఫ్‌సీఐ) గోడౌన్లలో లెవీ ద్వారా రైతులనుంచి వరి,ఇతర ఆహారధాన్యాలు సేకరించి నిల్వ చేయడంలో ఆహారసమృద్ధి సాధించాము. మూడేళ్ల పాటు ధాన్యాలను నిర్వహించే ప్రక్రియకు అంకురార్పణ జరిగింది. దేశంలో ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించినా తట్టుకునే స్థాయికి దేశం చేరుకుంది. గత ఏడాది భారత్ రూ.4.5 లక్షలకోట్ల ఆహారం ఉత్పత్తులను ఎగుమతి చేసింది. భారత్ దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వర్గాలకు నెలకు ఐదు కిలోల ఉచిత బియ్యం సరఫరా చేయగలుగు తోంది.భారత్ అత్యధిక బియ్యం ఉత్పత్తిలో మొదటి స్థానం సాధించింది సరే! మరి అన్నదాత సంక్షేమంలో ఎందుకు అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పుడున్న ' రైతు భరోసా'లన్నీ రైతును ఆత్మహత్యల వైపు మరలకుండా ఆపగలిగితే అంతే చాలు.

అదను తెలిసి వ్యవహరించటమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.



ఆస్కార్ వైల్డ్

ఏదైతే మిమ్మల్ని శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా బలహీనులుగా చేస్తుందో దాన్ని విషంలాగా వదలిపెట్టండి.



స్వామి వివేకానంద

# ప్రమాదాలూ, పరిహారాలూ!

ఢిల్లీ హైకోర్టు మోటారు యాక్సిడెంట్ క్లయిమ్స్ వార్షిక డిపాజిట్ మోడల్ ప్రకారం పోలీసు, హాస్పిటళ్లు, బ్యాంకుల అనుసంధానం వల్ల త్వరితగతిన సాంకేతిక నిపుణులతో పరిహారాలు చెల్లించబడుతున్నాయి. ఇది పరిగణనలోకి తీసుకొని ఒకే విధమైన ప్రణాళిక ఈ ప్రమాదాల చెల్లింపు విషయంలో ప్రభుత్వాలు అమలు చేస్తే బాగుంటుంది. ఆలోచించే విషయంగా ఈ సూచన పరిగ ణనలోకి తీసుకోవాలి. ఏదిఏమైనా ఈ మధ్యన ప్రమాదాలు అటు రోడ్లపై కానీ, రైల్వే మార్గాలలో కానీ ఆకాశయానంలో కాని విరివిగా జరుగుతుండటం వల్ల ప్రాణనష్టంతోపాటు బాధితులకు అనేక రకాల నష్టాలు సంభవిస్తున్నాయి. అందుకనే కనీసం వారి నష్టాలను పరిగణనలోకి తీసుకొని పరిహారాలు సమ్యక్ దృక్పథంతో చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఇన్సూరెన్స్ వ్యవస్థలకూ ఉంది.



రావులపాటి సీతారామారావు

ఒక మహాకవి ప్రతి చావూ నాలో ఒక అణువును చంపేసినట్లుగానే భావిస్తాను అని అనడం వెనుక విషాదంతోపాటు జీవిత పరమార్థం ఉంది. అకస్మాత్తుగా మనుషుల మరణాల వెనుక రోడ్డు ప్రమాదాలు ఒక ముఖ్య కారణంగా ప్రతి సంవత్సరం గణాంకాలు చెప్పకనే చెబుతున్నాయి. చట్టాలూ, న్యాయస్థానాలూ ఇన్సూరెన్స్ కంపెనీలు ఆ చావుల విలువను రూపాయిల్లో లెక్కించి పరిహారం రూపంలో ఆ మృతుల కుటుంబాలకు ఇవ్వటం ఒక ఆనవాయితీగా గుర్తించదగ్గ ప్రక్రియగా మారిపోయింది. రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారికి పరిహారం రైల్వే ప్రమాదాల మరణాలు, విమాన ప్రమాదాల్లో సంభవించే వారి మరణాలతో పోలిస్తే చాలా తక్కువగా దక్కుతుంది. రైల్వే విమానాలు, రోడ్డు ప్రమాదాలను పోల్చడం ఎందుకంటే మరణించేవారు కానీ గాయపడ్డవారు కానీ మనుషులే!. మనుషులంతా ఒకటే. అందరి హక్కులూ సమానమే అని రాజ్యాంగం చెబుతున్నప్పుడు ఎందుకు రాజ్యాంగపరంగా ఉద్ఘాటించిన హక్కుల ప్రకారం అందరికీ సమానంగా ఈ ప్రమాదాల్లో పరిహారం దక్కటంలేదని చర్చనీయాంశంగా మారటమే కాదు సమస్య కొన్ని చోట్ల ప్రశ్నించటం, కోర్టులకు వెళ్లంటాయి. సెక్షన్ 168 మోటార్ వెహికల్స్ యాక్ట్ 1988, ట్రిబ్యునల్స్‌కు పరిహారం నిర్ణయించే అధికారం ఇచ్చింది. న్యాయంగా తోచిన పరిహారం ఇవ్వమని ఆ అధికారం చెబుతుంది. సుప్రీంకోర్టు, నేషనల్ ఇన్సూరెన్స్‌పై కొందరు వ్యాజ్యాలు వేసిన సందర్భంగా మల్టి ప్లైయర్ విధానాన్ని అనుసరించి పరిహారం ఇవ్వాలని సూచించింది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు చట్టం, ఆదాయం ఏమిటో, పరిహారం ఇవ్వటానికి లెక్కలోకి తీసుకొని జీవితానికి వెలకట్టి ఈ ఫార్ములా ప్రకారం బాధితుడు మరణించిన వారి వార్షిక ఆదాయం మల్టీప్లై చేయబడి (వయసు ఆధారంగా) పరిహారం స్థిరీకరించబడుతుంది. కొన్ని స్టాండర్డ్స్ కాటగిరీస్‌గా బాధితులు విభజింపబడిన తర్వాత ఈ లెక్కించిన పరిహారం ఇవ్వబడుతుంది. అయితే చిక్కు సమస్యలు ఈ లెక్కల్లో తలెత్తక తప్పదు. బాధితుడికి వార్షిక ఆదాయం లేకపోతే ఊహాత్మక ఆదాయం ప్రకారం ట్రిబ్యునల్స్ మొక్కుబడి పరిహారం ఇవ్వటం సరికాదని చాలా మంది ఆలోచనాపరుల వాదన! అది నిజమేగా! అందరూ సమానమే అన్న రాజ్యాంగ మౌలిక సిద్ధాంతం ఒప్పుకున్నప్పుడు మరణాలు సంభవించినప్పుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క లెక్క చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించడం ఎంతవరకు సబబు? సుప్రీంకోర్టు కూడా ఒక కేసులో ఇంటి చాకిరిని నిజమైన కూలిపనిగా గుర్తించి ఈ హెచ్చుతగ్గులను సరిచేసే ప్రయత్నం చేసింది. వ్యవస్థలు ఒక్కొక్కప్పుడు లెక్క ప్రకారం ఇచ్చే పద్ధతిని మూలసూత్రంగా పరిగణించి కూలి పని వారికి, కట్టడాల పనివారికి చదువుచెప్పే వారికి, ధనికులు ఆదాయ లెక్కలను పరిగణనలోకి తీసుకొని తక్కువ పరిహారం చెల్లించడం చేస్తున్నాయి. ఇన్సూరెన్స్ వారు కూడా



పొంతన లేని లెక్కలతో ఎక్కువ మందికి ఇలాంటి మరణాలు ముఖ్యంగారోడ్డు మీద మరణాలు సంభవించినప్పుడు చాలా తక్కువ పరిహారం దాదాపు పరిగణనలోకి తీసుకోటానికి పనికిరాని విధంగా చెల్లిస్తుండటం పెక్కు విమర్శలకు దారి తీస్తున్నది. ఆ విధంగా చేయటం సమానత్వం, గౌరవానికి భంగం కలిగించటమే! రాజ్యాంగ మౌలిక సూత్రం మానవులందరికీ సమాన హక్కులున్నాయని చెప్పటాన్ని ఉల్లంఘించటమే! రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పినప్పుడు ఎక్కువ జీతాలు ఉన్నవారికి ఎక్కువగా స్వయం ఉపాధి కల్పించుకున్న వారికి జీతభత్యాలు లెక్కలో ఉండని దినసరి కూలీకి ఇలాంటి సంఘటనలలో తక్కువగా పరిహారం ఇవ్వటం అందరూ చట్టం ముందు సమానులే అన్న రాజ్యాంగ సూత్రాన్ని ఏ విధంగా సమర్థించుకోగలం. జరుగుతుంది. ఆర్టికల్ 21 గౌరవ ప్రదంగా జీవించే హక్కును అందరికీ ప్రసాదించినప్పుడు ఈ విధమైన భేదపూరితమైన పరిహారాల నిర్ణయాలు ఎంతవరకు సమంజసం? పరిహారాన్ని ఆదాయంతో లెక్కిస్తే అందరూ చట్టం ముందు సమానులే అన్న సూత్రం కాగితాలకే పరిమితం కాక తప్పదు. ఇది ఒకటయితే, రైల్వే యాక్ట్ 1989 ప్రకారం మరణించిన ఏ ప్రయాణీకుడికైనా 8 లక్షలు ఇస్తుంటారు. క్యారేజ్ బై ఎర్ యాక్ట్ 1972 ప్రకారం ఎయిర్‌లైన్స్ చనిపోయిన ప్రతి ప్రయాణికుడిని సమానంగా పరిహారం చెల్లిస్తుంది. దురదృష్టవశాత్తు బాగా ఎక్కువగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో చిక్కిన వారికి మాత్రమే ఆదాయం పరిహారం విలువ అంచనా వేసే ముందు లెక్కలోకి తీసుకుంటుంటారు. మనిషిని మనిషిగా లెక్కించటం జరుగుతున్నప్పుడు రోడ్డా, విమానమా అన్నది పరిగణనలోకి తీసుకోకుండా సమానంగా ఒకే తీరున పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని అనుకోవటంలో తప్పులేదు. చట్టాల మాటున న్యాయాన్ని దాటేయడం కుదరదు. ప్రతి జీవితానికి గౌరవప్రదమైన విలువకు అర్హత ఉంది. పరిహారం చెల్లించటం మరణాల్లోనూ గాయాలు సంభవించినప్పుడు సమానంగానే ఉండాలి. వేరే విధంగా ఆదాయం, ధనిక జీవితాలను బట్టి లెక్కలు వేస్తే రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే అన్న దృఢమైన వైఖరి వ్యవస్థలు తీసుకోనేలా ప్రభుత్వపరంగా నిర్ణయాలు చట్టాల రూపంలో తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతేగాకుండా ప్రమాదాల్లో డామేజీలకు కూడా సముచిత రీతిలో పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంది. ద్రవ్యోల్బణం సామాజిక ఆర్థిక ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో సంభవించే ఎత్తుపల్లాలు కూడా సహజంగానే ఇలాంటి పరిహారాలు ఇవ్వాల్సివచ్చినప్పుడు లెక్కలోకి తీసుకోక తప్పదు. కానీ అందరికీ చెల్లింపు మాత్రం సమానంగానే ఉండాలన్న ఏకైక మౌలిక సూత్రానికి తూట్లు పొడవకూడదు. ఢిల్లీ హైకోర్టు మోటారు యాక్సిడెంట్ క్లయిమ్స్ వార్షిక డిపాజిట్ మోడల్ ప్రకారం పోలీసు, హాస్పిటళ్లు, బ్యాంకుల అనుసంధానం వల్ల త్వరితగతిన సాంకేతిక నిపుణులతో పరిహారాలు చెల్లించబడుతున్నాయి. ఇది పరిగణనలోకి తీసుకొని ఒకే విధమైన ప్రణాళిక ఈ ప్రమాదాల చెల్లింపు విషయంలో ప్రభుత్వాలు అమలు చేస్తే బాగుంటుంది. ఆలోచించే విషయంగా ఈ సూచన పరిగణనలోకి తీసుకోవాలి. ఏదిఏమైనా ఈ మధ్యన ప్రమాదాలు అటు రోడ్లపై కానీ, రైల్వే మార్గాలలో కానీ ఆకాశయానంలో కాని విరివిగా జరుగుతుండటం వల్ల ప్రాణనష్టంతోపాటు బాధితులకు అనేక రకాల నష్టాలు సంభవిస్తున్నాయి. అందుకనే కనీసం వారి నష్టాలను పరిగణనలోకి తీసుకొని పరిహారాలు సమ్యక్ దృక్పథంతో చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఇన్సూరెన్స్ వ్యవస్థలకూ ఉంది. ●

# డ్యుయల్ డిగ్రీల్లో నైపుణ్యాలు ఏమేరకు?

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

నిన్నటి కంప్యూటర్ నానోయుగం దాటుతూ నేడు డిజిటల్ ఏఐయుగంలోకి వేగంగా అడుగులు వేస్తూ ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చాం. అంతర్జాల సంకేతాలుఅందని ప్రపంచ నరుడు కనిపించడంలేదు. వసుధైక కుటుంబ భావనలు విస్తరిస్తున్నాయి. యువత నైపుణ్య రెక్కలతో ప్రపంచమంతటా ఎగురుతున్నారు. ఒకే సబ్జెక్ట్‌ను ఎంచుకొని చదవడానికి బదులుగా ఏకకాలంలో సమాంతరంగా రెండులేదా అంతకన్న ఎక్కువ కోర్సులు చేయడం సర్వసాధారణమైంది. విద్యా సంస్థల్లో సాంప్రదాయ కోర్సులు చేయడంతో పాటు ఆన్‌లైన్ కోర్సులు, ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రాల్లో కోర్సులు చేస్తూన్న నవ యువత తక్కువ సమయంలో ఎక్కువ కోర్సులుచేయడానికి యూజీసీ కూడా వెసులుబాటు కల్పించడం హర్షదాయకం. ఒకనాడు ప్రతి విద్యార్థి సీనియర్ సెకండరీ దశ తర్వాత తను ఎంచుకున్న సబ్జెక్ట్‌లో డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి వరకు పూర్తి చేసి ఉద్యోగ ఉపాధులు పొందారు.నేటి పోటీ ప్రపంచంలో అదనపు అర్హతలు, అవసర నైపుణ్యాలు, విభిన్న అంశాల్లో పరిజ్ఞానాలు పొందడం లాంటి అవకాశాలకు రెక్కలు తొడుక్కుంటూ ఆకర్షణీయ ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకుంటున్నారు. కామర్స్ విద్యార్థి డాటా అనాలిసిస్, ఆర్ట్స్ విద్యార్థి డిజిటల్ నైపుణ్యాలు, ఇంజినీరింగ్ విద్యార్థి ఫైనాన్స్ మెనేజ్‌మెంట్ కోర్సులను ఏకకాలంలో చేయడం సర్వసాధారణం అయింది.ఏకకాలంలో రెండు లేదా అంతకన్న ఎక్కువ కోర్సులను చేయడాన్ని 'డ్యుయల్ డిగ్రీ' పద్ధతిగా యూజీసీ అనుమతించడం జరిగింది. యూజీసీ నియమనిబంధనల ప్రకారం ఏకకాలంలో రెండు ఫుల్‌టైమ్ కోర్సులు(వేరు వేరు టైం టేబుల్‌లతో) లేదా ఒక ఫుల్‌టైం కోర్సులతో పాటు మరో ఆన్‌లైన్/దూరవిద్య కోర్సు లేదా రెండు ఆన్‌లైన్/దూరవిద్య కోర్సులను చేయడానికి వెసులుబాటు కలిగింది. యూజీసీ అనుమతించడంతో నేడు డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేయడం సర్వసాధారణం అయింది. డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేయడం వల్ల తక్కువ కాలంలో ఎక్కువ జ్ఞానాన్ని లేదా అవసర నైపుణ్యాలను పొందడంతో యువత విజ్ఞాన సముపార్జనకు వైవిధ్యభరిత దారులు తెరుచుకున్నాయి. డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేయడం వల్ల యువతకు ఉజ్వల ఉద్యోగ అవకాశాలు పెరగడం,అదనపు నైపుణ్యాలను సొంతం చేసుకోవడం, ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు పొందడం, కెరీర్



భద్రతకు డోకా లేకపోవడం, సమయాన్ని అద్భుతంగా సద్వినియోగం చేసుకోవడం, మన అవసరాలకు అనుగుణంగా కోర్సులు ఎంపిక చేసుకొని ఏకకాలంలో పలు కోర్సులు చేయడం లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి.డ్యుయల్ డిగ్రీ పద్ధతిలో మనం చేయవలసిన డిగ్రీ కోర్సులను ఎంపిక చేసుకోవడం అత్యంత ప్రధానమని తెలుసుకోవాలి. సైన్స్ విద్యార్థి తను చేస్తున్న డిగ్రీతోపాటు డాటా సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, సాటటిస్టిక్స్, పర్యావరణ విజ్ఞానం, అదనపు స్కిల్స్ పొందడం లాంటివి చేయవలసి వస్తున్నది. కామర్స్ విద్యార్థి ఎకనమిక్స్, ఫైనాన్స్, బిజినెస్ అనాలిసిస్, ఎంబిఏ, కార్పొరేట్, బ్యాంకింగ్ లాంటి కోర్సులు చేయడం కనీస అర్హత అవుతున్నాయి. హుమానిటీస్ విద్యార్థి ఏకకాలంలో జర్నలిజం, పబ్లిక్ పాలసీ, సైకాలజీ, డాటా అనాలిసిస్,డిజిటల్ మీడియా లాంటి డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేస్తున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు మేనేజ్‌మెంట్, ఎకనమిక్స్, ఎంబిఏ, ఎంటర్‌ప్రైనర్‌షిప్, ఐపి కోర్సులు, హెచ్‌ఆర్/లీడర్‌షిప్ కోర్సులు చేయడం సాధారణంఅయింది. మనం చేస్తున్న ప్రధాన కోర్సుతో పాటు తత్సమాన స్కిల్ ఆధార కోర్సులు, టెక్నికల్ కోర్సుతో మేనేజ్‌మెంట్ కోర్సులు, థియరీ కోర్సులతో అప్లికేషన్ఆధార కోర్సులు చేయడం నేడు పెరిగిపోయింది. నేడు వివిధ యూనివర్సిటీలు, సంస్థలు ఆఫ్‌లైన్,ఆన్‌లైన్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ పద్ధతులు నవ యువతకు వరంగా మారాయి. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో పలు డ్యుయల్ డిగ్రీ కోర్సులను చేస్తున్న యువత తమ ఉద్యోగ అవకాశాలను పలు రెట్లు పెంచుకుంటున్నారు.నేడు అత్యున్నత ఐఐటీల నుంచి సాధారణ యూనివర్సిటీలు లేదా ఓపెన్ యూనివర్సిటీల వరకు అన్నిసంస్థలు డ్యుయల్ డిగ్రీ కోర్సులను యువతకు అందుబాటులో ఉంచాయి. నేడు డ్యుయల్ డిగ్రీ వేదికగా లీడర్‌షిప్, కన్సల్టేషన్, ఫైనాన్స్,టెక్నాలజీ, పబ్లిక్ పాలసీ లాంటి రంగాలతో ఆకర్షణీయ ఉద్యోగఅవకాశాలు పెరిగాయని గమనించాలి. మనం చేస్తున్న కోర్ సబ్జెక్ట్ కోర్సులతో పాటు సమాంతరంగా మనకు అవసరమైన మరో కోర్సును ఎంపిక చేసుకొని పూర్తిచేయాలని నిపుణులు సూచిస్తున్నారు.బిటెక్‌తో బిబిఏ/బిఏ, బికామ్‌తో సిఏ, బిఏతో సైన్స్ లేదా కామర్స్ కోర్సులు, ఎల్‌ఎల్‌బితో బిబిఏ/బికామ్, కోర్ డిగ్రీతో పాటు ఎంబిఏ చేయడానికి యువత ముందుకు రావాలి.మన కెరీర్ ముందుకు సాగడానికి, మన ప్రతిభను సానబెట్టుకోవడానికి, ఉద్యోగాలు చేస్తూనే అదనపు అర్హతలు పొందడానికి,నూతన టెక్నాలజీ లేదా నైపుణ్యాలను పొందడానికి, ప్రపంచపోటీని తట్టుకొని సగర్వంగా నిలవడానికి డ్యుయల్ డిగ్రీ కోర్సులు ఉపయోగపడతున్నాయని గమనించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేయాలని కోరుకుందాం. ●

# ప్రజావాక్కు



## మందుల ధరలు తగ్గించాలి

రోగం మనిషిని శారీరకంగా మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా దెబ్బతీస్తుంది. ఆ బలహీనతనే లాభంగా మార్చుకునే వ్యవస్థలు ఉన్నంతకాలం ఆరోగ్యం అనే భావన మాటలకే పరిమితం అవుతుంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఔషధ వ్యాపారంలో అక్రమ లాభాల వ్యవహారం కొన్ని మందులపై వెయ్యి ఎనిమిది వందల శాతం వరకు లాభం వసూలు చేస్తున్నారన్న వాస్తవం మన ఆరోగ్య వ్యవస్థలోనిదోపిడీని బయటపెట్టింది.ఔషధధరల నియంత్రణకు చట్టాలు ఉన్నప్పటికీ అవి ప్రజల రక్షణకు సరిపడేలా అమలవడం లేదు.ధరల నియంత్రణ,లాభాల పరిమితి, పంపిణీ పర్యవేక్షణ అన్నీకాగితాలకే పరిమితమయ్యాయి. తయారీదారుడి నుంచి చిల్లర విక్రేత వరకు ప్రతి దశలోలాభాలు పెంచుకుంటూ చివరికి రోగిజేబుపై భారాన్ని మోపుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

**ఇటీవలి** కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో పొలాల నుండి భారీగా కురిసిన వర్షపునీరు రోడ్లపై నుండి ప్రవహించి రోడ్లుకోతకు గురైయ్యాయి.ఈపరిస్థితుల్లో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగే విధంగా తయారయ్యాయి.అదేవిధంగా రోడ్ల వెంట కంపచెట్లుపెరిగివాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి.

- టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

## ఉద్యోగాల కోత

**ఇప్పటి** వరకు ఇంజనీరింగ్ విద్య చదివిన వారందరూ అధిక జీతాలకు ఆశపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎగబడి దేశ విదేశాలలో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇంకా ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలఈమధ్య తమసీనియర్ ఉద్యోగులను వేలసంఖ్యలో తొలగిస్తున్నారు. తక్కువ జీతంలో కొత్త వారిని తీసుకుంటున్నారు. దాదాపు మధ్య వయసునకు చేరిన వీరికి మరల ఉద్యోగాలు దొరకడం బహు దుర్లభం.

- ఎం. నాగరాజు, కరీంనగర్‌జిల్లా

## అమెరికా గొంతులో వెలక్కాయ

**అమెరికాకు** ఆధిపత్యం కావాలి. తన తరవాతి లక్ష్యం మెక్సికో నమిబియా క్యూబాలే ఎందుకు?అవి వామపక్ష భావజాలం కలిగిన ప్రభుత్వాలు నడుపుతున్నాయి.హ్యూగో చావేజ్ పరిపాలనలో వెనిజులాలోసంస్థలన్నింటిని జాతీయం చేయడం అమెరికాకు రుచించలేదు. ఎందుకంటే అమెరికా సంస్థలు ఆ దేశాలపైన ఆధిపత్యం చూపించలేకపోతున్నాయి. అమెరికాకు 30300 కోట్ల బ్యారెల్ ఆయిల్ వెనిజులాలో ఉంది. ఇక అంత మాత్రమే కాదుబంగారం సహజవాయువు నిక్షేపాలుకూడా అక్కడ ఉన్నాయి. కాబట్టి అవన్నీ వాళ్ళకు కావాలె ఎట్లాగయితే హ్యూగో చావేజ్ పరిపాలన సాగిందో అదే విధంగ మదురో పాలన కూడా సాగడం అమెరికాకు గొంతులో వెళక్కాయ పడినట్టు అయింది. ఇప్పుడు మధురోను ఎత్తుకెళ్ళి దేశాన్ని అస్థిరపరిచి తమ చెప్పు చేతలో పెట్టుకోవడం వెనుక ఇలాంటి నేపథ్యమే.

- భారత అవినాష్, జనగామ

## నైతిక విలువలను కాపాడాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఆరవతరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు వచ్చే విద్యాసంవత్సరంలో మారనున్నాయని పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయి. పాఠ్యాంశాలు ఆర్ఎస్ఎస్, బిజెపి భావజాలాలకు అనుకూలంగా ఉండేలా ఉంటాయని వదంతులు వినిపిస్తూ ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలో ప్రభుత్వం నడిపే ప్రతిపాఠశాలలో భగవద్గీతను ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని అనుకుంటున్నట్టుగా వదంతులు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ ఉన్నాయి. అనైతిక లక్షణాలు కలిగిన పాలకులు చెప్పేవి పిల్లలపైప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. నైతిక ప్రవర్తన ప్రజలు ఎన్నుకున్న పరిపాలకులది బాగుంటే అసలు అలాంటి పాఠ్యాం శాలు అవసరమే ఉండదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## భవిష్యత్తుకు ప్రమాదం

**భారత** ఐటీ రంగం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నా, వీసాలపై అధికఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతోంది. ప్రపంచ వలస విధానాలు క్రమంగా కఠినతరమవుతున్న ఈ పరిస్థితుల్లో, స్థిరమైన వ్యూహాలను అవలంబించడం అనివార్యం. భారతీయ యువత, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు, తమ ప్రతిభను ప్రదర్శించి స్థానిక స్థాయిలో స్టార్ట్‌అప్స్‌ను స్థాపిస్తే, దేశీయ ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు, గ్లోబల్ టెక్ రంగంలో మన స్థానం బలపడుతుంది.

-సి.హెచ్.సాయిరిత్విక్, నల్గొండ


మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అగ్రదేశానికి నిగ్రహం నేర్పగలమా?



ఐ.ప్రసాదరావు

అగ్రదేశం అమెరికా నిజ స్వరూపం మరలా ప్రపంచ దేశాలు చవిచూస్తున్నాయి.తాజాగా వెనిజులా అధ్యక్షుడుని నిర్బంధించి అమెరికాకు తరలించడం ద్వారా అమెరికా సామ్రాజ్యవాద ధోరణి ట్రంప్ ద్వారా మరోసారి ప్రత్యక్షం అయింది. అమెరికాకు ధీటుగా ఏ దేశమైనా నిలబడినా, అమెరికాకు వ్యతిరేకంగా మాట్లాడినా, ఏ కార్యక్రమాలు చేపట్టినా ఇసుమంతైనా తట్టుకోలేక ఈర్ష్య భావంతో, ఏదో ఒకసాకుతో ఆయా దేశాలపై దురాక్రమణ చేసి వశపరచుకోవడం అమెరికా నైజం. అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటివరకూ ముఖ్యంగా లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా సుమారు 700సార్లు దాడులు చేసి, ఆయా చిన్న దేశాలను దురాక్రమణ చేయడం,వారికి అనుకూలమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం, తత్ ద్వారా అక్కడ ఉన్న విలువైన వనరులను చమురు, ఖనిజాలు, ప్రకృతి వనరులు దోపిడీ చేసి తరలించుకుపోవడం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య. తన చర్యలను సమర్థించు కోవడానికి కొన్ని సాకులు చెప్పడం జగమెరిగిన సత్యం. గత మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే జీవాయుధాలు తయారు చేస్తుందని ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని పడదోసి, ఆక్రమించింది. తదుపరి లిబియాపై దాడి చేసి, కల్నల్ గడాఫీ ప్రభుత్వాన్ని పడదోసి ఆక్రమించింది. ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా సహకరించి పాలస్తీనా గాజాపై దాడులు చేయించడం జరిగింది. రష్యాను ఒంటరి చేయడానికి ఉక్రెయిన్‌కు ఆర్థిక సైనిక సహకారం అందిస్తూ, త్వరలో ఉక్రెయిన్ కూడా తన చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరాన్ పై దాడులు చేసి దాదాపు కోలుకోలేని దెబ్బ తీసింది.త్వరలో కొలంబియా, గ్రీన్ లాండ్, మెక్సికో, క్యూబా పై దాడులు తప్పవు అని ట్రంప్ అనడం ఎంత బరితెగించిన నియంత పోకడో అర్థం చేసుకోవాలి. గతంలో వియత్నాంపై దాడులు చేసింది. ఇక క్యూబా పై అనేక సార్లు దాడులు జరిపింది. ముఖ్యంగా చిన్నచిన్న దేశాలపై అందునా చమురు ఖనిజాలు ప్రకృతి వనరులు ఉన్న దేశాలపై ఏదో ఒక కారణంతో దాడులు చేయడం, అక్కడ ఉన్న సంపద దోచుకోవడం అమెరికాకు గత శతాబ్దాలుగా అలవాటుగా మారుతుంది.1990 వరకూ రష్యా బలమైన దేశంగా ఉండుట వలన కొంత మేరకు నియంత్రణలో ఉన్నపరిస్థితి. నేడు దాదాపు అన్ని దేశాలు ఏదో ఒక సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో అమెరికా ఇతర దేశాలను ఆక్రమణకు సిద్ధం అవుతోంది.



ఈ పరిణామాలు ఇతర ప్రపంచ దేశాలకు, వాటి సార్వభౌమత్వానికి సవాల్‌గా మారింది.ఇటువంటి ఒరవడే రష్యా, చైనా వంటి దేశాలు కూడా ఇకపై ఆచరణలో పెడితే, ఇక భూమండలపై కేవలం ఐదు లేదా ఆరు దేశాలుగా మిగులు పోతాయి. అనగా చిన్నచిన్న దేశాలు, ఆర్థికంగా రాజకీయంగా స్థిరత్వం లేని దేశాలు అన్నీ అగ్రదేశాల ఆక్రమణలు ద్వారా కనుమరుగైపోతాయి. ఇప్పటికే ప్రపంచ దేశాలకు రక్షణ భద్రత కల్పించవలసిన ఐక్యరాజ్యసమితి ఉత్సవ విగ్రహంగా మారిపోయింది. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ధిక్కరిస్తూ ఆక్రమణలు,యుద్ధాలు చేస్తున్న అగ్రదేశాలను నియంత్రణ చేసే అంతర్జాతీయ సంస్థలు, అభివృద్ధి చెందిన దేశాలు కళ్లు మూసుకుని ఉండిపోవడంతో దాదాపు ప్రపంచంలోని మిగిలిన చిన్నచిన్న దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల భవిష్యత్తుకు, సార్వభౌమత్వం ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో మిగిలిన దేశాలు ఐక్యతతో ఒక త్రాటి పైకి వచ్చి, అగ్రదేశాలకు చెక్ పెట్టాలి. ముఖ్యంగా అలీన దేశాలు, జి20 దేశాలు, ఆఫ్రికన్ దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, యస్.సి.ఓ దేశాలు ఒకటిగా నిలబడి ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాద ధోరణిన్ని నియంత్రణ చేయాలి.లేకపోతే చిన్న చిన్న దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు సామ్యవాద/ కమ్యూనిస్టు దేశాలు అగ్రరాజ్య అధికార దాహానికి ఆహుయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా చైనా,రష్యా ఇండియా, బ్రెజిల్ వంటి దేశాలు సమష్టిగా నిలబడి అమెరికా ఏకపక్ష ధోరణికి, అక్రమాలపైకొరడా ఝులిపించాలి. ప్రపంచంలో ప్రతీదేశం తమ తమ దేశాలకు ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకోవడం జరిగింది. అటువంటి దేశాల భవిష్యత్తుకు భంగం కలిగించే విధంగా, ఆయా దేశాల అంతర్గత సమస్యలు సాకుగాచూపి అమెరికా ఆక్రమణలు చేయడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ధిక్కరించడమే. ఇది ఏమాత్రం సమంజసం కాదు అని తెలిపాలి. దాదాపు అన్ని దేశాలు ఒకటై, అమెరికా ఒంటెద్దు పోకడలపై పట్టు సాధించాలి. ఐక్యరాజ్యసమితికి వెన్నుదన్నుగా నిలవాలి. లేకపోతే ఏదో ఒక కారణంతో దాడులు చేసి అమెరికా దాదాపు అన్ని దేశాలను ఆక్రమించి, ఈ భూమిపై ఏకధ్రువ ప్రపంచంగా అవతరిస్తుంది. దీంతో మరల మధ్యయుగ కాలం ఆవిర్భావిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ పోయి, బానిస వ్యవస్థ ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో అగ్రదేశాలను అదుపు చేయడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలు, సామ్యవాద, ప్రజాస్వామ్య దేశాలు నడుంబిగించాలి. అంతర్జాతీయ సంస్థలకు ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ న్యాయస్థానానికి వెన్నుదన్నుగా నిలవాలి. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కీలక పాత్ర పోషించాలి. ప్రపంచ దేశాల్లో ఉన్న సమస్త మానవాళికి మానవ హక్కుల పరిరక్షణకు, వివిధ దేశాల సార్వభౌమత్వానికి రక్షణ కోసం ప్రతీ వ్యక్తి, సంస్థలు పనిచేయాలి. సర్వేజనా సుఖినోభవంతు అనే భావన సాధనకు కృషి చేయాలి. అగ్రదేశాల అక్రమాలపై కొరడా ఝులిపించాలి. ●

# రా..వచ్చి పట్టుకో, నీకోసం ఎదురు చూస్తా

ట్రంప్‌కు కొలంబియా అధ్యక్షుడు సవాల్

అమెరికా దాడి చేస్తే ఆయుధాలు చేపడతాం

గుస్తావో పెట్రో గట్టి హెచ్చరికలు



**బొగోటా,జనవరి 6:** వాషింగ్టన్, బొగోటా మధ్య ఉద్రిక్తతలు శరవేగంగా పెరుగుతున్నాయి. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఇప్పుడు కొలంబియా వంతు వచ్చిందన్నట్లుగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర వ్యాఖ్యలకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఏకంగా నన్ను వచ్చి పట్టుకో. నేను ఇక్కడే ఎదురుచూస్తున్నా అంటూ బహిరంగ సవాల్ విసిరారు. గత వారాంతంలో మదురో అరెస్ట్‌ను ఓ పెద్ద విజయంగా అభివర్ణించిన ట్రంప్, ఇప్పుడు తనదృష్టిని కొలంబియా వైపు మళ్లించారు. కొలంబియా కూడా చాలా అనారోగ్యంతో ఉందని, కొకైన్ తయారుచేసే అమెరికాకు అమ్మే ఓ అనారోగ్యకర వ్యక్తి దేశాన్ని నడిపిస్తున్నారని పెట్రోను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. అతనికి కొకైన్ మిల్లులు, ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇదంతా ఎక్కువ కాలం సాగదని ట్రంప్ హెచ్చరించారు. కొలంబియాలో కూడా అమెరికా ఆపరేషన్ ఉంటుందా అని విలేకరులు అడగ్గా, నాకు ఇది మంచి ఆలోచనలాగే ఉందని బదులిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలపై పెట్రో సోషల్‌మీడియాలో ఘాటుగా స్పందించారు. కొలంబియా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ చర్చలు, సహకారం, పరస్పర గౌరవం ఆధారంగా ఇతర దేశాలతో సంబంధాలు కోరుకుంటున్నట్లు తెలిపింది. ఈ పరిణామాలపై వైట్‌హౌస్ ప్రతినిధి అన్నా కెల్లీ స్పందించారు. ఈ ప్రాంతంలో అమెరికా పట్టు బిగించి, వలసలను, డ్రగ్స్ ప్రవాహాన్ని అరికట్టే భద్రతా ప్రణాళికలో ఈ చర్యలు భాగమేనని తెలిపారు. ప్రతి ఏటా వేలాది మంది అమెరికన్ల మరణానికి కారణమవుతున్న మాదకద్రవ్యాల నుంచి మాతృభూమిని రక్షించుకోవడానికి అధ్యక్షుడి వద్ద అనేక మార్గాలున్నాయని ఆమె పేర్కొన్నారు. గత అక్టోబర్‌లోనే డ్రగ్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో ట్రంప్ పెట్రో, ఆయన కుటుంబంపై ఆంక్షలు విధించారు. అయితే పెట్రో ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తన హయాంలో ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద కొకైన్ స్వాధీనం జరిగిందని స్పష్టం చేస్తున్నారు. వెనిజులాలో జరిగిన ఆపరేషన్ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు కొలంబియాలో కూడా అలాంటి పరిస్థితి వస్తుందేమోనన్న ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.



## భారత్-నేపాల్ సరిహద్దుల్లో ఘర్షణలు

### సరిహద్దులు మూసివేత

**డెహ్రాడూన్, జనవరి 6:** భారత సరిహద్దు దేశమైన నేపాల్ లో మత ఘర్షణలు చెలరేగుతున్నాయి. ఆ ఘర్షణ ప్రభావం ఇండియాపై పడకుండా భారత ప్రభుత్వం ఇరు దేశాల సరిహద్దును మూసివేసింది. భద్రతా కారణాల రీత్యా, ముందస్తుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నేపాల్ లోని పార్సా జిల్లా, బిర్గంజ్ పట్టణంలో నిరసనలు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఇటీవల నేపాల్ లోని ధనుషా జిల్లా, కమలా మున్సిపాలిటీకి చెందిన హైదర్ అన్సారీ, అమానత్ అన్సారీ అనే ఇద్దరు ముస్లింలు సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ, రెచ్చగొట్టేలా వీడియో విడుదల చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఆ మతానికి చెందిన వారు ఆందోళన చేపట్టారు. దీంతో ధనుషా, పార్సా జిల్లాలో ఆందోళనలు పెరిగాయి. స్థానికులు ఆ ఇద్దరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో కొందరు కమలా ప్రాంతాంలోని ఒక మసీదును ధ్వంసం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో కొందరు పోలీసు స్టేషనుపై కూడా దాడి చేసి, రాళ్లు విసిరారు. ఈ దాడుల్ని అణిచివేయడానికి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. నేపాల్ లోని హిందువులు ఈఘర్షణల్లో అధికంగా పాల్గొంటున్నారు. తమ దేవతల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన చేస్తున్నారు. ప్రస్తుతం పార్సా జిల్లాలోని బిర్గంజ్ ప్రాంతంలో ఆందోళనలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో అధికారులు అక్కడ కర్ఫ్యూ విధించారు. ఈ ప్రాంతం బిహార్ లోని రాక్సాల్ జిల్లాకు దగ్గరగా ఉంటుంది. అందువల్ల అక్కడి ప్రభావం మనపై పడకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. నేపాల్‌భారత్ సరిహద్దుల్ని పూర్తిగా మూసేసి, రాకపోకల్ని నిషేధించారు. అత్యవసర సేవల్ని కూడా నిలిపివేశారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మరోవైపు ఘర్షణల నేపథ్యంలో అక్కడ ఉంటున్న భారతీయులు ఎక్కువగా తిరిగి ఇండియా వచ్చేస్తున్నారు.

# గ్రీన్‌ల్యాండ్ ఆక్రమణ నాటో అంతమే!

**వాషింగ్టన్, జనవరి 6:** గ్రీన్‌లాండ్‌పై అమెరికా నియంత్రణ ఉండాలన్న తన ఆకాంక్షను ట్రంప్ వ్యాఖ్యలపై డెన్మార్క్, గ్రీన్‌లాండ్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ తమ జాతీయ భద్రతకు సంబంధించి గ్రీన్‌లాండ్ చాలా ముఖ్యమైనదని, అక్కడ రష్యన్, చైనా నౌకలు తిష్టవేయడం ఆందోళనకరమని అన్నారు. రక్షణ అవసరాల కోసం గ్రీన్‌లాండ్ అమెరికాకు కావాలని ఆయన చెప్పారు.కొలంబియా చాలా బలహీనంగా ఉందని,కొకైన్ తయారుచేసి అమెరికాకు అమ్మడానికే అనారోగ్యంతో బాధపడుతున్న ఆ దేశ అధ్యక్షుడు ఇష్టపడుతున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన ఇక ఎంతో కాలం ఆ పనిచేయలేరని హెచ్చరించారు. గ్రీన్‌లాండ్ తమకు కావాలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సన్ తీవ్రంగా స్పందించారు. గ్రీన్‌లాండ్‌ని అమెరికా తీసుకోవడం అనే ఆలోచనే అసంబద్ధమైందని ఆమె అన్నారు. డానిష్ రాజ్యంలోని ఏ భూభాగాన్ని స్వాధీనం చేసుకునే అధికారం అమెరికాకు లేదని ఆమె హెచ్చరించారు. తనకు అత్యంత సన్నిహిత మిత్రదేశానికి హెచ్చరికలు జారీచేయడాన్ని ట్రంప్ మానుకోవాలని ఆమె సూచించారు. తమ భూభాగం అమ్మకానికి లేదని గ్రీన్‌లాండ్ ప్రజలు ఇప్పటికే స్పష్టం చేశారని ఆమె ట్రంప్‌నకు గుర్తు చేశారు. అదేజరిగితే నాటో అంతం తప్పదని ఆమె హెచ్చరించారు. ఇదిలా ఉండగా వెనిజులాలో అమెరికా సైనిక చర్యను గ్రీన్‌లాండ్‌తో ముడిపెడుతూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను మోసపూరితం, అమర్యాదకరంగా గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడెరిక్ నీల్సెన్ అభివర్ణించారు. భయపడాల్సిన అవసరం లేదని ఆయన దేశ ప్రజలకు ధైర్యం చెప్పారు. స్వతంత్ర ఎన్నికలతో గ్రీన్‌లాండ్ ఓ ప్రజాస్వామిక సమాజమని, అంతర్జాతీయ చట్టాల మార్గదర్శనలో బలమైన వ్యవస్థలు ఉన్నాయని, గుర్తింపు పొందిన ఒప్పందాలు అమెరికాతో సైతం ఉన్నాయని ఆయన చెప్పారు. జాతీయ భద్రత, ఖనిజ వనరులు, ఆర్కిటిక్ ప్రాంత రష్యాచైనా కార్యకలాపాలు వంటి విషయాలను ఆయన గుర్తు చేశారు. వెనిజులాను తాము ఆక్రమించుకోలేదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెపుతూ ప్రస్తుత పరిస్థితిలో అమెరికా చర్యలను దురాక్రమణగా భావించకూడదని చెప్పారు.



అయినా ఆ అధికారం అమెరికాకు లేదు: డెన్మార్క్ ప్రధాని మెట్టె ఫ్రెడరిక్‌సన్

ప్రతి పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధ్యక్షుడు ట్రంప్ వద్ద వేర్వేరు ప్రత్యామ్నాయాలు ఉంటాయని చెప్పారు. వెనెజులా భూభాగాన్ని అమెరికా ఆక్రమించుకునే పరిస్థితి లేదని ఆయన చెప్పారు. ఈ నెల 3న వెనెజులాను అమెరికా ఆక్రమించుకున్నట్లు సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే. వెనెజులా కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని,ఆ బృందంలో విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీటే హ్యాగ్‌సెథ్, తదితరులున్నట్లు చెప్పారు. ఈ బృందం వెనెజువెలాలో శాంతి భద్రతలను అమలు చేయడంలో, ప్రభుత్వ సంస్థల నిర్వహణలో, చమురు, ఇంధనం, భద్రత వంటి కీలక రంగాలు సుస్థిరంగా కొనసాగడంలో తోడ్పడుతుంది. ఆర్కిటిక్ మహాసముద్రంలో ఉన్న గ్రీన్‌లాండ్ ద్వీపం వ్యూహాత్మకంగా అమెరికాకు ఎంతో ముఖ్యమైన ప్రదేశం. రష్యా, చైనా సైనిక కార్యకలాపాలపై నిఘా పెట్టేందుకు ఈ ప్రాంతం అమెరికాకు ఎంతో ప్రధానం. ఈ ద్వీపంలో అత్యంత అరుదైన ఖనిజాలు, చమురు, గ్యాస్ వనరులుఅపారంగా ఉన్నాయి. భవిష్యత్తు ఆర్థిక, సాంకేతిక భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని ఆమెరికా భావిస్తున్నది. ఆర్కిటిక్ మంచు ఖండాన్ని మరింత కరిగించడం ద్వారా కొత్త నావికా మార్గాలను ప్రారంభించుకోవచ్చన్నది అమెరికా ఆలోచన. డెన్మార్క్, గ్రీన్‌లాండ్ డానిష్ రాజ్యంలో భాగంగా ఉన్నాయి. ఇవి నాటోకు చెందిన ఉమ్మడి రక్షణ వ్యవస్థ పరిధిలో ఉన్నాయి. నాటో వ్యవస్థాపక సభ్యదేశమైన డెన్మార్క్‌కు 1951లోనే అమెరికాతో రక్షణ ఒప్పందం ఏర్పడింది. గ్రీన్‌లాండ్‌పై అమెరికా సైనిక కార్యకలాపాలు సాగించుకోవచ్చన్నది ఈ ఒప్పందం సారాంశం.

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేతకు యుఎస్‌తో పాక్ లాబీయింగ్

**న్యూఢిల్లీ,జనవరి 6:** ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతీయ రక్షణ దళాల దూకుడును అడ్డుకునేందుకు అగ్రరాజ్యం అమెరికా సహాయాన్ని పాకిస్థాన్ కోరింది. దీని కోసం ఆ దేశం తీవ్రంగా ల్యాబీయింగ్ చేసినట్లు తాజా ఆధారాలు బయటపడ్డాయి. వాషింగ్టన్‌లో అమెరికా పెద్దలను కలిసేందుకు పాకిస్థాన్ తీవ్ర ప్రయత్నం చేసింది. దౌత్యపరమైన రీతిలో అమెరికా సహాయాన్ని కోరింది. పాకిస్థానీ దౌత్య వేత్తలు, రక్షణ దళ అధికారులు ఇండియాను శాంతింపచేయడానికి అమెరికా హెల్ప్ కోరారు. సుమారు 50 సార్లు మీటింగ్‌లు నిర్వహించినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ చేపట్టే విధంగా పాకిస్థాన్ అధికారులు అమెరికాను వేడుకున్నట్లు కథనం వెలుగులోకి వచ్చింది. పెహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారతీయ సైనిక దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అమెరికా ఫారిన్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ యాక్టులో దాఖలైన రికార్డుల ఆధారంగా పాకిస్తాన్ అధికారులు సుమారు 60 సార్లు అమెరికా అధికారులతో భేటీ అయినట్లు తెలుస్తున్నది. పాకిస్థాన్ అంబాసిడర్‌తో పాటు రక్షణాధికారులు ఈమెయిల్, ఫోన్లు, వ్యక్తిగతంగా అమెరికా అధికారులను కలిసినట్లు తెలుస్తోంది. భారత్ తన దాడిని ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అమెరికాను పాక్ కోరినట్లు ఆ డాక్యుమెంట్లతో తెలిసింది. అమెరికా ఉభయసభలు, పెంటగాన్, జర్నలిస్టులను పాక్ అధికారులు కలిశారు. కశ్మీర్, ప్రాంతీయ భద్రత, అరుదైన ఖనిజాలు, ద్వైపాక్షిక బంధాలు, మీడియా సంస్థలతో పాక్ చర్చించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలో లాబీయింగ్ కోసం పాకిస్థాన్ ఎక్కువగా ఖర్చు చేసినట్లు తెలిసింది. ఆరు లాబీయింగ్ సంస్థలతో పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆంగ్లపత్రిక కథనంలో ఉటంకించింది. సీడెన్ లా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాతే పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్‌మార్షల్ అసిమ్ మునీర్‌తో ట్రంప్ భేటీ అయినట్లు తెలుస్తోంది. తాము వాణిజ్య బెదిరింపులకు పాల్పడితేనే ఆపరేషన్ సింధూర్‌ను ఇండియా ఆపినట్లు ట్రంప్ పలుమార్లు చెప్పారు.

# మదురో తరపున అమెరికా ఫేమస్ లాయర్ వాదనలు



**న్యూయార్క్, జనవరి 6:** అమెరికా చెరలో ఉన్న వెనిజులా దేశాధ్యక్షుడు నికోలస్ మదురో తరపున ఫేమస్ క్రిమినల్ లాయర్ బ్యారీ పొల్లాక్ వాదిస్తున్నారు. అమెరికాలో చాలా అనుభవం ఉన్న క్రిమినల్ లాయర్ ఆయన. మదురోపై మొత్తం నాలుగు కేసులు ఉన్నాయి. నార్కో టెర్రరిజం, కొకైన కుట్ర, మెషీన్ గన్నులు కలిగి ఉండడంతో పాటు అమెరికాకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు కేసులు బుక్ చేశారు. గతంలో వికీలీక్స్ వ్యవస్థాపకుడు జులియన్ అసాంజే తరపున వాదించిన బ్యారీ పొల్లాక్ ఇప్పుడు మదురో తరపున అమెరికా కోర్టులో వాదించనున్నారు. సోమవారం కోర్టుకు వచ్చిన మదురోను జిల్లా జడ్జి అల్విన్ హెల్లర్‌స్టీన్ ప్రశ్న వేశారు. పరిచయం చేసుకోవాలని కోరగా, ఆ సమయంలో మాట్లాడుతూ తాను వెనిజులా అధ్యక్షుడిని అని మదురో అన్నారు. యుద్ధ ఖైదీని అయినట్లు చెప్పారు. అయితే మార్చి 17వ తేదీన ఈ కేసులో తదుపరి విచారణ చేపట్టనున్నారు. క్రిమినల్ లాయర్ బ్యారీ జే పొల్లాక్‌కు సుమారు 30 ఏళ్ల అనుభవం ఉన్నది. హై ప్రొఫైల్ కేసుల్లో ఆయన టాప్ ఎగ్జిక్యూటివ్‌లు, గవర్నమెంట్ అధికారులు, దిగ్గజ సంస్థల తరపున కేసులను వాదించారు. అమెరికన్ కాలేజీ ఆఫ్ ట్రయల్ లాయర్స్, అమెరికన్ బోర్డ్ ఆఫ్ క్రిమినల్ లాయర్స్ సభ్యుడిగా ఉన్నారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ క్రిమినల్ డిఫెన్స్ లాయర్స్ సంఘానికి అధ్యక్షుడిగా చేశారు. తన కెరీర్‌లో ఎన్నో పెద్ద కేసుల్ని ఆయన వాదించారు. వికీలీక్స్ ఫౌండర్ జులియన్ అసాంజేకు బెయిల్ ఇప్పించారు. ఓ కేసులో ఎన్‌రాన్ ఎగ్జిక్యూటివ్‌ను నిర్దోషిగా తేల్చారు. మేరీల్యాండ్‌లో అసిస్టెంట్ ఫెడరల్ పబ్లిక్ డిఫెండర్‌గా చేశారు. జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో ఫెడరల్ చట్టాలను బోధిస్తున్నారు.

### 92 యేళ్ల న్యాయమూర్తి ముందుకు మదురో.. ఎవరీ అల్విన్?

**వాషింగ్టన్, జనవరి 6:** వెనిజులాపై దాడి చేసి ఆ దేశ నేత నికోలస్ మదురో, ఆయన భార్యను నిర్బంధించి తీసుకొచ్చిన అమెరికా.. వారిని కోర్టులో హాజరుపర్చింది. మదురో దంపతుల కేసును విచారించిన మన్‌హటన్ ఫెడరల్ కోర్టు



న్యాయమూర్తి అల్విన్ హెల్లర్‌స్టీన్ వయసు 92 యేళ్లు. దీంతో ఆయన పేరు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఎవరీ అల్విన్..? అల్విన్ హెల్లర్‌స్టీన్ 1933లో న్యూయార్క్‌లో జన్మించారు. కొలంబియా యూనివర్సిటీ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయనతొలినాళ్లలో అమెరికా ఆర్మీలో లాయర్‌గా పనిచేశారు. ఆ తర్వాత ప్రైవేటుగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 1998లో నాటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్. అల్విన్‌ను న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జిగా నామినేట్ చేశారు.

## సంక్షిప్తంగా..

### హెచ్-1బి వీసా పెంపుపై విచారణ వేగవంతం




**వాషింగ్టన్, జనవరి 6:** హెచ్-1బి వీసా ఫీజును పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకొన్న నిర్ణయాన్ని సమర్థిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును యుఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అప్పీల్ కోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ విచారణను వేగవంతం చేయాలని తాజాగా ఛాంబర్ చేసిన అభ్యర్థనకు న్యాయస్థానం అంగీకరించింది. ఈ యేడాది హెచ్-1బి వీసాల కార్యక్రమంలో కంపెనీలు పాల్గొనాలా,వద్దా? అనేది ఈ కోర్టు తీర్పుపైనే ఆధారపడి ఉంటుదని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తన అభ్యర్థనలో పేర్కొంది. విచారణ వేగవంతంగా జరపాలనే అభ్యర్థనను ట్రంప్ ప్రభుత్వం తరఫు న్యాయబృందం కూడా వ్యతిరేకించలేదు. ఫిబ్రవరిలో దీనిపై వాదనలు వింటామని కోర్టు పేర్కొంది.

### పాక్‌కు గూఢచర్యం..15 యేళ్ల బాలుడి అరెస్ట్



**అమృత్‌సర్, జనవరి 6:** పాక్ కోసం గూఢచర్యం వ్యవహారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపు తోంది. తాజాగా ఓ బాలుడు అరెస్టయ్యాడు. పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడనే ఆరోపణలపై 15యేళ్ల బాలుడిని పఠాన్‌కోట్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. ఆ యువకుడు పాక్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధం ఉన్నహ్యాండ్లర్లతో టచ్‌లో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకు న్నట్లు పోలీసులు తెలిపారు. జమ్ములోని సాంబా జిల్లాకు చెందిన బాలుడు దాదాపు ఏడాదిగా భారత్ సైనిక స్థావరాలు,ఇతర సున్నితమైన సమాచారాన్ని ఐఎస్ఐ ఏజెంట్లతో పంచుకుంటున్నట్లు గుర్తించామన్నారు. దీంతో ముందుజాగ్రత్తగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లను అధికారులు అప్రమత్తం చేశారు.

### శిల్పాశెట్టి దంపతులకు పిఎంఎల్‌ఏ కోర్టు సమన్లు



**ముంబయి,జనవరి 6:** బాలీవుడ్ స్టార్ నటి శిల్పాశెట, ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్‌కుంద్రాకు మరోషాక్ తగిలింది. బిట్‌కాయిన్ స్కామ్ కేసులో రాజ్ కుంద్రాకు ముంబైలోని ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టు తాజాగా సమన్లు జారీ చేసింది. రాజ్ కుంద్రాతో పాటు దుబాయ్‌లో ఉండే మరో వ్యాపారవేత్త రాజేశ్ సతీజాకు కూడా సమన్లు పంపింది. జనవరి 19న కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబర్‌లో రాజ్‌కుంద్రా ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. ముంబైలోని జుహు ప్రాంతంలో ఉన్న ఇల్లు, పావ్నా సరస్సు సమీపంలో ఉన్న ఫామ్‌హౌస్‌ను ఖాళీ చేయాలని ఈడీ నోటీసులు పంపింది. అయితే, ఆ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదంటూ శిల్పా శెట్టి దంపతులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

### కేంద్రమాజీ మంత్రి సురేష్ కల్మాడి కన్నుమూత



**పుణె, జనవరి 6:** సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి, భారత ఒలింపిక్ సంఘం మాజీ అధ్యక్షుడు సురేశ్ కల్మాడీ (81)కన్నుమూశారు. పుణెలో ఆయన తుది శ్వాసవిడిచారు. సుదీర్ఘకాలం నుంచి ఆయన తీవ్ర అనారోగ్యంగా ఉన్నారు. పుణెలోని దీనానాథ్ మంగేస్కర్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందారు. ఏషియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడాచేశారు. ఐఏఏఎఫ్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. భారత్‌లో అత్యంత శక్తివంతమైన క్రీడా నిర్వాహకుడిగా ఆయనకు గుర్తింపు ఉన్నది.

### టివికె విజయ్‌కు సిబిఐ నోటీసులు



**చెన్నై, జనవరి 6:** కరూర్ తొక్కిసలాట కేసుదర్యాప్తులో నిందితుడిగా ఉన్న తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్‌కి సీబీఐ సమన్లు జారీచేసింది. ఈనెల 12న తమ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసులలో ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలోని సీబీఐ హెడ్ క్వార్టర్స్‌లో విజయ్‌ని విచారించనున్నట్లు తెలిపింది. కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ పట్టణంలో విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 110 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది.

### చేతిలో తుపాకీలతో రైతుల గస్తీ

**అహల్యానగర్(మహారాష్ట్ర), జనవరి 6:** పంట చేలల్లో పనులు చేస్తున్న కూలీలకు ఓ రైతు తుపాకీతో కాపలా కాస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మహారాష్ట్రలోని అహల్యానగర్‌లో ఇలాంటి దృశ్యాలు సర్వసాధారణంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. ఊరు చివర్లో ఉన్న పంట పొలాల్లోకి తరచూ చిరుత పులులు వస్తున్నాయని, మనుషులపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఖుద్సర్, పాత్రే, మైగావ్,మంజరి ప్రాంతాల్లో ప్రస్తుతం 20నుంచి 25 చిరుతలు స్వేచ్ఛగా తిరుగుతున్నాయని చెప్పారు.

# ఇరాన్‌పై ట్రంప్ కన్ను, నాయకత్వ మార్పుపై ఊహాగానాలు

టెహ్రాన్‌లో కొనసాగుతున్న ఆందోళనలు

సుప్రీం లీడర్ ఖమేనీ అదృశ్యం

దేశం వీడి వెళ్లారని వ్యూహాలు

పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న అగ్రరాజ్యం



**టెహ్రాన్, జనవరి 6:** దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నంటిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీచేసిన తర్వాత ఇరాన్‌లో నాయకత్వ మార్పుపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ దేశం విడిచి పారిపోవడానికి సన్నాహాలు చేసుకుంటున్నట్లు కథనాలు వస్తున్నాయి. దేశంలో అలజడి పెరిగిపోతే 20 మంది సన్నిహిత సహచరులు, కుటుంబ సభ్యులతో టెహ్రాన్ నుంచి పారిపోవడానికి ఖమేనీ సన్నాహాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలను ఉటంకిస్తూ ది టైమ్స్ పత్రిక కథనాన్ని రాసింది. 1979నాటి ఇస్లామిక్ విప్లవం తర్వాత ఎనిమిదేండ్లకు ఇరాన్ నుంచి పారిపోయిన మాజీ ఇజ్రాయెలీ నిఘా అధికారి బెనే సబ్తీని ఉటంకిస్తూ ఖమేనీ మాస్కోకు పారిపోవచ్చని, ఆయనకు ప్రపంచంలో తలదాచుకోవడానికి మరో దేశం ఏదీ లేదని పత్రిక తెలిపింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని ఆరాధించే ఖమేనీ రష్యా తమకు సాంస్కృతికంగా చాలా సన్నిహిత దేశమని ఇరాన్ సుప్రీం నాయకుడు భావిస్తారని సబ్తీ వెల్లడిం చినట్లు ప్రచారం. టెహ్రాన్‌తోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఆదివారం వరుసగా 8వ రోజు కూడా ఖమేనీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. టెహ్రాన్‌లోని ప్రధాన బజారుతోపాటు ప్రధాన షాపింగ్ సెంటర్ల వద్ద భారీ స్థాయిలో భద్రతా దళాలను మోహరించారు. నగరంలో అనేక దుకాణాలు మూతపడ్డాయి. సాధారణ దుస్తులు ధరించిన భద్రతా ఏజెంట్లు ప్రధాన వీధుల్లో నిఘా వేసి తిరుగుతున్నట్లు ఇరాన్ ఇంటర్నేషనల్ తెలిపింది. టెహ్రాన్‌లోని జోంహోరీ వీధిలో నిరసనలు తెలియచేస్తున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భద్రతా దళాలు బాష్పవాయు గోళాలను ప్రయోగించిన వీడియోలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. టెహ్రాన్‌కు పొరుగున ఉన్న నార్మక్, నజియాబాద్, హఫీజ్ స్ట్రీట్‌తోపాటు సెమ్నన్ ప్రావిన్సులోని సంగ్సర్, ఫార్స్ సర్‌లోని నూరాబాద్ ఇమామ్‌సని వంటి అనేక నగరాలకు నిరసనలు విస్తరించాయి. దేశంలో దిగజారిపోతున్న ఆర్థిక పరిస్థితులపై ఆందోళన చెందుతూ ప్రజలు గత ఏడాది డిసెంబరు 28న ఇరాన్ పాలకులకు వ్యతిరేకంగా నిరసనలు ప్రారంభించడంతో దేశంలో అలజడి మొదలైంది. నిరసనకారులపై భద్రతా దళాలు కాల్పులు జరిపి హతమారిస్తే అమెరికా నుంచి తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో తాజాగా ఖమేనీ పరారీపై ఊహాగానాలు జోరందుకున్నాయి.




### యుపి ఓటర్ల జాబితా నుంచి 2.89 కోట్ల మంది తొలగింపు

**లక్నో,జనవరి 6:** ఓటర్ల జాబితాకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం యూపీలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) నివేదిక ఆధారంగా ఓటర్ల జాబితాపై ముసాయిదాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జాబితాలో యూపీలో 2.89 కోట్ల ఓట్లను తొలగించారు. వీరిలో 46 లక్షల ఓట్లు మరణించినవారివి ఉన్నాయి.మిగిలిన ఓట్లలో 2.17 కోట్ల మంది ఓటర్లు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారు. 25.47 లక్షల మంది డూప్లికేట్ ఓట్లు కలిగి ఉన్నారు. యూపీలో తాజా జాబితా ప్రకారం 15,000 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. తాజా జాబితాకు సంబంధించి అభ్యంతరాలున్నా తమ పేర్లు లిస్టులో లేకున్నా ఫిబ్రవరి 6 వరకు ఫిర్యాదుచేయవచ్చు. ఫాం 7, 8లలో స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదులు, పరిశీలన అనంతరం తుది జాబితాను మార్చి 6న విడుదల చేసే అవకాశం ఉంది. ఈ అంశాల్ని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి నవదీప్ రిన్వా మంగళవారం వెల్లడించారు.ఈ జాబితాను రాష్ట్రంలోని పార్టీలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. యూపీలో గతంలో 15.44 కోట్ల ఓట్లు ఉండగా తాజా ముసాయిదా ప్రకారం 12.56కోట్ల మంది ఓటర్లు మాత్రమే ఉంటారు. అంటే దాదాపు 18.7శాతం ఓట్లను తొలగించినట్లైంది.ఇంతకుముందు సర్ ఆధారంగా తమిళనాడులో 15 శాతం, గుజరాత్ లో 14.5 శాతం ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. కేంద్ర ఎన్నికల సంఘం 12రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో గతఏడాది సర్ నిర్వహిం చింది. ఇక యూపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మరోవైపు సర్ పై కాంగ్రెస్‌సహా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తు న్నాయి. దొంగ ఓట్లను తొలగించే పేరుతో ఇం డియాకూటమి గెలిచిన నియోజకవర్గాల్లోనే ఓట్లను ఎక్కువగా తొలగిస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# ఇరాన్‌లో ఆందోళనలు.. అమెరికా జోక్యానికి ఛాన్స్

**టెహ్రాన్, జనవరి 6:** ఇరాన్‌లో కొనసాగుతున్న ఆందోళనలపై ఇజ్రాయెల్‌కు చెందిన పత్రిక ది జెరూసలెం పోస్టు సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ దేశంలో కొనసాగుతున్న ఆందోళనల్లో అమెరికా, ఇజ్రాయెల్ జోక్యం చేసుకోవాలని చూస్తున్నట్లు పేర్కొంది. దీనికోసం ఇప్పటికే ఇరు దేశాల అధికారులు ఆప్షన్లు వెతుకుతున్నట్లు తెలిపింది. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఇరాన్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ధరలు పెరిగిపోవడం, కరెన్సీ విలువ పడిపోవడంతో అనేకమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు తెలుపుతున్నారు. గతంలో కూడా ఇలాంటి నిరసనలు జరగ్గా.. ఇరాన్ అధికారులు వాటిని అణచివేశారు. ఈ తాజా ఆందోళనలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించింది. మరోవైపు.. వెనిజులాపై సైనిక ఆపరేషన్ చేసి.. ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన సంగతి తెలిసిందే. మదురోపై అధ్యక్షుడు ట్రంప్ తీసుకొన్న చర్యలు ఇరాన్ నిరసనకారుల్లో ధైర్యాన్ని



నింపిందని జెరూసలేం పేర్కొంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై బల ప్రయోగం చేస్తే తాము రంగంలోకి దిగుతామంటూ ట్రంప్ కూడా గతంలో ఇరాన్ అధికారులను హెచ్చరించారు. ఈ క్రమంలో అమెరికా జోక్యంపై వార్తలు రావడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**నెతన్యాహు హెచ్చరికలు**

ఇరాన్ తన బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలు పునరుద్ధరించడాన్ని తాము అనుమతించమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. తమపై దాడి జరిగితే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆ దేశంలో కొనసాగుతున్న ఆందోళనల గురించి కూడా నెతన్యాహు మాట్లాడారు. స్వేచ్ఛ, న్యాయం కోసం ఇరాన్ ప్రజలు చేస్తున్న పోరాటానికి తాము మద్దతిస్తున్నట్లు తెలిపారు.

**నిరసనల్లో 35 మంది మృతి**

ఇరాన్‌లో కొనసాగుతున్న నిరసనల్లో చెలరేగిన హింసలో దాదాపు 35 మంది ప్రాణాలు కోల్పోయారు. వారం రోజులకుపైగా కొనసాగుతున్న ఈ ఆందోళనల్లో 1,200 మందికిపైగా అరెస్టు చేశా రని మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీటి కారణంగా దాదాపు 250 మంది పోలీసు అధికారులు, మరికొందరు భద్రతాదళాల సభ్యులు గాయపడ్డారని పేర్కొంది.

7-1Pg6exHMNWJQE.qxd:7-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1



# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

## - ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం : మంత్రి అచ్చెన్నాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడ సమగ్ర జలవనరుల నిర్వాహణ, రైతు శిక్షణా కేంద్రంలోని ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మనీటి సాగులో ఆటోమేషన్‌ను మంత్రి ప్రారంభించారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ,"పర్ డ్రాప్ మోర్ క్రాప్" నుంచి"పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20-30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. పిఎంకెవైసి కింద హెక్టారుకు రూ.40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు మరియు ఎస్సీ/ఎస్టీ రైతులకు 55శాతం, ఇతర రైతులకు 45శాతం సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై"తిశిలీ.శి" ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం

**బొండపల్లి (విజయనగరంజిల్లా), జనవరి 6 ప్రభాతవార్త :** జిల్లాలోని రైస్ మిల్లర్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన బొండపల్లిలోని లక్ష్మీనారాయణ మోడరన్ రైస్ మిల్లును సందర్శించారు. అనంతరం మిల్లర్ల అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యాన్ని మర పట్టి ప్రభుత్వానికి అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యాయాన్ని ప్రదర్శిస్తున్నారని మిలర్లపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సీఎంఆర్ విషయంలో ఎందుకు వెనుకబడ్డారని నిలదీశారు. ఇప్పటికి కేవలం 17 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీల విషయంలో కూడా జిల్లాలోని మిల్లర్లకు వెసులుబాటు ఇచ్చామని, అయినప్పటికీ మిల్లింగ్ విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదని అన్నారు. రోజుకి 150 ఏసికేల చొప్పున మిల్లింగ్ చేయాలని, ఈ నెల 8వ తేదిలోగా 45,000 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని మిల్లర్లను మంత్రి ఆదేశించారు. గోదాములు, నిల్వ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని, ఎఫ్సిఐ అంశాన్ని కూడా పరిష్కరించామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యూ ఆర్ కోడ్ ప్రవేశపెట్టి దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి మనోహర్‌తో బాటు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, డిసిఎంఎస్ చైర్మెన్ గొంప కృష్ణ, జెసి సేధు మాధవన్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శివయ్యపండుగను భక్తులు మెచ్చేరీతిలో నిర్వహించాలి!



**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త :** వచ్చేనెల 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, శివయ్య పండగను భక్తులు మెచ్చెరీతిలో చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం మంత్రి ఆకస్మికంగా శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయాధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వచ్చేనెల ప్రారంభమయ్యే శివయ్య పండగ ఏర్పాట్లను గురించి అధికారులతో సమీక్షించారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఇఇ శ్రీనివాసుల ు రెడ్డితో చర్చించారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే ఎనలేని ప్రధాన్యత అని వివరించారు. ఈ పండగ రోజు లక్షలాది మంది భక్తులు శ్రీకాళహస్తిలోని ఆలయంలో వెలసిన స్వయం భువు వాయులింగేశ్వ రుని దర్శనానికి తరలి వస్తారని వివరించారు. గత ఏడాది ప్రణాళికా బద్ధంగా శివరాత్రి నిర్వహించారని రాష్ట్రంలో ప్రశంసలందుకున్నా రన్నారు. అలాగే ఈ ఏడాది కూడా అలాగే భక్తులు మెచ్చేరీతిలో చేపట్టాలన్నారు. వచ్చిన ప్రతిభక్తుడు సంతృప్తికరంగా తిరిగి వెళ్ళేటట్లు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. గత ఏడాది లక్ష మందికి పైగా దర్శించుకున్నారని ఈ ఏడాది ఇంకా అధికంగా వస్తారని అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు సుదర్శనం ఏర్పాటును గురించి మంత్రి ప్రత్యేకంగా అధికారులు,సిబ్బందితో చర్చించారు. ఇక్కడకు ఆ రోజు అతిధుల తాకిడి అధికంగా ఉంటుందని సామాన్యభక్తులకు, అతిదులకు వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆనంరామ్‌నారాయణరెడ్డి సూచించారు. ఎవ్వరూ దర్శనాలకు సంబంధించి అసంతృప్తి చెందకుండా చూడాలన్నారు. ఇక ఉచిత ప్రసాదాల పంపిణి, నిత్యాన్నదాన పథకంలో వచ్చిన వారికి ఎలాంటి లోటు లేకుండా భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. వివాదాలు, విమర్శలకు అవకాశం లేకండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనంరామన ారాయణ రెడ్డి సూచించారు. వచ్చిన భక్తులు త్వరగా బయటకు వెళ్ళేవిధంగా ఏర్పాట్లు ఉండాలని మంత్రి పదే పదే సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధర్శనానికి వచ్చిన మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి రాబోవు శివరాత్రికి ఆలయంలోపల దర్శనాలకు సంబంధించిన ఏర్పాట్లు క్యూలైన్లను పరిశీలించారు. స్వామి గర్భగుడి, అమ్మవారి గర్భాలయానికి వెళ్ళు దారులను పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి వివరంగా ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి మంత్రికి వివరించారు. మంత్రితో పాటు ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాధ్ తదితరులు పాల్గొన్నారు. దర్శనానంతరం వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

# రైతులలకు అండగా కూటమి ప్రభుత్వం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**వీరపునాయునిపల్లె జనవరి06, ప్రభాత వార్త :** వీరపునాయుని పల్లెలోని డిగ్రీ కళాశాల నందు ఉల్లి రైతుల నష్టపరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అయినటువంటి సవితమ్మ గారు హాజరయ్యారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గారు హాజరయ్యారు కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి గారు హాజరయ్యారు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతులు తీవ్రమైన నష్టం రావడంతో ప్రభుత్వము ఎకరాకు 20000 చొప్పున నష్టపరిహారాన్ని అందించిందని ఆయన తెలిపారు పక్కనే సర్వరాయ సాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ రైతులకు సాగు నీరు అందించేందుకు పంట కాలువల లేవని ఈ విషయమై ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే పంట కాలువలను త్రవ్వించి సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతులు పంట చేతికొచ్చే సమయానికి సరైన ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవడం తన దృష్టికి వచ్చిన వెంటనే ఇన్చార్జి మంత్రి మరియు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి కర్నూలు రైతులకే కాదు కడప రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని తెలపడంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నష్టపరిహారం పంపిణీ చేశారని ఆయన తెలిపారు అదేవిధంగా గత ఐదు సంవత్సరాలలో అభివృదిచేసి చూపించామని ఆయన తెలిపారు త్వరలోనే సర్వరాయ సాగర్ నుంచి సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు జిల్లాలో ఉల్లి రైతులకు నష్టపరిహారాన్ని అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గారు మాట్లాడుతూ ఉల్లి రైతులకు సరైన ధర లేక తీవ్రంగా నష్టపోయారని తన దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకువెళ్లి జిల్లా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా రైతులు కూడా పంట పండించడం మేకాదు దానిని సరైన మార్కెట్ ధరకు అమ్ముకునే విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు అదే విధంగా మార్కెట్లో ఏ పంట కైతే గిట్టుబాటు ధర ఉంటుందో అలాంటి వైసిపి హయాంలో రాష్ట్రంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఎవరి ప్రమేయమున్నా జగన్‌తో సహా వదిలిపెట్టబోమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి మంత్రిసవిత,

# అపూర్వ అనుభూతికి నిలయం

## - విజయవాడ పుస్తక ప్రదర్శన

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:**"ఒంటరి తనాన్ని అధిగమింపచేసే అక్షర వైద్యణీ పుస్తకం,ఆమె తోడుంటే బతుకు బాట నల్లేరుపై బండినడకే(ఘ.వి.కు)" అన్న అపూర్వ అనభూతిని కలిగిస్తోంది విజయవాడ పుస్తక మహోత్సవనం. అనుదినం ఎందరో విజయవాడ బుక్‌పేర్‌ను సందర్శించి నచ్చిన పుస్తకాన్ని కొనుగోలు చేసి కొత్త అనుభూతిని పొందుతున్నారు. వేలాదిగా వస్తున్న పుస్తక ప్రియులతో ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానానికి కొత్త కళ వచ్చింది. గ్రంథాలయ శాఖతోపాటు ఈగల్ బృందం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. విజయవాడ 36వ పుస్తక మహోత్సవానికి భారీగా తరలివస్తున్న పుస్తక ప్రియులు, స్టాళ్లను పరిశీలించి, అభిరుచులకు తగ్గట్లు కొత్త పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. 240కి పైగా స్టాళ్లలో లక్షలాది పుస్తకాలు అందుబాటులో ఉంచారు. నవలలు, జీవిత చరిత్రలు, కథలు, ఆధ్యాత్మిక గ్రంథాలు, విప్లవ సాహిత్య పుస్తకాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. స్థానికులే కాకుండా పక్క జిల్లాల ప్రజలూ తరలివస్తున్నారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు అకడమిక్ పుస్తకాలు కొనుగోలు చేస్తున్నారు. యువత రోజులో కొద్దిసేపు పుస్తకాన్ని చదవడానికి కేటాయించాలని పాఠకులు సూచిస్తున్నారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, వడ్లమూడి విమలాదేవి, ప్రతిభా వేదికకు ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లను ఈ ఏడాది పెట్టారు. ఈ నెల 12వ తేదీ వరకూ బుక్ ఫెయిర్ కొనసాగుతుంది. ఈనెల 12వ తేదీ వరకు జరగనున్న ఈ పుస్తక మహోత్సవంలో మొత్తం 314 స్టాళ్లను ఏర్పాటు చేశారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుంది.

# శివయ్య సేవలో మారిషస్ ప్రధాని దంపతులు



మారిషస్ ప్రధానికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించిన ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంలో స్వయంభువుగా వవెలసిన వాయులింగేశ్వరుని సేవలో మంగళవారం మారిషస్ ప్రధాని ధరంబీర్ గోకుల్ దంపతులు పూజలు జరిపించుకున్నారు. వారి రాక సందర్భంగా మూడు రోజుల నుంచి ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్, ఎస్‌పి సుబ్బరాయుడు వారి వారి సిబ్బందితో ఏర్పాట్లును సమీక్షించారు. మంగళవారం ఉదయం వస్తారని హంగామా చేసారు. కానీ ఆయన పర్యటనలో కొంత మార్పు జరిగింది. వారు సాయంత్రం వచ్చారు. వారి పర్యటన సందర్భంగా సాధారణ భక్తులకు ఎ లాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పర్యవేక్షించారు. సాయంత్రం వారు రాగా స్వామి అమ్మవార్ల అంతరాలయ ధర్శనం ఏర్పాటు చేసారు. కొంత సేపు భక్తుల దర్శనాలకుబ్రేక్ కల్పించారు. పోలీసులు సన్నిధి వీధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా బందోబస్తును స్థానిక డిఐయస్‌పి నరసింహామూర్తి, సిఐ ప్రకాష్‌కుమార్ వారి సిబ్బంది పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మారిషస్ ప్రధాని దంపతులకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లును ఇఓ బాపిరెడ్డి పర్యవేక్షించగా స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, రాఘవయ్య, గోపినాధ్, ఐతా మురళి తదితరులున్నారు.

# మానవ అక్రమ రవాణా బారిన గర్ల్ చైల్డ్స్ పడకూడదన్నదే లక్ష్యం

## - మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి

**విజయవాడ,జనవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** సమస్యలు ఉద్భవించిన తరువాత వాటికి పరిష్కారాలు వెతకడం కంటే, అవి తలెత్తకముందే కట్టుదిట్టమైన నివారణ చర్యలను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తే అనుకూల ఫలితాలు ఉంటాయని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలిపారు. స్థానిక బందరు రోడ్డు బెంజ్ సర్కిల్ సమీపంలోని జెడ్ సూట్స్ హోటల్ లో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో బాలికల సంరక్షణ. మానవ అక్రమ రవాణా నిరోధం పై శిక్షకులకు శిక్షణ అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏ. సూర్య కుమారి హాజరై మాట్లాడుతూ.. బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం మహిళలు, గర్ల్ చైల్డ్స్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పథకాల సమన్వయానికి ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. యువకుల కోసం"యువ్త, బాలికల కోసం"సఖి గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది పిల్లలను గ్రూపులుగా చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, బడి బయట పిల్లలతో సహా 100 శాతం కవరేజ్ సాధించడమే లక్ష్యమని చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ, వారి గౌరవాన్ని మానవ అక్రమ రవాణా దోచుకుంటుందన్నారు. కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లల భద్రతకు టోల్ ఫ్రీ నంబర్ 112, వన్‌స్టాప్ సెంటర్స్ ద్వారా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, ముందస్తు నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, బాలల భద్రత, మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులకు కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలియజేశారు.

# రైల్వే వన్ యాప్ ద్వారా అన్ రిజర్వు టికెట్ కొనుగోలుపై 3 శాతం డిస్కౌంట్

**విజయవాడ.జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వే వన్ యాప్ ద్వారా అన్ రిజర్వు టికెట్ కొనుగోలుపై 3 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజాసంబంధాల అధికారి ఎ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదుపాయం ఈ నెల 14 నుంచి జులై 14 వరకు అమల్లో ఉంటుందన్నారు. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ప్లే స్టోర్, ఐఒఎస్ యాప్ స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉందని తెలిపారు. ఇది అన్ రిజర్వు టికెట్లతోపాటు రైల్వే ప్లాట్ ఫామ్ టికెట్లు రిజర్వు టికెట్లు, లైవ్ ట్రైన్ ట్రాకింగ్, ఫిర్యాదుల పరిష్కారంతోపాటు ఇక్యాటరింగ్ వంటి అన్ని సేవలనూ ఈ యాప్ అనుసంధానిస్తుందన్నారు. ఈ యాప్ నగదు రహిత లావాదేవీలను అనుమతిస్తుందని, ప్రయాణికులు ఆర్ వాలెట్, పేటిఎం, ఫోన్‌పే, గూగూల్‌పే, యుపిఐలు లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ మార్గాల ద్వారా చెల్లింపులు చేయొచ్చన్నారు.

# ప్రతి అడుగు రైతు సంతోషం కోసమే

## మంత్రి నాదెండ్ల మనోహార్

**బొండపల్లి (విజయనగరం జిల్లా) జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో సుమారు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రైతుకు ఎటువంటి కష్టం రాకుండా వెన్నంటే ఉండి ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి అడుగు రైతు సంతోషం కోసం, సంక్షేమం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఆయన బొండపల్లి మండలం రాచకిండాం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నేరుగా రైతుల కల్లాల వద్దకు వెళ్ళి వారితో మమేకమయ్యారు. క్షేత్ర స్థాయిలో ధాన్యం నిల్వలను, నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన, కొనుగోలు ప్రక్రియపై రైతులతో సుదీర్ఘంగా చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన రైతుల సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అన్నదాతల వెన్నంటే ఉంటుందని, వారికి ఎటువంటి కష్టం రానివ్వదని స్పష్టం చేశారు. గతంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తోందని వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆయన ప్రకటించారు. ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు. ఈ నెల 10వ తేదీలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేసి, గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు.

# తెలుగును కోడింగ్ చేసి విశ్వవ్యాప్తం చేయాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ.జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష పరిరక్షణ, అన్ని స్థాయిల్లో అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ప్రపంచ తెలుగు మహాసభ ముగింపు సందర్భంగా జరిగిన సభలో గత రాత్రి బాగాపొద్దుపోయిన తరువాత ఆయన మాట్లాడుతూ తెలుగును విశ్వవ్యాప్తం చేయాలన్నారు. ప్రపంచమంతా తెలుగు భాషపై ఆసక్తి పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతికంగా తెలుగు భాషకు కూడా కోడింగ్ ఉండాలన్నారు. ఇతర భాషలకు కోడింగ్ ఉంటే అన్ని భాషల వారు తెలుగును నేర్చుకుంటారని తెలిపారు. తెలుగును అన్ని భాషల్లోకి కోడింగ్ వచ్చేలా సాఫ్ట్‌వేర్ రూపొందించాలన్నారు. ప్రభుత్వం తెలుగు భాష అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటనలో సర్కార్ విఫలం



**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** జాబ్ క్యాలెండర్ ప్రకటించడంలో ఏపీలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యువతను దగా చేసిన ఖిదగా క్యాలెండర్‌ఖి, హామీని అపహాస్యం చేసిన ఖిజోక్ క్యాలెండర్‌ఖి అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు. ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, "గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదన్నారు.

# పాడి రైతులకు మద్దతు ధర

## పాలకోవాతో వ్యాపారాభివృద్ధి

## ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని కో ఆపరేటివ్ పాలసరఫరా సంఘంలో సభ్యులుగా ఉన్న పాడి రైతులకు మద్దతు ధరను ప్రకటించారు. ఇది చారిత్రాత్మకం అని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శివాని కళ్యాణమండపంలో చైర్మెన్ మునగాల మధుసూధననాయుడు అధ్యక్షతన జరిగిన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు కోటి రూపాయలకుపైగా పాడి రైతులకు డివెండెండ్లు ఇచ్చామని తెలిపారు. కాగా తిరుమలలో బ్రాంచి ఏర్పాటు చేసి పాడిపరిశ్రమను ఇంకా విస్తృత పరచాలనే ప్రతిపాదన ఉందన్నారు. గతంలో రోజుకు 9వేల లీటర్లు వచ్చేదని ప్రస్తుతం మంచుకాలం కాబట్టి కేవలం ఐదువేల లీటర్లు మాత్రమే వస్తుందన్నారు. దాంతో పట్టణంలో పూర్తి స్థాయిలో వినియోగదారులకు ఇవ్వలేకపోయామని వివరణ ఇచ్చారు.

# విద్యార్థులకు విద్యతో పాటు విలువలు ముఖ్యం

## - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జనవరి 6 ప్రభాతవార్త** ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు విద్యతో పాటు విలువలు కూడా నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, కడ పిఏసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పైపాళ్యం ప్రభుత్వ పాఠశాలలో ప్రముఖ సామాజికవేత్త లెనిన్ అధ్వర్యంలో విలువల బడి కార్యక్రమంను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా డా॥ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యావేత్త అయిన లెనిన్ సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో సిఎం సూచనల మేరకు విద్యార్థుల కోసం విలువల బడి శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మానసిక ఒత్తిడి లేకుండా సులభమైన రీతిలో రోజుకు గంటపాటు పాఠశాలలో విలువలు, చదువు, సంస్కారం వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్యం నుంచే విద్యార్థులు మంచి జీవితానికి బంగారుబాట వేసేందుకు ఈ విలువల బడి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లలుబడికి వెళ్లి వస్తే చాలని భావించక వారు చదువుతున్న తీరుపై ఎప్పటికప్పుడు చొరవ చూపాలని సూచించారు. సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, మాజీ సర్పంచులు సికె మణి, వల్లెప్ప, కడ సభ్యుడు రామచంద్ర, యువనేత సికె విజయ్, కనీసవేతనాల సలహామండలి సభ్యుడు శరవణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, నేతలు విభూషణ్, కనకరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం ఏపీఎస్ సీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రోజూ నడిచే రెగ్యులర్ సర్వీసులకు అదనంగా 8 వేల 432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఏపీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. ఈసారి స్త్రీశక్తి పథకం దృష్ట్యా రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక బస్సుల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది. 71 శాతం బస్సులను రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక సర్వీసులుగా నడపాలని నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, పట్టణాల మధ్య రద్దీ గణనీయంగా పెరిగిన దృష్ట్యా వీటి మధ్య 6 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు 2 వేల 432 ప్రత్యేక బస్సులుగా నడిపేందుకు కేటాయించింది. పండగ ముందు రోజుల్లో మొత్తం 3857 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వీటిలో హైదరాబాద్ కు 240, బెంగళూరు 102, చెన్నైకు 15 బస్సులు ఏర్పాటు చేయగా, రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు 3500 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. పండుగ తిరుగు ప్రయాణానికి మొత్తం 4 వేల 575 బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ కు 1800, బెంగళూరు 200, చెన్నై 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా వీటిలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య నడిపేందుకు 2500 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ బస్సుల్లోని చార్జీనే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. దూర ప్రాంతాలకు నడిచే ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు ఆర్టీసీ తెలిపింది. కడప నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. సంక్రాంతికి కడప జిల్లా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి 40, బెంగళూరు నుంచి 40 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి 30, చెన్నై నుంచి 10 ప్రత్యేక బస్సులు కేటాయించారు. ఈ నెల 9 నుంచి 13 వరకు నడవనున్న బస్సుల్లో సాధారణ ఛార్జీలు వసూలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.


# అవకాయ్ విజయవంతం చేసేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్



అధికారుల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

**విజయవాడ (గన్నవరం), జనవరి 6, ప్రభాతవార్త :** ఈనెల 8వతేదీ నుండి 10వతేదీ వరకు మూడురోజులపాటు విజయవాడలో జరుగనున్న ఆవకాయ్ ఉత్సవాలను జయప్రదం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ సూచించారు. ఆవకాయ్, సినిమా, సంస్కృతి, సాహిత్యాల ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం మంగళవారం నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవాలు నిర్వహణలో అనుభవం ఉన్న టీమ్‌వర్క్స్ సంస్థ భాగస్వామ్యంతో ప్రభుత్వం ఈఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈఉత్సవాల్లో పున్నమీఘాట్, భవానీ ద్వీపంలో సినిమా, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు 20 సెక్టార్లుగా విభజించి ఒక్కో సెక్టార్‌కు జిల్లా అధికారితోపాటు, రెవెన్యూ, పోలీస్, వియంసి కి చెందిన అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పౌరసరఫరాలు, ఆలసత్వానికి తావు ఇవ్వకుండా నిబద్ధతతో విధులు నిర్వహించాలని కోరారు. ఎటువంటి ప్రమాదం ఎదురైనా వెంటనే స్పందించేలా ఎస్‌డిఆర్ఎఫ్ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వేదిక వద్ద స్పాట్ రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యం కల్పించటంతోపాటు పర్యాటకుల భద్రత విషయంలో రాజీపడే ప్రశ్నేలేదన్నారు. కార్యక్రమాల విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ నగరంలో భవానీదీక్షల విరమణ, దసరా ఉత్సవాలను అధునాతన సాంకేతిక సహాయంతో విజయవంతం చేసామని, ఈఉత్సవాలను సైతం దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పర్యాటకుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం సిసికెమెరాలు, డ్రోన్లు వినియోగిస్తూ కమాండ్ క ంట్రోల్ రూం నుండి నిరంతరాయంగా పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఏపిటిఏ డిప్యూటీ సీఈఓ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ భవానీ ద్వీపంలో ఉత్సవాల నిర్వహణ కోసం తొమ్మిదిబోట్లు, నాలుగు జెట్టీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జేసి ఎస్.ఇలక్కియా, టీమ్‌వర్క్స్ సంస్థ ప్రతినిధి సయ్యద్ షామ్స్, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, జిల్లా టూరిజం అధికారి ఏ.శిల్ప, ఏడిసి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎస్ కళాశాలలో ఐటిఐ కోర్సు ఏర్పాటుకు.. కోటి విరాళం ప్రకటించిన పారిశ్రామికవేత్త వెనిగళ్ల సురేష్



పారిశ్రామికవేత్త వెనిగళ్ల సురేష్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంఎల్ఏ, ఎస్‌జిఎస్‌కళాశాల అధ్యక్షుడు సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 6, ప్రభాతవార్త :** ఎస్‌జిఎస్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీమతి గెంటేల కస్తూరమ్మ కళాశాలలో ఐటిఐ కోర్సు ప్రవేశపెట్టేందుకు అవసరమైన వాటి నిమిత్తం ప్రముఖ పారిశ్రామికవేత్త, పారామౌంట్ పరిశ్రమ అధినేత వెనిగళ్ళ సురేష్ శనివారం కోటి రూపాయల విరాళం ప్రకటించారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్ఏ, ఎస్‌జిఎస్‌విద్యా శాల అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సురేష్‌ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. సురేష్ ధాతృత్వం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఈ విరాళాన్ని ఐటిఐ కాలేజీ శిక్షణ యంత్రాల కోసం వినియోగిస్తామని ఆయన అన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో మహాప్రస్థాన కార్యక్రమాల నిమిత్తం నాలుగు వాహనాలు ఏర్పాటుచేసి వాటి నిర్వహణ, సిబ్బందిని అందుబాటులో ఉంచి నెలకు నాలుగు లక్షలకు పైగా వితరణతో వ్యయం చేస్తూ శ్మశానవాటికలకు పార్థివ దేహాలను ఉచితంగా తరలించే మహోన్నత సేవలను ఇప్పటికే సురేష్ అందిస్తున్నారంటూ ఉదయ భానుతో పాటు కళాశాల ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది గెంటేల అశోకవర్ధన్, సంయుక్త కార్యదర్శి గెంటేల రాజానారాయణరావు శ్లాఘించారు. కార్యక్రమం లో కళాశాల కమిటీ సభ్యులు కూడా పాల్గొని సురేష్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## గోపయ్య సమేత తిరుపతమ్మ, సహదేవతల విగ్రహాలకు ఘన స్వాగతం



పూల రథాలపై జగ్గయ్యపేటకు చేరుకున్న శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ వారు, సహదేవతల విగ్రహాలు

**జగ్గయ్యపేట, జనవరి 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతి గడించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ వారి దేవస్థానం నుండి అమ్మవారు సహదేవతల కొయ్య విగ్రహాలు అంగరంగ వైభవంగా పూల రథాలపై మంగళవారం జగ్గయ్యపేటకు చేరుకున్నాయి. మొత్తం 11 దేవతల విగ్రహాలు ప్రతి రెండేండ్లకు ఒకసారి రంగులు తీర్చిదిద్దుకునేందుకు ఊరేగింపుగా జగ్గయ్యపేట శ్రీరామ మందిరం వద్దకు చేరుకుని నెల రోజులపాటు ఇక్కడ కొలువుతీరి అనంతరం తిరిగి పెనుగంచిప్రోలు గ్రామానికి వైభవంగా తరలిపోవు వేడుకలు చాలా దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో సోమవారం బయలు దేరిన అమ్మవారి, సహదేవతల విగ్రహాలు 18 కిలోమీటర్ల దూరంలోని జగ్గయ్యపేటకు చేరుకునేందుకు ఒక రోజు సమయం పట్టింది. దారి పొడవునా భక్తులు రథాలకు ఎదురేగి దేవతల విగ్రహాలను దర్శించుకుంటూ జేజే ధ్వానాలతో అమ్మవార్లకు స్వాగతం పలుకుతుండటంతో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. దారిపొడవున కీర్తనలు, కోలాటాలు, డప్పులు, కళాకారుల అమ్మవారి ఆహార్య ప్రదర్శనలు ఎంతగానో అలరిస్తూ రథాలు ముందుకు సాగాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, కమిటీ సభ్యులు, దేవస్థాన అధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ తదితర ప్రముఖులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. విగ్రహాలు రంగుల మహోత్సవ వేదిక వద్దకు చేరుకున్న తర్వాత ఎంఎల్ఏ రాజగోపాల్, ద్వారా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీ, ఉత్సవ కమిటీ సభ్యులు కాకులపాటి విజయలక్ష్మి వ్రత్సమోహన్, ఆకుల బాజీ,రామకృష్ణ, ఉమ,జి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సునీత కమిటీ చైర్మన్ రమేష్‌ను సత్కరించారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. గత జగన్మోహనరెడ్డి పరిపాలనలో ఐదేండ్లపాటు ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొన్నారన్నారు. ప్రధానంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి గందరగోళ పరిస్థితులను ఎదుర్కొందన్నారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగానున్న పరిస్థితిలో జగన్‌మోహనరెడ్డి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి ఐదేండ్లలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శించారు.

# కూటమిది అరాచక పాలన

### - మాజీ మంత్రి ఆర్‌కె రోజా - నెల్లూరు సెంట్రల్ జైలులో పిన్నెల్లిని పరామర్శ



**నెల్లూరు క్రైమ్, జనవరి 6, ప్రభాతవార్త :** కూటమి పాలన అంతా అరాచక పాలనగా సాగుతోందని మాజీ మంత్రి, వైసిపి నేత ఆర్‌కె రోజా విమర్శించారు. నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ములాఖత్ మంగళవారం ద్వారా ఆమె కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి వ్యక్తులు వాళ్ళలో వాళ్ళు చంపుకున్నారని స్వయంగా ఎస్పీ చెప్పారని గుర్తు చేశారు. నేడు అక్రమ కేసులో పిన్నెల్లిని, ఆయన సోదరుడిని జైలు పాలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వారిపై కేసులు, వేధింపులకు పాల్పడలేదని పేర్కొన్నారు. గుర్తుంచుకోండి తిరిగి మా ప్రభుత్వం వచ్చాక అన్నీ తిరిగి ఇస్తాము అంటూ టిడిపి నేతలను హెచ్చరించారు. అధికారులు నేతలకు, లోకేష్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పించారు. నేడు రాష్ట్రంలో టిడిపి గంజాయి, మహిళలపై దాడి, హత్యా రాజకీయాలు చేస్తోందని, నష్టాని వారిపై తప్పుడు కేసులు మోపడం సర్వసాధారణమైపోయిందని ఆరోపించారు. సంపద అంటూ అప్పులు చేసుకుంటూ పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికే రూ. 3 లక్షల కోట్ల అప్పులు చేశారని, కానీ అభివృద్ధి సంక్షేమాలు శూన్యమన్నారు. తాజాగా రాయలసీమ ప్రాంత వాసులకు వెన్నుపోటు పొడిచాడన్నారు. రాయలసీమ కరువు పరిష్కారం ఆయిన లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆపివేయించానని స్వయంగా రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఆమె గుర్తు చేశారు. హైదరాబాదులో చంద్రబాబు ఆస్తుల కాపాడుకోవడం కోసం ఈ ఘోరానికి ఒడిగట్టాడని, రాయలసీమకు అన్యాయం జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా వున్నారని ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ విషయంలో క్రెడిట్ చోరికి దిగారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు రాయి వేయడం మాత్రమే చంద్రబాబుకు తెలుసని, స్వయంగా బిబిళ కంపెని తెలిపింది జగన్ హయాంలో నిర్మాణం జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 2019లో కుప్పంలో ఎయిర్ పోర్ట్‌కు చంద్రబాబు వేసిన రాయిని చూడాలని ఎద్దేవా చేశారు. చంద్రబాబు లాంటి అబద్ధపు హామీలు ఇచ్చే వారిని జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కుటుంబానికి వైసిపి అండగా వుంటుందని రోజా స్పష్టం చేశారు. ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే అన్నబత్తుని శివకుమార్, పిన్నెల్లిని కలిసిన వారిలో ఉన్నారు.

## కువైట్‌లో తన తల్లిని వేధిస్తున్నారంటూ కానిస్టేబుల్ ఆవేదన

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** కువైట్‌లో కష్టాల్లో చిక్కుకున్న తన తల్లిని కాపాడాలంటూ ఓ యువకుడు సోషల్ మీడియా వేదికగా చేసిన విజ్ఞప్తిపై ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించారు. బాధితురాలికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు. ప్రస్తుతం కానిస్టేబుల్ శిక్షణలో ఉన్న సాయి అనే యువకుడు, మంత్రి లోకేశ్‌ను ఉద్దేశించి ఒక పోస్ట్ పెట్టారు. "సార్, మా అమ్మ కువైట్‌లో ఉంది. అక్కడ ఆమెను తీవ్రంగా హింసిస్తున్నారు. నాకు అమ్మ తప్ప ఎవరూ లేరు. దయచేసి మా అమ్మను కాపాడండి. ఆమె పేరు లత" అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఈ పోస్టుపై చలించిన మంత్రి నారా లోకేశ్ వెంటనే బదులిచ్చారు. "మీ అమ్మగారి పరిస్థితి గురించి తెలిసి ఆందోళన చెందాను. మా బృందం ఇప్పటికే వివరాలు సేకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తోంది. ధైర్యంగా ఉండండి. ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు వెళుతున్నాం" అని లోకేశ్ తన స్పందనలో పేర్కొన్నారు. నారా లోకేశ్ నుంచి సత్వర భరోసా లభించడంతో, కువైట్‌లోని మహిళకు సాధ్యమైనంత వేగంగా సహాయం అందుతుందని భావిస్తున్నారు.

## గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో ఘరానా మోసం

### - ముగ్గురు నిందితుల అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, జనవరి 6 ప్రభాతవార్త:** గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను నెల్లూరు దర్గామిట్ట పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. దర్గామిట్ట సిఐ కళ్యాణ్ రాజు సమాచారం మేరకు నెల్లూరుకు చెందిన గొర్రె విజయ్ కుమార్, అన్నెపోగు మహేంద్ర కుమార్, సంక్రాంతి కళ్యాణ్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి నగరంలోని మాగుంట లేఅవుట్ ప్రాంతంలో విహాన్ గ్రామీణ ఫుడ్స్ అండ్ బేవరేజెస్ అనే సంస్థను ఆరు నెలల కిందట స్థాపించారు. పచ్చళ్లు, పొడులు, పులి రకాల చిరు తిండి వ్యాపారం నిర్వహిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన ఆహార వంటకాలను సరఫరా చేస్తామంటూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో సుమారు 400కు పైగా ఫ్రాంచైజీలు ఏర్పాటుకు ఆహ్వానించగా పలువురు ఆసక్తి చూపారు. వారి వద్ద నుండి ఒక్కో ఫ్రాంచైజీ ఏర్పాటుకు రూ. 3 నుండి 4 లక్షల వరకు నగదు తీసుకుని అనుమతి ఇచ్చారు. వారందరికీ వీరే పలు ఆహార పదార్థాలను సరఫరా చేస్తూ వచ్చారు. ఒక నెలపాటు సక్రమంగా జరిగిన సరఫరా తర్వాత సక్రమంగా డేయలేకపోయారు. ఫ్రాంచైజీలకు నగదు తిరిగి ఇవ్వకపోగా, సకాలంలో సరుకు సరఫరా చేయలేక పోతుండడంతో వారి నుండి ఒత్తిడి ఎక్కువైంది. కొద్దిరోజుల పాటు వారికి ఏదో ఒకటి చెబుతూ కాలం వెళ్లదీశారు. చివరకు పలువురు నష్టపోయిన ఫ్రాంచైజీలు ఫిర్యాదు మేరకు రెండు రోజుల కిందట కేసు నమోదు చేసుకున్న దర్గామిట్ట పోలీసులు మంగళవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టు అనుమతితో రిమాండ్‌కు తరలించారు. సుమారు రూ. 40లక్షల వరకు వీరు మోసం చేసినట్లు పోలీసుల ఫిర్యాదు ద్వారా తెలుస్తున్నప్పటికీ అసలు మొత్తం రూ.కోట్లలో ఉంటుందని తెలుస్తోంది.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి: కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ

**సచివాలయం,జనవరి 6,ప్రభాతవార్త :** దోమలు పుట్టకుండా (యాంటీ లార్వా ఆపరేషన్),కుట్టకుండా (యాంటీ అడల్ట్) చర్యలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ సూచించారు.ఈ విధానాన్ని పకడ్బందీగా ప్రత్యేకశ్రద్ధతో నిర్వహిస్తే కీటక జనిత వ్యాధులను నియంత్రించేందుకు సాధ్యమవుతుందని వెల్లడించారు. అంటువ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు,సలహాలు,సూచనల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జాతీయస్థాయి నిపుణులతో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం వర్చువల్ విధానంలో మంగళవారం సాయంత్రం జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలో కుక్క కాటువల్ల జరిగిన మరణాలపై అధ్యయనం చేయాలని సూచించారు.పాలం పనులు ముగించుకుని వచ్చినవారు వెంటనే జలుబుతో సంప్రదించాలని సూచించారు.చిన్నారులు కుష్టువ్యాధుల బారిన పడకుండా వారికి వాక్సిన్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. పాండు పడదానికి దారితీస్తున్న కారణాలపై పరిశీలన చేయాలన్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు,అగ్రికల్చర్,మున్సిపల్ పంచాయతీ రాజ్ శాఖాధికారులను ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లో భాగస్వాములను చేయాలని ఓపెన్ డ్రైనేజీ లను ప్రతిరోజు శుభ్రం చేయాలి. --తురకపాలెం జూనోటిక్ పరీక్షల రిపోర్టులు నెగిటివ్ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ముఖ్య అధికారి మాట్లాడుతూ టాస్కఫోర్స్‌లో ఆరు జూనోటిక్ వ్యాధికి సంబంధించి సిరో మానిటరింగ్,సిరో సర్వైలెన్స్ చేస్తున్నామన్నారు.ఇప్పటికే 2,061నమూనాలను పరీక్షించామని తెలిపారు.తురకపాలెంలో జూనోటిక్ పరీక్షలు చేయగా నెగిటివ్ వచ్చాయన్నారు.మున్సిపల్ శాఖాధికారి మాట్లాడుతూ ఇప్పటివరకు 7లక్షల వీధి కుక్కలకు ర్యాబిస్ వ్యాక్సిన్ వేశామన్నారు.39కుటుంబ నియంత్రణ కేంద్రాలను నడుపుతున్నామన్నారు. --ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి : వీరపాండియన్ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ మాట్లాడుతూ తొలి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో చర్చించిన మేరకు 4వారాల్లో చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి,అదనపు సంయుక్త సంచాలకులు,వైద్యులు సుబ్బాయమ్మ,కృష్ణవేణి,మల్లీశ్వరి,ఇతర అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన వక్తలు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటును ఆహ్వానించారు.

## వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం.!

### ఏపి ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



**చంద్రగిరి, జనవరి 6 ప్రభాతవార్త:** వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే తమ లక్ష్యమని ఏపి ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత ఇలాకా కందులవారిపల్లి పంచాయతీ, కందులవారిపల్లి, నారావారిపల్లిలో మంగళవారం జరిగిన కరెంట్పోళ్ళ జనబాట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి రెండు గ్రామాలలో విద్యుత్ సరఫరా, విద్యుత్ లైన్లు, రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్, సోలార్ విద్యుత్ వినియోగం, విద్యుత్ బిల్లుల అంశాలను పరిశీలించిన ఆయన గ్రామస్తుల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా నారావారిపల్లిలో ఏపి ఎస్పీడిసిఎల్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన ఆయన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ లోటుపాట్ల సమస్యను పరిష్కరించుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 24/7 నాణ్యమైన విద్యుతను సరఫరా చేయడం, వినియోగదారులకు అందుబాటులో ఉండటం తమ బాధ్యత అన్నారు. ఈ క్రమంలో 11 కెవి, ఎల్‌టి, ట్రైఫేజ్ లైన్లు ఉన్న వాటిని వ్యవసాయ విద్యుత్ లైన్లను, ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మలను పరిశీలించిన ఆయన అన్నింటిని వెంటనే సరిచేయాలని, దిమ్మెల ఎత్తు పెంచి, రెండవ వైపుకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్పీడిసిఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్, ఎస్ఈ చంద్రశేఖర్ రావు, ఈఈ చిన్న రెడ్డెప్ప, ఏడీఈ శేషాద్రి రెడ్డి, ఏఈలు నాగరాజు, వెంకటరమణ, గ్రామస్తులు వడ్లాలి నాయుడు, కేశవులునాయుడు, రాజేశ్వర్‌మ్మ, గిరి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో వైభవంగా సంకటహర గణపతివ్రతం

**కాణిపాకం, జనవరి 6 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో మంగళవారం సంకటహర గణపతివ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహిస్తుంటారు. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో మంగళవారం ఉదయం సాయంత్రం చతుర్థి వ్రతంను ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు దఫాలుగా అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం ప్రధాన ఆలయం నుండి అలంకరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ స్థానిక ఆస్థాన మండపంకు తీసుకువచ్చి పుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ వేదపండితులు సంకష్ట చతుర్థి వ్రతం మహాత్యాన్ని గురించి వివరించారు.ఈవ్రతంను ఆచరించడం వల్ల భక్తులకు ఈతిబాధలు, కష్టాలు తొలగి అనుకున్న కోరికలు నెరవేరి అంతా శుభం కలుగుతుందని పురాణాలు స్పష్టం చేస్తున్నాయని వేదపండితులు పేర్కొన్నారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరపున తీర్థప్రసాదములను అందజేశారు. పవిత్రమైన సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆస్థాన మండపం కిక్కిరిసింది. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఆలయ అర్చకులు వేదపండితులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాలాజి నాయుడు,రవి,అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నదీ జలాల వివాదాలు కోర్టుల్లో తేలే అంశాలు కావు : సిపిఐ నారాయణ

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,టీజీ రాష్ట్రాల నడుమ నీటి వివాదాలు పరిష్కారం న్యాయస్థానానికి వెలుపల పెద్దమనుషుల నడుమ జరగాలని సీపీఐ జాతీయ క్రమశిక్షణ సంఘం నేత డాక్టర్ కె.నారాయణ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమాల ఖాతాల ముఖంగా వీడియో వాయిస్ విడుదల చేశారు.రాజకీయంగా పైచేయి కోసం ఇరు రాష్ట్రాల సీఎంలు బహిరంగ ప్రకటనలకు దిగుతుండడని సూచించారు.చంద్రబాబు,రేవంత్‌రెడ్డి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. నాలుగు గోడల మధ్య కూర్చొని చర్చల ద్వారా పరిష్కారం కోసం నిర్ణయం తీసుకోవాలని సూచన చేసారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల వివాదం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ ఈ విధంగా స్పందించారు. నదీ జలాల వివాదాలు కోర్టుల్లో తేలే అంశాలు కావని అన్నారు. ఈ అంశంలో రాజకీయంగా పైచేయి కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిరంగ ప్రకటనలకు దిగుతుండటం సరికాదని సూచించారు. పరస్పర సమన్వయంతో, నాలుగు గోడల మధ్య కూర్చొని స్నేహం ద్వారా పరిష్కారం కోసం నిర్ణయం తీసుకోవాలన్నారు. అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకుని, ఒక స్పష్టమైన స్వరూపంతో తెలుగు రాష్ట్రాల ప్రజలు భాగసపడేలా నిర్ణయం తీసుకోవాలని ఇరు రాష్ట్రాల మధ్య పరిష్కరించుకోదగిన సమస్యలు అధికమన్నారు.వీటిని సున్నితం చేయవచ్చన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతి, సౌకర్యాల కల్పన

### -సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతి, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. తాడేపల్లి ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. సమావేశంలో గురుకుల పాఠశాలలు విద్యార్థులకు మెరుగైన వసతి, సౌకర్యాల కల్పనపై చర్చ జరిగింది. రాష్ట్రంలో 15 డిగ్రీ కళాశాలల ఏర్పాటు, అన్ని గురుకులాల్లో విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ కోర్సు, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు, ఐఐటీ, నీట్ ఎక్సలెన్స్ సెంటర్లలో విద్యార్థులకు వాషింగ్ మెషిన్ సౌకర్యం తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. గురుకుల పాఠశాలల్లో పార్ట్ టైమ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రమాద బీమా కల్పన, ఖాళీగా ఉన్న కేర్ టేకర్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా భర్తీ చేయడం, నాన్ టిజిటి తెలుగు పండిట్లకు ఉద్యోగోన్నతులు తదితర అంశాలపై ఈ సమావేశంలో పాలకవర్గం చర్చించింది.

## కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాలో కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా జరిగితే కఠినంగా వ్యవహరించి కేసులు బనాయించాలని అధికారులను ఆదేశించారు.సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు ఎనిమల్స్ సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కోడిపందాల నిర్వహణ నిరోధానికి రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఎక్కడా కూడా కోడిపందాలు జరుగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కోడిపందాలు ఎవరైనా జరిగినా నిరోధించాలని చట్టం ఉల్లంఘించే వారిపై తప్పనిసరిగా కేసులు బనాయించాలన్నారు. ఇప్పటినుండి చాలా కఠినంగా వ్యవహరించకపోతే తర్వాత సమస్య తీవ్రతరం అవుతుందన్నారు. డివిజను, మండల, గ్రామస్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తుంటే వెంటనే మండల స్థాయి కమిటీకి తెలియజేయాలన్నారు. డివిజన్, మండల, గ్రామస్థాయిలలో కమిటీల సమావేశాలు నిర్వహించి కోడిపందాల చట్టరీత్యా నేరం అనే విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో కోడిపందాలు నిర్వహించే వారిని గుర్తించి బైండ్ ఓవర్ కూడా చేయాలన్నారు. డివిజన్ మండల స్థాయి కమిటీలు ప్రతి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతోపాటు అవసరమైనచోట్ల దాడులు కూడా నిర్వహించాలని సూచించారు.

## గణనాధుని సన్నిధిలో దుర్గగుడి చైర్మన్

**కాణిపాకం, జనవరి 6 ప్రభాతవార్త:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీదుర్గ మల్లేశ్వర స్వామివారి దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ(గాంధీ) మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ చైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు.అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమండపములో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.


## వివాహేతర సంబంధంతో మహిళ హత్య

### - ఆపై వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి,జనవరి 6 ప్రభాతవార్తప్రతినిధి :** వివాహేతర సంబంధం...ఆపై మహిళపై అనుమానం వెరసి చివరకు రెండు ప్రాణాలు బలితీసుకున్నారు. ఈ విషాద సంఘటన మంగళవారం వెలుగుచూసిన తిరుపతి నగరంలో వెలుగుచూసింది. తిరుపతి తూర్పు పోలీసుల కథనం మేరకు...తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంపరిధిలోని రేణిగుంట మండలం గుత్తివారిపల్లికి చెందిన సోమశేఖర్(37) తిరుపతిలో కొర్లగుంట మారుతీనగర్‌లో నివాసముంటూ గ్యాస్‌డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. వృత్తిరీత్యా అతనికి తిరుపతినగరం జీవకోనలో ఉంటున్న సాంబలక్ష్మి(39)తో వివాహేతర సంబంధం కలిగింది. వరుసవిధ్యాలుగా వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఇటీవల తరచూ మహిళపై అనుమానంతో గొడవపడేవారు. సోమవారం రాత్రి ఆమెను తనింటికి తీసుకెళ్ళాడు. ఆతతో గొడవపడి చివరకు కత్తితో ఆమెను హతమార్చాడు. ఆపై అతను కూడా ఇంట్లోనే ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులద్వారా సమాచారం అందుకున్న తిరుపతి ఎస్ఐ స్వాతి సంఘటనస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

07-01pg10.qxd:07-01pg10.qxd 1/1/02 6:40 AM Page 1






## మలేసియా ఓపెన్‌లో లక్ష్య, ఆయుష్ గెలుపు

**న్యూఢిల్లీ:** మలేషియా ఓపెన్ సూపర్ 1000లో రెండో రౌండ్‌కు చేరుకోవడం ద్వారా భారత ఏస్ లక్ష్య సేన్ కొత్త సంవత్సరాన్ని విజయవంతమైన ఆరంభంతో ప్రారంభించాడు. మంగళవారం కౌలాలంపూర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో 24 ఏళ్ల అతను సింగపూర్‌కు చెందిన జాసన్ టెహ్ జియా హెంగ్‌ను 21-16, 15-21, 21-14 తేడాతో ఓడించి తన అజేయ రికార్డును నిలబెట్టుకున్నాడు. భారత షట్లర్ ఇప్పుడు హెడ్‌టుహెడ్ రికార్డును 4-0కి ఆధిక్యంలో ఉంచాడు. మరోపక్క శెట్టి ఆయుష్ ఈ ఏడాదిని అత్యుత్తమ ఫామ్‌తో ప్రారంభించాడు. పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ జియాను ఓడించాడు. సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి వచ్చిన హోమ్ ఫేవరెట్, రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో 20 ఏళ్ల ఆయుష్ శెట్టి ఈ సంవత్సరాన్ని అత్యుత్తమ ఫామ్‌తో ప్రారంభించాడు, తాను ఆపిన చోట నుంచే పుంజుకున్నాడు, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ జియాను తన సొంత మైదానంలో ఓడించాడు. సుదీర్ఘ విరామం తర్వాత రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో 20 ఏళ్ల ఆయుష్ చేతిలో చిత్తు అయ్యాడు. వరుస గేమ్‌లలో 12-21, 17-21 తేడాతో ఓడిపోయాడు. తొలి గేమ్‌లో లీని ఓడించిన తర్వాత ఆయుష్ రెండవ రౌండ్‌లో మలేషియా చేతిలో తీవ్ర వత్తిడిని ఎదుర్కొన్నాడు. అయితే ఆయుష్ వ్యూహాత్మకంగా స్కోరును 17-17తో సమం చేశాడు. చివరి క్షణాల్లో లీ ఒత్తిడిలో తడబడి అనవసర తప్పిదాలు చేసిన ఆయుష్ విజయం సాధించాడు.



### బ్రిటీష్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో

## సెమీస్‌కు అనహాత్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బ్రిటిష్ జూనియర్ అండర్19 ఓపెన్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన టాప్ సీడ్ వర్ధమాన టీనేజ్ ప్రతిభ అనాహత్ సింగ్ మహిళల సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఈజిప్ట్‌కు చెందిన బార్బ్ సమేహ్ (5/8)ను 11-4, 10-12, 11-9, 11-3 తేడాతో ఓడించింది. అలాగే భారత రెండో సీడ్ ఆర్యవీర్ దివాన్ బాలుర అండర్17 లో ఐదు గేమ్‌ల క్వార్టర్ ఫైనల్‌లో ఈజిప్ట్‌కు చెందిన యాసిన్ కౌరిటమ్‌ను 9-11, 11-3, 10-12, 11-9, 12-10 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. అంతకుముందు, అనాహత్ చివరి 16లో మలక్ ఎల్ మరాఫీ (ఈజిప్ట్, 9/16)ను 11-3, 11-3, 11-6తో ఓడించింది. మొదటి రౌండ్‌లో బై పొందిన హాంకాంగ్‌కు చెందిన వింగ్ కై గ్లాడిస్ హోను రెండవ రౌండ్‌లో 11-1, 11-3, 11-3తో ఓడించింది. ఢిల్లీ క్రీడాకారిణి 2025లో బ్రేక్‌అవుట్ సాధించింది, ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ టూర్‌లో తన రెండవ సంవత్సరంలోనే కెరీర్‌లో అత్యుత్తమ ప్రపంచ ర్యాంకింగ్ 28ని సాధించింది. ఇటీవల జరిగిన హెచ్‌సిఎల్ స్క్వాష్ ఇండియన్ టూర్ 4 ఫైనల్లో, టాప్ సీడ్, ప్రపంచ 29వ ర్యాంక్ క్రీడాకారిణి ఢిల్లీ టీనేజర్ అనహాత్ 11-8, 11-13, 11-13, 11-6, 11-8 తేడాతో మాజీ ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి జోష్నా చిన్నప్పను ఓడించింది.



### బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో

## దూసుకుపోతున్న నిఖత్, మీనాక్షి, లవ్లీనా

**న్యూఢిల్లీ:** ఎలైట్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ ఛాంపియన్లు, అగ్రశ్రేణి భారత మహిళా బాక్సర్లు నిఖత్ జరీన్, మినాక్షి, ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లినా బోర్గోహైన్‌తో కలిసి తమప్రచారాలను విజయాలతో అద్భుతంగా ప్రారంభించారు. ఈ టోర్నీలో 48-51 కిలోల విభాగంలో పోటీ పడుతున్న తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న నిఖత్, చండీగఢ్‌కు చెందిన నిధిపై 5-0 తేడాతో క్లినికల్ ప్రదర్శన ఇచ్చింది. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఈమె బౌట్‌ను ప్రారంభం నుండి ముగింపు వరకు నియంత్రించింది. అలాగే ప్రపంచ ఛాంపియన్ మినాక్షి 45-48 కిలోలవిభాగంలో లక్ష్యయ విజయన్‌ను 5-0 తేడాతో ఓడించింది. ఇందులో ఆమె ప్రతిఘటనను ఎదుర్కోవడానికి ప్రత్యర్థికి తక్కువ అవకాశం ఇచ్చింది. అలాగే 70-75 కిలోల విభాగంలో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లినా బోర్గోహైన్ కూడా క్రిషా వర్మపై విజయాన్ని సాధించింది. ఇక పురుషుల బౌట్లలో 47-50 కిలోల విభాగంలో, సాగర్ అశుతోష్‌ను 5-0తో ఓడించగా, సుమిత్ 70-75 కిలోల విభాగంలో అర్ష్‌ప్రీత్ సింగ్‌పై కూడా ఇదే ఫలితాన్ని నమోదు చేశాడు. యువ పోటీదారు హితేష్ 65-70 కిలోల విభాగంలో అంకిత్‌పై ఆధిపత్యం చెలాయించాడు.

## యాషెస్ టెస్ట్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యం

### 134 రన్స్ వెనుకబడిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ (163), కెప్టెన్ స్టీవ్ స్మిత్ (129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో సిడ్నీ వేదికగా జరుగుతున్న మూడో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) 3, బెన్ స్టోక్స్(2/87) 2 వికెట్లు, జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. ఇక 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకెల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు. నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా, కెరీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా (17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్‌హెడ్‌ను బెతెల్‌వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా, బ్యూ వెబ్‌స్టర్ (42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇక ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్ (160) భారీ శతకంతో చెలరేగగా, హ్యారీ బ్రూక్ (84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) 4, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో 2, కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు.





## క్రికెట్‌లో సిక్సర్ హిట్లర్లు

### అగ్రస్థానంలో బ్రెవిస్

### రెండో స్థానంలో అభిషేక్ శర్మ



**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రపంచంలో సిక్సర్లకి ఉండే క్రేజే వేరు. స్టేడియం బయట బంతి పడుతుంటే వచ్చే ఆ మజాయే వేరు. 2025 ఏడాది క్రికెట్ చరిత్రలో పవర్ హిట్టింగ్‌కు కొత్త అర్థాన్ని ఇచ్చింది. బ్యాటర్లు బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా టీ20 ఫార్మాట్ పుణ్యమా అని టెస్టుల్లో సైతం సిక్సర్ల వర్షం కురిసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన టాప్ బ్యాటర్ల జాబితాలో టీమిండియా యంగ్ గన్ అభిషేక్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. అంతకు ముందు ఏడాది (2024) యశస్వి జైస్వాల్ వంటి వారు సిక్సర్లతో హోరెత్తించగా, ఈ ఏడాది యువ రక్తం తమ సత్తా చాటింది. ముఖ్యంగా బేబీ ఏబీగా పిలవబడే దక్షిణాఫ్రికా సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గత సంవత్సరంలో టాప్ 5 సిక్సర్ హిట్టర్లలోఅగ్రస్థానంలో డెవాల్డ్ బ్రెవిస్ (దక్షిణాఫ్రికా) ఉన్నాడు. దక్షిణాఫ్రికా యువ కెరటం బ్రెవిస్ 2025లో సిక్సర్ల సునామీ సృష్టించాడు. కేవలం 32 ఇన్నింగ్స్‌ల్లోనే అతను 65 సిక్సర్లు బాదాడు. ఇందులో టీ20ల్లో 39, వన్డేల్లో 20, టెస్టుల్లో 6 సిక్సర్లు ఉన్నాయి. అతని అగ్రెసివ్ బ్యాటింగ్ శైలి అతన్ని ఈ ఏడాది నంబర్ 1 సిక్సర్ కింగ్‌గా నిలబెట్టింది. ఇక రెండో స్థానంలో అభిషేక్ శర్మ (భారత్) ఉన్నాడు. భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తన టీ20 కెరీర్‌ను అద్భుతంగా మలుచుకున్నాడు. కేవలం 21 ఇన్నింగ్స్‌ల్లోనే 54 సిక్సర్లు బాదడం విశేషం. అతి తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఎక్కువ సిక్సర్లు కొట్టిన రేషియోలో అభిషేక్ అందరికంటే ముందున్నాడు. ముఖ్యంగా ఆసియా కప్‌లో ఇతని హిట్టింగ్ హైలైట్‌గా నిలిచింది ఇక మూడో స్థానంలో వెస్టిండీస్ వైట్ బాల్ కెప్టెన్ షై హోప్ ఉన్నాడు. ఒకప్పుడు యాంకర్ రోల్ పోషించే హోప్, 2025లో పవర్ హిట్టర్‌గా అవతరించాడు. 50 ఇన్నింగ్స్‌ల్లో 54 సిక్సర్లతో అభిషేక్‌తో సమానంగా రెండో స్థానంలో నిలిచాడు. ఇక అసోసియేట్ దేశాల రికార్డు చూస్తే ఐసీసీ ఫుల్ మెంబర్ దేశాల జాబితా పైన ఉన్నప్పటికీ, ఆస్ట్రియాకు చెందిన కరణ్‌బీర్ సింగ్ టీ20ల్లో ఏకంగా 122 సిక్సర్లు బాది సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. చిన్న దేశాల మధ్య జరిగిన మ్యాచ్‌లలో ఇతని విధ్వంసం అనూహ్యంగా సాగింది. భారత ఆటగాళ్లకు సంబంధించి అభిషేక్ శర్మ తర్వాత రిషభ్ పంత్ కూడా టెస్టులు, టీ20ల్లో కలిపి గణనీయమైన సిక్సర్లు బాది టాప్ 10 జాబితాలో నిలిచాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ నవంబర్ 2025లో అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా (352) షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టి యూనివర్స్ బాస్ సరసన చేరాడు.



## డాలర్ వర్సెస్ రూపాయి 90.18

**ముంబయి, జనవరి 6:** డాలరుతోరూపాయి మారకం విలువలు కొంత పటిష్టం అయ్యాయి. నష్టాలనుంచి రికవరీ అయిన రూపాయి 12 పైసలు బలపడింది. మంగళవారం కరెన్సీ ట్రేడింగ్‌ముగిసేనాటికి డాలరుతో రూపాయి మారకం విలువలు 90.18గా నిలిచాయి. విదేశీ కరెన్సీ ట్రేడర్ల కథకం ప్రకారంచూస్తే దేశీయంగా ఈక్విటీ మార్కెట్లు బలహీనపడటం, భౌగోళిక ఉద్రిక్తతలు, అమెరికా, వెనిజులా సంఘటనలు రూపాయి బలపడేందుకు దోహదంచేసాయంటున్నారు. ఇంటర్‌బ్యాంకు విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్‌లో డాలరుతోరూపాయి మారకం 90.22 వద్దప్రారంభం అయింది. తదనంతరం క్రమేపీ 90.08నుంచి 90.25వద్ద ఊగిసలాడి చివరకు 90.18 వద్దట్రేడింగ్ ముగిసింది. ముందురోజు ముగింపుకంటే 12 పైలు బలపడింది. ముందురోజు రూపాయి చెలామణి డాలరుకు 90.30గా నిలిచింది. ముడిచమురుదరలు పెరగడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ వంటివి రానున్న కాలంలో రూపాయిపై ఒత్తిడి పెంచవచ్చని మిరాయె అసెట్ షేర్‌ఖాన్ పరిశోధక విశ్లేషకులు అనూజ్‌చౌదరి వ్యాఖ్యానించారు. ఇక బ్రెంట్‌ముడిచమురుపరంగా 0.47శాతం పెరిగి బ్యారెల్‌కు 62.05 డాలర్లుగా ఫ్యూచర్‌ట్రేడింగ్ నమోదుచేసింది. దేశీయంగా ఈక్విటీ మార్కెట్లలో బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 376.28 పాయింట్లు క్షీణించి 85,063.34 వద్ద స్థిరపడితే నిఫ్టీ 71.60 పాయింట్లు క్షీణించి 26,178.70 వద్ద ముగిసింది. సంస్థాగ ఇన్వెస్టర్లు ఈక్విటీలనుంచి 36.25 కోట్లు ముందురోజు విత్‌డ్రాచేయడం గమనార్హం. హెచ్‌ఎస్‌బిసి ఇండియా సేవలరంగ పిఎంఐ బిజినెస్ సూచీ 59.8 పాయింట్లనుంచి 58 పాయింట్లకు పడిపోయింది. గత ఏడాది జనవరి నుంచి అత్యంత మందగమనంతో సేవలరంగం ఉందని హెచ్‌ఎస్‌బిసి విశ్లేషించింది.



## స్టీల్ కంపెనీలపై సిసిఐ నజర్!

**న్యూఢిల్లీ, జనవరి 6:** మార్కెట్లలో గుత్తాధిపత్య పోటీ నివారణ, నియంత్రణ సంస్థ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా అతిపెద్ద ఉక్కు తయారీ సంస్థలపై ఫోకస్ పెంచింది. టాటాస్టీల్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, ప్రభుత్వరంగంలోని సెయిల్ సంస్థలపై సిసిఐ నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో నిఘా పెంచింది. కొన్నేళ్లుగా ఈసంస్థలు ధరలపరంగా గుత్తాధిపత్యంతో వ్యవహాటిస్తున్నాయని సిసిఐ అనుమానిస్తోంది. 28 కంపెనీలకు సంబంధించి 56 మంది ఎగ్జిక్యూటివ్‌లదే బాధ్యత అని తేల్చింది. 2015 నుంచి 2023 మధ్యకాలంలో వీరంతా ఏకపక్షంగా ధరలు పెంచడంవల్ల మార్కెట్‌లో ధరలుపెరిగినట్లు తేల్చింది. ఈ కంపెనీల్లో జెఎస్‌డబ్ల్యు స్టీల్ బిలియనీర్ ఎండి సజ్జన్‌జిందాల్, టాటాస్టీల్ సిఇఒ టివి నరేంద్రన్, సెయిల్‌కు చెందిన మరో నలుగురు ఛైర్మన్ల పేర్లుప్రస్తావించింది. బిల్డర్లు ఈనాలుగు కంపెనీలపై అత్యధిక ఫిర్యాదులు రావడంతో దర్యాప్తు షురూచేసింది. 2021లో దర్యాప్తుచేసింది. అనేక మంది ఉక్కు తయారీ దారులు సమిష్టిగా సరఫరాను పరిమితంచేసి దరలను పెంచుతున్నారని వెల్లడించింది. కోయంబత్తూరు కార్పొరేషన్ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం ఈ ఫిర్యాదుచేసింది. రోడ్లు, హైవే నిర్మాణంలో కీలకంగా ఉంటే ఈ సంఘం నాణ్యత, ధరలపైనా ఫిర్యాదులుచేసింది. దీనితో సిసిఐ మొత్తం 31 కంపెనీలపై దర్యాప్తును షురూచేసింది. మార్కెట్‌లో 17.5శాతం వాటాతోను, టాటాస్టీల్ 13.3శాతం, సెయిల్ 10శాతం మార్కెట్ వాటాలతో ఉన్నట్లు తేలింది. జెఎస్‌డబ్ల్యు స్టీల్ రాబడులే 14.2బిలియన్ డాలర్లుగా ఉంటే, టాటాస్టీల్ 14.7 బిలియన్ డాలర్లు రాబడులుసాధించింది. ప్రతిఏటా నిబంధనలు ఉల్లంఘించడంతో నికరలాభాలు పదిశాతంచొప్పున పెరుగుతూ వచ్చినట్లు సిసిఐ గుర్తించింది. ఇతరత్రా శ్యామ్ స్టీల్ ఇండస్ట్రీస్, రాష్ట్రీయ ఇస్పత్‌నిగమ్ వంటి సంస్థలపైనా సిసిఐ దర్యాప్తును షురూచేసింది.

## రెండోరోజూ నష్టాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీ!

**ముంబయి, జనవరి 6:** దేశీయ ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు రెండోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. మార్కెట్లలో క్షీణించిన ధోరణులే కనిపించాయి. అలాగే అమెరికా అధ్యడి ట్యారిఫ్ హెచ్చరికలు కూడా సెన్సెక్స్,నిఫ్టీలనుప్రభావితంచేసాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లుకూడా ఎక్కువశాతం విత్‌డ్రాలకే ప్రాధాన్యం ఇవ్వడంతో నగదు చెలామణీపై ఒత్తిడిపెరిగింది. వెనిజులా అమెరికా సైనికచర్య కూడా కొంత అనిశ్చితిని పెంచింది. నిఫ్టీ 50 సూచీ 26,200వద్దనే ముగిసింది. ప్రైవేటు బ్యాంకు సూచీలు వెనకడుగు వేసాయి. భిన్నంగా హెల్త్‌కేర్, ఫార్మా కంపెనీల షేర్లు కొనుగోళ్ల ఆసక్తిని పెంచాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 376.28 పాయింట్లు క్షీణించి 85,063.34 వద్ద ముగిస్తే నిఫ్టీ కూడా 71.60 పాయింట్లు క్షీణించి 26,178.70వద్ద ముగించింది. రెండు రోజుల్లోను సెన్సెక్స్ 0.81శాతం, నిఫ్టీ 0.56శాతం చొప్పున క్షీణించాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.24శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.29శాతం చొప్పున పతనం చవిచూసాయి. మార్కెట్లలో 1659 కంపెనీల షేర్లు పెరిగితే 2520 కంపెనీలషేర్లు నష్టాలు చవిచూసాయి. 169 కంపెనీలుమాత్రమే స్థిరంగా కొనసాగాయి. డాలరుతోరూపాయి మారకం విలువలు 90.18వద్దముగిస్తే ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదునాటి సెటిల్‌మెంట్లు రూ.1,38,200వద్ద కొనసాగింది. పదేళ్ల యుఎస్ బాండ్లు 0.26శాతం పెరిగి 4.179శాతంగాకూపన్‌రేటు నడిచింది. బ్రెంట్‌ముడిచమురు మార్చి సెటిల్‌నఎంట్‌చూస్తే 13 సెంట్లుపెరిగి 61.89డాలర్లుగా నడిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 4.42శాతం, ట్రెంట్ 8.62శాతం క్షీణించాయి. హెచ్‌డిఎఫ్‌స బ్యాంకు 1.56శ్రాతం, టాటామోటార్స్‌ప్యాసింజర్ వాహనాలు 1.23శాతం, క్షీణిస్తే ఇండస్ ఇండ్ బ్యాంకు 1.70శాతంపెరిగింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా 1.66శాతంపెరిగింది. జిఎం బ్రూవరీస్ 4.32శాతం క్షీణించింది. కెఎస్‌హెచ్ ఇంటర్నేషనల్ 3.34శాతం ర్యాలీతీస్తే మోయిల్ 3.59శాతం పైపైకి ఎగబాకింది. దేవ్ ఐటి కంపెనీ 1.78శాతంపెరిగింది. కోర్ టెక్నాలజీస్‌నుంచి కొత్త ఆర్డరు రావడమే కీలకం అని తేలింది.



## ఆటోమొబైల్ సేల్స్‌లో ప్యాసింజర్ వాహనాలదే హవా!



**న్యూఢిల్లీ, జనవరి 6:** ఆటోమొబైల్ రంగం గత ఏడాది కేలండర్‌సంవత్సంలో పటిష్టమైన వృద్ధినమోదు చేసింది. ప్రత్యేకించి చివరి డిసెంబరునెలలో అమ్మకాలు 15శాతం పెరిగి 20,28,821 యూనిట్లుగా ఉన్నట్లు ఆటోమొబైల్ డీలర్ల సంఘాల సమాఖ్య ఫాడా వెల్లడించింది. ప్యాసింజర్ వాహనాలే రిటైల్ వృద్ధికి బీజం వేసాయి. 27శాతంపెరిగి 3,79,671కిచేరాయి. టూవీలర్లు 7.24శాతంపెరిగి .2.02 కోట్లకు చేరితే ప్యాసింజర్ వాహనాలు 9.70శాతంపెరిగి 33.21 లక్షలుగా ఉన్నాయి. వాణిజ్య వాహనాలు 6.71శాతంపెరిగి 7.49లక్షలకు చేరాయి. ట్రాక్టర్లు 11.52శాతం పెరిగి 7.63లక్షలుగా ఉన్నట్లు ఫాడా వివరించింది. అర్బన్ రిటైల్ అమ్మకాలు కూడా 8.20శాతంపెరిగితే గ్రామీణ ప్రాంతాల్లో 7.31శాతంగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహనాలపరంగా గ్రామీణ డిమాండ్ వృద్ధికనిపించింది. 8.08శాంనుంచి 12.31శాతం పెరిగినట్లు తేలింది. ఫాడా అధ్యక్షుడు సిఎస్ విగ్నేశ్వర్‌మాట్లాడుతూ జనవరి ఆగస్టు మధ్యకాలంలో కొంత మందగించినా ఆ తర్వాతనుంచి పన్ను ఊరట భారీగా లభించడంతో సేల్స్ పెరిగాయన్నారు. జిఎస్టీ క్రమబద్ధీకరణతోపాటు 350సిసి వరకూ ఉన్న టూవీలర్లు, చిన్నకార్లు, త్రీవీలర్లు, కీలక వాణిజ్య వాహనాలు సేల్స్ గణనీయంగా పెచుకోగలిగినట్లు తెలిపారు. టూవీలర్ రిటైల్ 9.50శాతం పెరిగి 13.16 లక్షలయూనిట్లు ఒక్క డిసెంబరులోనే ఉన్నాయి. వాణిజ్యవాహనాలు కూడా 24.60శాతం వార్షికవృద్ధితో 83,666 యూనిట్లు అమ్మకాలుజరిగాయని ఆయన అన్నారు.

## బ్యాంకుల్లో రిటైల్ రుణాలకే ఎక్కువ ప్రాధాన్యం!

### మూడో వంతు వాటాతో 7శాతం వృద్ధి

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకు రుణాల్లో గణనీయంగా వృద్ధి కనిపిస్తోంది. బ్యాంకులన్నింటిలోనూ స్థూల రుణాల వృద్ధి అంటే జీబిసి ఏడుశాతం పెరిగి రూ.1,95,273 బిలియన్‌లకు పెరిగింది. 2026 ఆర్థికసంవత్సరం ఎనిమిదినెలల్లోనే ఏడుశాతం వృద్ధి నమోదయిందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ నివేదిక వెల్లడించింది. రిటైల్‌క్రెడిట్ మొత్తం బ్యాంకురుణాల్లో మూడో వంతు వాటాతో ఉంది. ఎంఎస్‌ఎంఇ రుణాలు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు ఈ కాలంలో ఎంఎస్‌ఎంఇ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాయి. స్థిరాస్థి ప్రమాణాలు, రుణబకాయిల్లో తగ్గుదల వంటివాటికి ప్రాధాన్యం ఇచ్చాయి. ఎంఎస్‌ఎంఇ రుణాలు 17.7శాతంనుంచి 32.5శాతానికి పెరిగాయి. అలాగే ఎంఎస్‌ఎంఇ బకాయిలు కూడా 174 బేసిస్‌పాయింట్లు పెరిగాయి. ప్రభుత్వరంగ బ్యాంకులే ఈ రంగానికి ఎక్కువ రుణాలిచ్చాయి. పారిశ్రామిక సంస్థలకు భారీ రుణాలివ్వడానికి బ్యాంకులు వెనకాడుతున్నాయి రికవరీలు రిస్క్ పెరుగుతుండటమే ఇందుకుకారణం. అలాగే ఎన్బీఎఫ్‌సిలయితే తక్కువ వడ్డీకే తమనుంచి రుణాలు పొందుతున్నా రికవరీలు పెరుగుతుండటంతో వాటికే ప్రాధాన్యం పెరిగింది. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకుల స్థిరాస్థి ప్రమాణాలు కూడా పెరిగాయి. స్థూల నిరర్థక ఆస్తులు 2.5శాతానికి తగ్గాయి. ఎస్‌బిఐ మ్యూచువల్‌ఫండ్ సంస్థ బ్యాంకు రుణాలవృద్ధి 2027లో 13నుంచి 14శాతానికి పెరుగుతుందని, బ్యాంకు రుణాలు మేనెలలో 9 శాతంనుంచి నవంబరు నాటికి 11.4శాతంపెరిగినట్లువివరించింది. చిన్న రుణాలే ఇపుడు కార్పొరేట్‌రుణాలకు మించి బ్యాంకులు జారీచేస్తున్నట్లు క్రిసిల్ అంచనావేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.




# రేపటి నుంచి శ్రీగోదా సమేత శ్రీశరణ్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**
నగర పరిధి గంభీరం సమీపంలో ఉన్న శ్రీ గోదా సమేత శ్రీ శరణ్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 8వ తేదీ నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఆలయం ధర్మకర్త పైడా కృష్ణ ప్రసాద్ వివరించారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 7 గంటలకు భక్తులకు తమ స్వహస్తాలతో స్వామికి కర్పూర హారతి సమర్పించే అద్భుత అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.11వ తేదీ ఉదయం 7.00 గంటల నుంచి 108 వెండి గంగాలాలతో శ్రీవారికి శ్రీ గోదా అమ్మవారిచే నివేదన చేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. 14వ తేదీన భోగి పండుగ సందర్భంగా ఉదయం 10 గంటల 10వ పేజిలో

# మరోసారి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్ నేడు



**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**
ఒక పత్రికలో తప్పుడు రాతలపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కి మంత్రి నారా లోకేష్ 7న (బుధవారం) హాజరు కానున్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండు దఫాలు క్రాస్ ఎగ్జామినేషన్స్ పూర్తి కాగా, 3వ సారి లోకేష్ హాజరవుతున్నారు. చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి!! శీర్షికతో 2019, అక్టోబర్ 22న ఒక పత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ కథనం ప్రచురించారు. అవాస్తవాలతో, ఉద్దేశపూర్వకంగా తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఈ కథనం ప్రచురించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన 10వ పేజిలో

**విశాఖ 12వ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టుకి హాజరవుతున్న మంత్రి**
**-తప్పుడు రాతలపై ఓ పత్రికపై పరువునష్టం దావా వేసిన లోకేష్**

# ఆకర్షణీయంగా మహా విశాఖ..!


10లో

**గ్రేటర్ సమన్వయ సమావేశంలో పలు అంశాలపై చర్చించిన ప్రజాప్రతినిధులు**

# యూకేలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ఘన స్వాగతం



**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**
ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు మంగళవారం యూకేలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అక్కడున్న జనసైనికులు.. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులు.. ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కి సాధర స్వాగతం పలికారు. మొదటిసారి పార్టీ అధికారంలోకి రావడంతో పాటు, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అవ్వడంతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కి శాలువ కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో జనసేన పార్టీ జనసేన అభివృద్ధి చెందడంతో పాటుగా పవన్ కళ్యాణ్ మరింత 10వ పేజిలో

# రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన తూర్పు నావికాదళం కమాండింగ్ ఇన్‌చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా



**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**
తూర్పు నావికాదళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ప్రియా భల్లా సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి, సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్మును కలిశారు. సముద్ర భద్రతా అంశాలపై రాష్ట్రపతికి వివరించారు. సన్‌రైజ్ కమాండ్, అధిక సంసిద్ధత, ధైర్యాన్ని పునరుద్ఘాటించింది. విశాఖపట్నంలో (15–25 ఫిబ్రవరి 2026) జరగనున్న ఐఎఫ్ఆర్ 2026, ఎక్స్ మిలన్ 2026 అండ్ ఐఓఎన్ఎస్ కాన్క్లేవ్ ఆఫ్ చీఫ్స్ కోసం సన్నాహాలను ఆమెకు తెలియజేశారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత, బాధ్యత పెరగాలి

**భీమిలి తహశీల్దార్ కార్యాలయ తనిఖీలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**


10లో

# సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత

**భక్తులకు శతశాతం తృప్తికరమైన దర్శనమే తమ లక్ష్యం**
**-దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్**
**-సింహాచలంలో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటుకు ప్రణాళికలు**


10లో

# గీతం ఆసుపత్రిలో అధునాతన ఐసియు విభాగం ప్రారంభం


10లో

# భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధిపై చర్చకు సిద్ధం..


10లో

**కూటమి ప్రభుత్వం చొరవతో అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్టు**
**-భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైసీపీ అబద్దాలు -గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం..**
**విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**

# నర్సీపట్నం అన్న క్యాంటిన్ నూతన కమిటీ చైర్మన్‌గా కౌన్సిలర్ చింతకాయల రాజేష్

**పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -క్యాంటిన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి : చైర్మన్ చింతకాయల రాజేష్**


10లో


# అవంతి కళాశాలలో మిన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సంబరాల్లో ముత్తంశెట్టి శ్రీనివాసరావు**




**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**
అవంతి విద్యా సంస్థల అధినేత, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాకవరపాలెం అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు హిందూ సాంప్రదాయాలను తలపించేలా మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సంబరాలు ను ముఖ్య అతిథి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా పరికిణీ ఓణీ చీరల్లో అవంతి కళాశాల విద్యార్థినిలు మెరిసారు అవంతి బోగి మంట ను వెలిగించి అందరికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అవంతి పురం పేరిట కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన శ్రీ రాధాకృష్ణ కళాకృతులు వీక్షకులు ను ఆకట్టుకున్నాయి సంక్రాంతి సంబరాలు లో బాగంగా గంగిరెద్దుల కోలాటం బోగి మంటల భగ భగలు కోడి పూంజుల కేరింతలు విద్యార్థులు ఆట పాటలు రంగవల్లికల ముగ్గులు సంక్రాంతి గొబ్బేమ్మలుతో వీక్షకులకు పల్లెటూరి సంక్రాంతి సంబరాల వాతావారణం నెలకొన్న అనుభూతిని కలిగించిందిమారాకపురం అవంతి 10వ పేజిలో

# నిస్వార్ధ సేవకుడు కంటిపూడి



**(ప్రభాతవార్త – విశాఖపట్నం)**
కంటిపూడి వెంకటేశ్వరరావు అంటే నిస్వార్ధ సేవకుడు. ఆయన స్నేహితులు తోపాటు అభిమానులు ముద్దుగా కంటిపూడి అని పిలుచుకుంటారు. కంటిపూడి 1961 మే 19న పశ్చిమ జిల్లా తణుకు తాలూకా మోర్త గ్రామంలో వెంకన్న, చంద్రకాంతకు జన్మించారు. ఆయన తండ్రి వ్యవసాయం కారణంగా ఆయన చదువు ఉద్రజవరం ప్రాథమిక విద్య అభ్యసించి తర్వాత తణుకు కాలేజీలో డిగ్రీ పట్టా పొందారు. ఆయన విద్యార్థి దశగా ఉన్నప్పుడే రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించేవారు. తరువాత వకీలు చదవాలని సిఆర్ రెడ్డి కాలేజీలో లా చదివారు. ఆ సమయంలో లా కాలేజీకి అధ్యక్షులుగా కొనసాగారు. ఆ రోజుల్లో 1985లో ఇందిరాగాంధీ ఎన్టీఆర్ పై అసమతి తీసుకువచ్చి పదవి నుండి దింపే సమయంలో 10వ పేజిలో

# జీవీఎంసీ అదరపు కమిషనర్‌గా నల్లనయ్య

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**
జీవీఎంసీకి అదనపు కమిషనర్ హోదాలో పల్లి నల్లనయ్య నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన విజయనగరం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. గతంలో జీవీఎంసీలో జోనల్ కమిషనర్‌గా, డీసీఆర్‌గా, సెక్రటరీగా వివిధ హోదాల్లో పనిచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నలనయ్య విజయనగరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. విజయనగరం అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించిన నల్లనయ్యకు జీవీఎంసీలో అదనపు కమిషనర్ హోదాతో పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే ప్రస్తుతం 10వ పేజిలో

## రెవెన్యూ సేవల్లో పారదర్శకత, బాధ్యత పెరగాలి

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాలకు, లక్ష్యాలకు అనుగుణంగా రెవెన్యూ సేవల్లో మరింత పారదర్శకత, బాధ్యత పెరగాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం భీమిలి తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భీమిలి మండలానికి సంబంధించి గత ఆరు నెలల నుంచి వచ్చిన పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సమీక్షి ంచారు. తిరస్కరణకు గురైన మ్యూటేషన్ దరఖాస్తులను సూక్ష్మంగా పరిశీలించారు. కారణాలను తెలుసుకున్నారు. అదేవిధంగా, రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలకు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సహృదయంతో స్పందించాలని, బాధ్యతగా వ్యవహరించాలని, నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరూ పని చేయాలని, ప్రభుత్వ ఉద్దేశాలను, లక్ష్యాలను అర్థం చేసుకొని నడుచుకోవాలని హితవు పలికారు. నిర్ణీత సమయంలో ప్రజా వినతులకు సమాధానం ఇవ్వాలని చెప్పారు. భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, సర్వే శాఖ డీడీ రమణమూర్తి, ఏడీ వేంకటపతిరాజు, స్థానిక తహశీల్దార్ రామారావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత

గోపాలపట్నం, జనవరి 6, ప్రభాతవార్త:

ప్రముఖ ఆలయాల్లో పటిష్టమైన ఖిస్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అమలు చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాలు జారీ చేశారు. సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు నూటికి నూరు శాతం సంతృప్తిని కలిగించడమే దేవా దాయ శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రసాదం స్కీము పనులు, గంగధార, మెట్ల మార్గం, బస్టాండ్ ఏరియా, లోవతోట ప్రాంతాలలో ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటిం చారు. అనంతరం కొండ దిగువన గల పుష్కర్ణి సత్రము పైన, క్రింద, పరిశీలించారు. కృష్ణాపురం గోశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 22 ప్రముఖ ఆలయాల్లో భక్తులకు సంతృప్తికరమైన అనుభవాన్ని అందించడానికి ఒక ప్రామాణిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని, దీనిని ఖచ్చితంగా అమలు చేయాలని రీజినల్ జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి ఈ.ఓలతో సమీక్షలు నిర్వహిస్తామన్నారు. సింహాచలం కొండపైన, విజయవాడ దుర్గగుడి వంటి రద్దీ ప్రాంతాల్లో, ముఖ్యంగా శని, ఆదివారాల్లో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఖిమల్టీ లెవల్ కార్ పార్కింగ్ఖి కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. లడ్డూ, అన్న ప్రసాదాల తయారీలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కేవలం తయారీ సిబ్బందే కాకుండా, ఉన్నతాధికారులు ప్రతిరోజూ ప్రసాదాలను రుచి చూసి నాణ్యతను నిర్ధారించిన తర్వాతే భక్తులకు పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఆలయాలకు వచ్చే వారిలో 90 సామాన్య భక్తులే ఉంటారని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు. రద్దీ రోజుల్లో సామాన్య భక్తుల క్యూలైన్లకు ఆటంకం కలగకుండా, ప్రోటోకాల్ వి.ఐ.పిలకు నిర్దిష్ట సమయాలను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. స్థల లభ్యతను బట్టి మూడు రకాల స్టాండర్డ్ టాయిలెట్ కాంప్లెక్స్ డిజైన్లను రూపొందించామని, వాస్తు, సౌకర్యాలకు అనుగుణంగా వీటిని నిర్మిస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో వాలంటీర్ల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచి, భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. ఆన్‌లైన్ సేవల బుకింగ్‌పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశిం చారు. సుదూర ప్రాంతాల నుండి ఎంతో వ్యయప్రయాసలకోర్చి వచ్చే భక్తులు, దర్శనం అనంతరం మానసిక ప్రశాంతతతో, ఆధ్యాత్మిక శక్తితో వెనుదిరిగేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు.

## గీతం ఆసుపత్రిలో అధునాతన ఐసియు విభాగం ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

అత్యవసర సమయంతో పాటు రోగులకు అత్యున్నత ప్రమాణాలతో ఐ.సి.యు సేవలను అందించేందుకు గీతం ఆసుపత్రి (గీతం ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్)లో భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన ఇంటెన్సివ్ కేర్ విభాగాన్ని మంగళవారం ప్రముఖ సామాజిక కార్యకర్త, వైద్య నిపుణురాలు డా.శివరంజని సంతోష్, విశాఖ పార్లమెంట్ సభ్యుడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్‌తో కలసి ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు స్వచ్ఛమైన గాలి, రోగుల సంరక్షణకు ప్రత్యేక గదుల, ఇన్‌ఫెక్షన్ సోకకుండా సంకేతిక రక్షణతో ఈ ఐ.సి.యు విభాగాన్ని తీర్చిదిద్దినట్లు గీతం ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ బి.కార్తిక్ తెలిపారు. నర్సింగ్ సిబ్బందితో పాటు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిపుణులు, ఫిజియోథెరపీ సేవలు, పోషకాహార నిపుణులు, శాస్త్ర సంబంధ నిపుణులు ఐ.సి.యులో అందుబాటులో ఉంటారని ఆయన వెల్లడిరచారు. రోగులకు కుటుంబ వాతావరణంలో సంపూర్ణ చికిత్స అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. కాగా కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, గీతం ప్రో.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో.వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వి.ఎల్.ఎన్.నరసింహరావు, సీనియర్ డాక్టర్లు, ఎమ్‌బిబిఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి శ్రీగోదా సమేత శ్రీశరణ్య వేంకటేశ్వర స్వామి ..

9వ పేజీ తరువాయి

నుంచి శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం అనంతరం భోజన ప్రసాదం వితరణ ఉంటుందన్నారు. అవకాశం మేరకు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆయన కోరారు. మిగతా వివరాలకుశ్రీనివాస్ :9505840101 సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

## నర్సీపట్నం అన్న క్యాంటిన్ నూతన కమిటీ చైర్మన్‌గా..

నర్సీపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

నర్సీపట్నంలోని అన్న క్యాంటిన్ నిర్వహణ, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ నియమితులయ్యారు. మంగళవారం నూతన కమిటీ సభ్యులు అన్న క్యాంటిన్‌ను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ చింతకాయల రాజేష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం క్యాంటిన్‌లో వడ్డించిన భోజన ఖర్చు మొత్తాన్ని ఆయనే స్వయంగా భరించి, వచ్చిన వారందరికీ ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. స్వయంగా భోజన ప్రియుల వద్దకు వెళ్లి ఆహార రుచి, నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి ఆయన కూడా అక్కడే భోజనం చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందిస్తోందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో ఈ క్యాంటిన్ ఉండటం వల్ల, సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులకు, వారి సహాయకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఇకపై అన్న క్యాంటిన్ నిర్వహణ పూర్తిగా తమ కమిటీ పర్యవేక్షణలో ఉంటుందని రాజేష్ స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆహార నాణ్యతను తనిఖీ చేస్తామని, క్యాంటిన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులుగా డాక్టర్ వెంకట రమణ, పోతల జగదీశ్వరి, రుత్తల ప్రసాద్ రావు, బర్ల జ్యోతి నియమితులవ్వగా, మెంబర్ కన్వీనర్‌గా రేపాటి ప్రదీప్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూకేలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ఘన స్వాగతం

9వ పేజీ తరువాయి

ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశించారు. ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన వారిలో పల్లి శ్రీనివాస్, ఎల్లపు రమేష్, వడ్రనం నాగరాజు, బోనం మధు, పి.సతీష్, గంటా అరుణ్, కె.కేశవ్, పంజా కిషోర్ ఉన్నారు.

## జీవీఎంసీ అదరపు కమిషనర్‌గా నల్లనయ్య..

9వ పేజీ తరువాయి

విజయనగరం మున్సిపల్ కమిషనర్‌గా ఎవరిని నియమించలేదు. జీవీఎంసీలో ఇప్పటికే ముగ్గురు అదనపు కమిషనర్లుగా ఉన్నారు. ఎస్ఎస్ వర్మ, డివి రమణమూర్తి, అదనపు కమిషనర్లుగా కొన్ని విభాగాలకు అధిపతులుగా ఉండగా, తాజాగా యూసిడి పీడిగా ఉన్న కె సత్యవేణినిఅదనపు కమిషనర్ (జనరల్)గా ఇటీవలే కమిషనర్ నియమించారు. తాజాగా నల్లనయ్య అదనపు కమిషనర్ గా నియమకం కావడంతో మళ్లీ ఆమెను వెనక్కి పంపుతారా? లేదా? నలుగురు ఏడీసీలతో జీవీఎంసీని నడిపిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

## అవంతి కళాశాలలో మిన్నంటిన ముందస్తు ..

9వ పేజీ తరువాయి

కళాశాలలో ఈరోజు నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు మాకు చాలా ఆహ్లాదకరాన్ని పంచిపెట్టాయని విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి యాజమాన్యం సంతోషం దన్యవాదాలు తెలిపారుసంక్రాంతి సంబరాలు ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ శెలవులు ఉండటంతో కళాశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం జరిగింది అని,రెండు తెలుగు రాష్ట్రాలలో నూతన సంవత్సరం మొదటి నెలలో జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని,తెలుగు పండుగల సంస్కృతి సంప్రదాయాలును కట్టుబాట్లు ను విద్యార్థులు తో పాటు భావి తరాలకు అందించే గొప్ప వేదిక ఈ సంక్రాంతి అని అన్నారు.నేటి తరం విద్య తో పాటు అలనాటి సాంప్రదాయ హిందూ ధర్మ పండుగలు కోసం తెలుసుకోవాలని వారికి తెలిసేలా అధ్యాయపకులు నేర్పాలని ఈరోజు ఒక పల్లెటూరి వాతావరణం లో సంక్రాంతి పండుగ జరుపుకున్నంత ఆనందంగా ఉందని అన్నారు ఈ సంక్రాంతి సంబరాలు లో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.మోహన్ రావు లెక్చరర్ లు బోదనేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆకర్షణీయంగా మహా విశాఖ..!

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు తదితర అంశాలపై నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జీవీఎంసీ పరిధిలోని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, పి.జి.వి.ఆర్. నాయుడు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు, పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణు కుమార్ రాజు, కొణతాల రామకృష్ణలతోపాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర ఉన్నతాధికారులతో కలసి జివిఎంసి సమన్వయ సమావేశం మంగళవారం వి.ఎం.ఆర్.డి.ఎ.కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఎనిమిది జోన్లను పరిపాలన సౌలభ్యం కొరకు పది జోన్లుగా 2026 జనవరి 1 నుండి పునర్వ్యవస్థీకరణ చేసి కార్యకలాపాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కొత్తగా నార్త్, అగనంపూడి జోన్లు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుం దన్నారు. ఇంతవరకు చేపట్టవలసిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విశాఖ నగర అభివృద్ధి దిశగా అన్ని నియోజకవర్గాల్లోని ప్రతి వార్డును సమతుల్యంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అలాగే మరికొన్ని పనులు వివిధ దశల్లో ఉన్నాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని మేయర్ తెలిపారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యంనకు విశాఖ జివిఎంసి పరిధిలో ఎనిమిది జోన్లను 10 జోన్లుగా రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసిందని జనవరి 1 నుంచి 10 జోన్లలో కార్యకలాపాలు జరుపుతూ ఆయా జోన్లలో జోనల్ స్థాయిలో పరిపాలన పరంగా ప్రజలకు సేవలు అందించే దిశగా జోనల్ సదస్సులను ప్రారంభించామని, ఇప్పటికే భీమిలి, మధురవాడ జోనల్ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జీవీఎంసీ సమన్వయ సమావేశానికి సంబంధించిన జీవీఎంసీ పరిపాలన, అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు కమిషనర్ వివరించారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమం దిశగా జీవీఎంసీ పరిధిలో 35 లేఔట్లలో టిడ్కో ఇల్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని, అందులో 15 లేఔట్లు టిడ్కో ఇల్లు సంవత్సరం క్రితమే లబ్ధిదారులకి అందించడం జరిగిందని, 16 లేఔట్లలో టిడ్కో ఇల్లులు పూర్తయ్యాయని, 5 లేఔట్లు లలో టిడ్కో ఇళ్ళు పూర్తవ్వవలసి ఉంటుందన్నారు. ఈ లేఔట్లలో 6000 మందికి బ్యాంకు లోను ప్రక్రియ పూర్తి అవ్వవలసి ఉందని, అలాగే కొంతమంది లబ్ధిదారులు మరణించినందున, మరికొందరు ఇల్లు వద్దని అంగీకారం తెలిపారని తెలిపారు. మిగిలిన ఇళ్లను ఇతర లబ్ధిదారులకు అందించేందుకు నియోజవర్గాల వారీగా శాసనసభ్యులతో చర్చించి మిగిలిన ఇళ్లను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని కమిషనర్ తెలపగా చాలామంది టిడ్కో గృహాలకు డబ్బులు చెల్లించారని, కాని వారికి ఇప్పటికే గృహాలు మంజూరు చేయలేదని చాలామంది ఇబ్బందులకు గురిఅవుతున్నారని అందరు శాసన సభ్యులు కమిషనర్ కు తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ మొత్తం గృహాలను త్వరితగతిన పూర్తి చేసి అందిస్తామని బదులిచ్చారు. టిడ్కో గృహాలపై సమగ్ర నివేదిక అందించాలని, చాలామంది గృహాలు లబ్ధిదారులకు మంజూరైనప్పటికీ వాటిని వారు స్వాధీన పరచుకోలేనందున, అలాగే కొంతమంది అనధికారంగా ఆక్రమించుకున్నారని, అటువంటి వారిపై చర్యలు చేపట్టే దిశగా లేఔట్ల వారీగా ప్రత్యేక సర్వే నిర్వహించి సమగ్ర నివేదికను తయారు చేయాలని కమిషనర్ కు తెలిపారు.నగర పరిధిలో 25 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక్కొక్క అన్న క్యాంటీన్ కు స్థానిక కార్పొరేటర్ ప్రెసిడెంట్గా మిగిలిన ఆరుగురు స్థానిక సభ్యులుగా అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆమోదానికై నివేదికను పంపించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.నగరంలో ఉన్న పెద్ద కాలువలలో మురుగు నీరు వలన ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడుతుందని అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాలు పోర్టు, రైల్వే, హెచ్.పి.సి.ఎల్. తదితర సంస్థలతో సంబంధం ఉన్నందున వారితో చర్చించి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. గాజువాక ప్రాంతంలో బహిరంగంగా ఉన్న డంపింగ్ యార్డ్ నుండి దుర్వాసన రాకుండా క్లోజేడ్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్మాణానికి తగిన చర్యలు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని గాజువాక శాసనసభ్యులు కమిషనర్ కు తెలిపారు.అనకాపల్లిలో కాలువలలో పూడికతీతకు చర్యలు చేపట్టాలని, శంకరం గ్రామం వద్ద గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కొత్తగా ఏర్పాటు చేయాలని, అలాగే జీవీఎంసీ అనకాపల్లిలో ఉన్న జోనల్ కార్యాలయాన్ని తొలగించి అదే ప్రాంతంలో వాణిజ్య సముదాయంతో కూడిన జోనల్ కార్యాలయాన్ని నూతన భవనాన్ని నిర్మించాలని, కొప్పాక నుండి నేషనల్ హైవే వరకు ఉన్న రోడ్లను అనుసంధానం చేయాలని, అనకాపల్లి లో వెండింగ్ జోన్ లను ఏర్పాటు చేయాలని అనకాపల్లి శాసనసభ్యులు తెలిపారు.పారిశుద్ధ్య కార్మికులు చాలా చోట్ల విధులకు గైర్హాజర్ అవుతున్నారని వారిపై చర్యలు చేపట్టాలని అలాగే కేటాయించిన పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించకుండా ఉన్న వారిని ప్రక్షాళన చేసి పారిశుద్ధ్య కార్మికులకు విధులకు మాత్రమే పరిమితం చేయాలని, వేరే విధులు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని, సచివాలయాల్లో అవసరమగు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, శానిటేషన్ పనుల నిర్వహణకు సంబంధించిన వాహనాలను, ట్రీ కటింగ్ మెషిన్లను అన్ని వార్డులలో సమృద్ధిగా ఉంచుకోవాలని, అలాగే జి.వి.ఎం.సి. పాఠశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, వాటి మరామత్తులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అలాగే కొన్ని సంవత్సరాలుగా వర్క్ ఇన్స్పెక్టర్లు ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని, జీవీఎంసీలో ఉన్న వర్క్ ఇన్స్పెక్టర్లు అందరినీ కూడా అంతర్గత బదిలీలు చేయాలని పశ్చిమ నియోజకవర్గం, దక్షి ణ నియోజకవర్గం శాసన సభ్యులు కమిషనర్‌కు సూచించారు. అనంతరం విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ మాట్లాడుతూ ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాలపై పన్నులు విధించే విధి విధానాలపై ఆరా తీసి చర్చించారు. నగరంలో చాలాచోట్ల నివాసిత ప్రాంతాలలో వాణిజ్యపరమైన వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అటువంటి వాటిని గుర్తించి నివాసాలకు వాణిజ్యపరమైన ఆస్తి పన్నులు విధించే విధంగా చర్యలు చేపట్టాలని పార్లమెంటు సభ్యులు కమిషనర్ కు సూచించగా. ఆస్తి పన్నుల పెంపు, భవనాల వినియోగం, బకాయిలు, ఖాళీ స్థలాల పన్నులు విధింపు తదితర వాటిపై ఇప్పటికే రెవిన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉందని వాటిని మరింత పటిష్టపరిచేందుకు సర్వే బృందాలను ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని కమిషనర్ పార్లమెంటు సభ్యులకు తెలిపారు. జీవీఎంసీ కి స్టీల్ ప్లాంట్ చెల్లించవలసిన 300 కోట్ల ఆస్తి పన్నుల బకాయిల వసూళ్లకు సహకరించాలని గాజువాక శాసనసభ్యులను మేయర్, కమిషనర్ కోరారు. అనంతరం రాజ్య సభ సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సౌలభ్యం దిశగా పి.ఎం. సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకునేలా జి.వి.ఎం.సి. అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.నగరంలో చాలాచోట్ల టిడిఆర్లు ఇవ్వవలసి ఉందని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, టిడిఆర్ లు త్వరితగతిన ఇచ్చే ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యులు కమిషనర్ కు సూచించగా కమిషనర్ వెంటనే స్పందిస్తూ టిడిఆర్ లు ఇప్పటికే చాలా వరకు ఇచ్చామని, కొన్ని టిడిఆర్ లు వివిధ కారణాల వలన పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు.విశాఖ నుండి అనకాపల్లి వరకు చాలా చోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పలువురు శాసనసభ్యులు కమిషనర్‌కు సూచించారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణు కుమార్ రాజు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు వారి నియోజక వర్గానికి సంబంధించి పలు సమస్యలపై వినతి పత్రాలను కమిషనర్‌కు అందించారు.ఈ సమీక్షలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు సత్యవేణి, డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, డి.సి.ఆర్. శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, డి.డి.హెచ్. పి.డి. యుసిడి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, జోనల్ కమిషనర్లు, సిటీ వెటర్నరీ ఆఫీసర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, టిడ్కో హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీరింగ్ పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు కంటిపూడి

9వ పేజీ తరువాయి

ఆయన అన్ని కాలేజీల యువతను ఒక తాటిపై తీసుకువచ్చి ఎన్టీఆర్ కు మద్దతుగా నిలిచారు . ఆ సమయంలో ఆయనను పోలీసులు అరెస్టు కూడా చేశారు. తరువాత ఆయన లా ప్రాక్టీస్ ను తణుకు పట్టణంలో ప్రారంభించారు. ఈ ప్రాక్టీసు 1985 నుండి 95 వరకు నిర్వహించారు. 1986లో ఆయనకు పద్మావతి తో వివాహం జరగడం తర్వాత 1996లో ఆయనకు కుమారుడు శ్రీకాంత్ జన్మించారు. ఆయన ఇప్పుడు ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. ఆయన ప్రాక్టీస్ ప్రారంభించిన గురువు రాధమ్మ ఆమె వద్ద జూనియర్ లాయర్ గా పనిచేశారు. అయితే సేవా భావం గల ఆమె ఎవరూ లేని వృద్ధులను ఆదుకోవాలని సంకల్పించారు. దీంతో ఆమె సూచనల మేరకు ఆయన ఒక వృద్ధాశ్రమాన్ని నిర్మించాలని కంకణం కట్టుకున్నారు. దీంతో ఆయన పట్టు విడవని విక్రమార్కుల పనిచేసి సంధ్య జ్యోతి అనే పేరుతో ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వృద్ధాశ్రమానికి అప్పట్లో ప్రభుత్వం ఎకరా 10 సెంట్లు ఇవ్వడంతో అందులో నిర్మించిన ఆయన ఇంకా అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక కూడా వెళ్లి ఇందులో సేకరించి వాటి పక్కనే సుమారు మూడున్నర ఎకరాలు భూమిని కొన్ని ఆశ్రమాన్ని అభివృద్ధి చేశారు. ఈ దిశలో ఐదు సంవత్సరాలు తాను వెనకడుగు వేయకుండా ఈ ఆశ్రమాన్ని పూర్తి విజయవంతంగా నడిపారు. అప్పట్లో 200 మంది ఆశ్రమంలో వృద్ధులు ఉండేవారు. ఈ ఓల్డ్ ఏజ్ హోమ్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చూసి చుట్టుపక్కల గ్రామాల వారు వాళ్ళింట్లో జరిగే కార్యక్రమాలకు ప్రతి ఏటా వాళ్లకు భోజనం పెట్టేందుకు ముందుకు రా వచ్చారు. దీంతో వృద్ధాశ్రమం విజయవంతంగా నడపగలుగుతున్నారు. రోటరీ ప్రవేశం....1986 లోనే తణుకు రోటరీ క్లబ్లో ప్రవేశించి అతి తక్కువ కాలంలో లో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తణుకు లోనే ముళ్ళపూడి హరిచంద్ర ప్రసాద్ ట్రస్ట్ హాస్పిటల్ లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించేవారు. ఈ క్యాంపుల్లో వేలాది మందికి కళ్ళు ఆపరేషన్లు, ఎముకులకు సంబంధించిన చికిత్సలు, ప్రమాదాల్లో కాలు పోగొట్టుకునే వారికి, పోలియోతో బాధపడే వారికి కృత్రిమ కాలు అందించేవారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి వీరికి సహకారం అందించారు. విద్యార్థి దశనుండే రోటరీల్లో, కళాశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రదర్శనలు ఇప్పించేవారు. ఆయన స్వయంగా అల్లూరి సీతారామరాజు, చత్రపతి శివాజీ, నాటకాలు కూడా వేసి ప్రజల మన్ననలు పొందారు. ఆ ప్రభావంతోనే ఆయన సినిమాల్లోకి వెళ్లాలని పలువురు సూచించడంతో మద్రాస్ కూడా సినీ రంగ ప్రవేశం కోసం వెళ్లారు. హైదరాబాదులో 1996లో అప్పుడు సినిమా ప్రముఖ హీరో కృష్ణ తో బొబ్బిలి ద్వారా చలనచిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రం ఆ రోజుల్లో మంచి విజయాన్ని కూడా సాధించింది. పారిశ్రామికవేత్తగా విశాఖలో.... కుటుంబంతో కలిసి ఆయన విశాఖకు 1997 చేరుకున్నారు. తర్వాత ఆయన పారిశ్రామికవేత్తగా స్థిరపడ్డారు. నిరుద్యోగ యువతను ఆదుకోవాలని సంకల్పంతో ఆటోనగర్ లో మేనేజింగ్ డైరెక్టర్ గా ఉండి ఒక కంపెనీని ప్రారంభించారు. తూర్పుగోదావరి ప్రాంతంలో ఉప్పెన వస్తే వాళ్లని ఆదుకోవాలని నడుం బిగించారు. దీంతో నగరంలో ఉన్న క్లబ్బులు అధ్యక్షులు ఆయన వద్దకు వచ్చి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నిధులు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. దీంతో నిధులు సేకరించే నిమిత్తం మొట్టమొదటిసారిగా మ్యూజికల్ నైట్ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించారు. ఈ మ్యూజికల్ నైట్ కు ఎస్పీ బాలసుబ్రమణ్యం, కోటి, కీరవాణి, మనో, పి సుశీల, చిత్ర, మాల్గాడి సుధా, మ్యూజిక్ డైరెక్టర్ సత్యం తో పాటు సుమారు 70 మంది మద్రాసు నుంచి తీసుకువచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వాటిపై వచ్చిన నిధులను రోటరీ గవర్నర్ వరదారెడ్డి చేతుల మీదుగా నిధులను రోటరీకి అందజేశారు. అదే దిశలో రోటరీ ప్రపంచవ్యాప్తంగా పోలియో మహామ్మారిని నిర్మూలించాలని సంకల్పించారు. వాటికోసం పోలియో చుక్కలు వేయించాలని వాటిని ప్రజల్లో అవగాహన తీసుకురావాలని అనేక కార్యక్రమాలు కూడా చేశారు. ఇందులో భాగంగా సుమారు 8 మ్యూజికల్ నైట్ లను విశాఖ, విజయవాడలో నిర్వహించి ఎస్పీ బాలసుబ్రమణ్యం, మనో, జానకి , కోటి, శోభ రాజు ప్రముఖ మ్యూజికల్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వీటిపై సుమారు పది లక్షల రూపాయలు నిధులు రావడంతో పోలియో చుక్కలు వేసే నిమిత్తం జూన్ 2023లో అందజేశారు. దాతల వద్ద నుండి కొంత సొమ్మును తీసుకువచ్చి సుమారు రెండు కోట్ల రూపాయల వరకు రోటరీ గవర్నర్కు అందజేశారు. రోటరీ ద్వారా నిధులు సహకరించడంతోపాటు రోటరీ ఫౌండేషన్, అండ్ పోలియో ఫెలో (ఈపీఎఫ్) పోలియో నిర్మూలన నిమిత్తం ఏడాదికి లక్ష , లక్ష చెప్పనా రెండేసి లక్షలు ఇప్పటికీ అందిస్తున్నట్లు తెలిపారు. 2005 , 06 సంవత్సరంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా అత్యున్నత పురస్కారాలు ఆయన అందుకున్నారు. స్టాండింగ్ క్లబ్, అవుట్ స్టాండింగ్ రోటరీగా ఆయన నిలిచారు. రోటరీ విశాఖపట్నం పోర్ట్ సిటీ లో మెంబెర్ గా కూడా ఆయన చేశారు. 2001లో రోటరీ బ్లడ్ బ్యాంక్ ప్రారంభించడంతో దాని అభివృద్ధిలో 8 ఏళ్ల పాటు క్లబ్ కార్యదర్శిగా పనిచేసి 1000 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. రోటరీ బ్లడ్ బ్యాంకు సొంత భవనం ఏర్పాటు కూడా చేశారు. ఆరోజు రోటరీ బ్లడ్ బ్యాంకు ప్రముఖ పాత్ర వహించడంతో ఈనాడు రోటరీ బ్లడ్ బ్యాంకు విజయవంతంగా నడుస్తుంది. 2016లో ఫిలింనగర్ క్లబ్ లో ఆయన ప్రత్యేక నిర్మాతగా కె ఎస్ రామారావు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఫిలింనగర్ క్లబ్ ప్రారంభించారు. ఆ సమయంలో వారితో కలిసి కోర్ కమిటీ సభ్యుడిగా విశేష సేవలు అందజేశారు. అనంతరం క్లబ్ ఎగ్జిక్యూటివ్ క్లబ్ నెంబర్ గా లక్షలాది రూపాయలు తో క్రీడోత్సవాలకు, కొత్త ఆంగ్ల సంవత్సరం, ఉగాది లాంటి కార్యక్రమాల్లో తంబోలా కార్యక్రమాలను నిర్వహించి నిధులను తీసుకువచ్చారు. విజేతలకు ద్విచక్ర వాహనాలు, కార్లు, టీవీ, ఫ్రిజ్ లు లాంటి గృహపకరణ బహుమతులు అందజేశారు. వీటితోపాటు మూవీ అసోసియేషన్ సభ్యునిగా కూడా కొనసాగుతూ రోటరీ ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేశారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధికి సంబంధించి వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై వైసీపీ నేతలతో చర్చకు సిద్ధమని వీ ఎం ఆర్డీ ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సవాలు విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని ఎం వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖ ను ఐటీ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని, ఇప్పటికే పలు సంస్థల కి భూములు కేటాయించటంతో పాటు ఆయా సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు కార్యాలయ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఇక భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయంలో కూడా అదే చొరవ తీసుకుని విమాన రాకపోకలకు అవసరమైన చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇక కోడిగుడ్డు మంత్రిగా పేరొందిన గుడివాడ అమర్నాథ్ భోగాపురం ఎయిర్ పోర్టు పై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నమని విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ అనేది 2015లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కేంద్ర అనుమతులు, గ్రీన్‌ఫీల్డ్ స్టేటస్, మాస్టర్ ప్లాన్‌తో ప్రారంభమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. 2019 ఎన్నికల నాటికే కేంద్ర ప్రభుత్వంతో అన్ని ప్రాథమిక ప్రక్రియలు పూర్తయ్యాయని, దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన సమయంలో అనుమతులు లేవని చెప్పడం అసత్య ప్రచారానికి పరాకాష్ట అని తెలిపారు. అనుమతులు లేకుండా ఏ రాష్ట్రంలోనైనా అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడం సాధ్యమా అని ప్రశ్నించారు. భూసేకరణ జరగలేదన్న వైసీపీ వాదన కూడా తప్పు అని, భూసేకరణ ప్రక్రియ మొదలైంది, కానీ 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం నిర్వాసితులను రెచ్చగొట్టి, పరిహారం పెంపు పేరుతో కేసులు పెంచి ప్రాజెక్ట్‌ను ఆలస్యం చేసింది అన్నది అందరికీ తెలిసిన నిజమని స్పష్టం చేశారు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయగా, 2023లో అదే విమానాశ్రయానికి జగన్ శంకుస్థాపన చేశారని తెలిపారు. ఇప్పటికే చంద్రబాబు హయాంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్ట్‌కు, మళ్లీ శంకుస్థాపన చేయడాన్ని ఏమంటారో ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు... అమరావతిని నాశనం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని, ఇందుకు బీజం వేసింది చంద్రబాబు నాయుడే అని స్పష్టం చేశారు. ఆలస్యం చేసిన బాధ్యత మాత్రం వైసీపీదే అని మాజీ మంత్రి గుడివాడ గుర్తుంచుకోవాలని సూచించారు. మొత్తం చరిత్ర చూస్తే ప్రజలకు ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు అడ్డుకున్నారో స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఒక పార్టీ ఆస్తి కాదు..ఇది చంద్రబాబు విజన్‌తో ప్రారంభమైన రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్ట్ అని, క్రెడిట్ చోరీ రాజకీయాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. టీడీపీ తెచ్చిన భోగాపురం ఎయిర్ పోర్టు, గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నించడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని తెలిపారు. 2015 ఫిబ్రవరి 12 న విజయనగరం పర్యటనలో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్ పోర్టును ప్రకటించగా ఏప్రిల్ 9 నుంచి భూసేకరణ చేపట్టారని, ఎయిర్ పోర్టు అథారిటీ అనుమతి, ఆర్పీఓ, ఫీజిబిలిటీ రిపోర్టు అదే ఏడాది వచ్చిన విషయం తెలుసుకొని మాట్లాడాలని కోరారు. విశాఖ ఎయిర్ పోర్టు మధ్యాహ్నం వేళల్లో ఈగలు తోలు తుంటే, భోగాపురం ఎయిర్ పోర్టు ఎందుకని ప్రశ్నించిన జగన్, అధికారంలోకి వస్తే భూములు వెనక్కి ఇస్తామని రైతులను తప్పుదోవ పట్టించారని, అలాంటి విమానాశ్రయం ఇప్పుడు సిద్ధం అవుతుంటే, అది మాది చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని తెలిపారు.

## మరోసారి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్ నేడు

9వ పేజీ తరువాయి

న్యాయవాదుల ద్వారా పత్రికకి రిజిస్టర్ నోటీసు పంపించారు. అయినప్పటికీ ఎటువంటి సహేతుకమైన సమాధానం ఇవ్వనందున నారా లోకేష్ పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం ప్రచురించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ఒక పత్రికలో ప్రచురించిన తేదీల్లో అసలు విశాఖలోనే లేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆహ్వా నం మీద వచ్చే అతిథులకు కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్ట ని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గతంలో మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్టులో ఎటువంటి ప్రొటోకాల్ సౌకర్యాలు స్వీకరించలేదని స్పష్టం చేశారు. ఈ కేసులో మంత్రి లోకేష్ తరపున సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు, ఎస్వీ రమణ హాజరవుతున్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిగా రావాడ సీతారాం
## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులుగా రావాడ సీతారాం నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు కమిషన్ సభ్యులను నియమిస్తూ జీవో విడుదల చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గానికి చెందిన రావాడ సీతారాం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడుగా క్రియాశీలక రాజకీయాల్లో రాజాం, పాలకొండ నియోజకవర్గం కీలక పాత్ర పోషిస్తున్నారు. గత ఎన్నికల్లో రాజాం ఎస్సీ రిజర్వ్డ్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా టికెట్ దక్కాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం లో సీతారాంకు ఇప్పుడు కమిషన్ లో చోటు కల్పించి న్యాయం చేసింది. నామినేటెడ్ పదవుల్లో భాగంగా సీతారాంకు క్రియ శీలక ఎస్సీ కమిషన్ లో సభ్యుడిగా చోటు కల్పించడంపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో దళితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టులోనూ చంద్రబాబు క్రెడిట్ చోరీ

### వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు



విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

విశాఖపట్నంలోని భూసేకరణ మొదలు అనుమతులు, ఒప్పందాలు తోపాటు పనుల్లోనూ అత్యధిక శాతం నాడే పూర్తి చేశారని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు తెలిపారు. మంగళ వారం వైయస్సార్‌సీపీ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎయిర్‌పోర్టుపై నాడు జగన్ ఎంతో చొరవ తీసుకొని ఎయిర్‌పోర్టుకు సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయించారన్నారు. విశాఖ నుంచి ఎయిర్‌పోర్టు వరకు 70 మీటర్ల వెడల్పు రోడ్డు ఆ మేరకు జగన్‌గారి హయాంలోనే ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ఆ రహదారి నిర్మాణంలో కూటమి ప్రభుత్వం నిరక్ష్యల్ల వహించిందనిభోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రయాణికులు ఎలా వెళ్లాలి?దీనికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పాలి అని ప్రశ్నించారు. కనెక్టివిటీ రోడ్డుపై ఇప్పటివరకు డీపీఆర్ సిద్ధం కాలేదు అనిరోడ్ అలైన్‌మెంట్‌కూ ఇంకా ఆమోదం రాలేదు అని చెప్పారు. అసత్యాల ప్రచారంతో ప్రజలను మభ్య పెడుతున్నారు అని తెలిపారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో పూర్తి క్రెడిట్ జగన్ ది కాగా, నిస్సిగ్గుగా సీఎం చంద్ర బాబు, కూటమి నేతలు ఆ క్రెడిట్‌చోరీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GORANTLA JHANSILAKSHMI W/O GORANTLA BUTCHAIAH CHOWDARY, previously called GORANTALA JHANSI LAKSHMI BAI R/O 78-6-28, GANDHIPURAM-3, RAJAHMUNDRY, EAST GODAVARI, now changed my name from GORANTLA JHANSI LAKSHMI BAI to GORANTLA JHANSILAKSHMI. Henceforth I will be called as GORANTLA JHANSILAKSHMI for all purposes.
(Ro.No. 37574)

★ I, RAGIPINDI MAHENDRA REDDY S/O RAGIPINDI CHINNAIAH, previously called RAGIPINDI MAHENDRA R/O 4-49, JANGALAPALLI, PRAKASAM, now changed my name from RAGIPINDI MAHENDRA to RAGIPINDI MAHENDRA REDDY. Henceforth I will be called as RAGIPINDI MAHENDRA REDDY for all purposes.
(Ro.No. 37578)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp - 11_vsp - 11.qxd 1/6/2026 10:33 PM Page 1






## చింతలపాలెం సంపద కేంద్ర పరిశీలిన

**కసింకోట, జనవరి 6, ప్రభాతవార్త;**



మండలంలోని చింతలపాలెం చెత్త సంపద కేంద్రాన్ని ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో తోటారావు మంగళవారం పరిశీలించారు. అలాగే పంచాయతీలోని శానిటేషన్ ఎలా జరుగుతుంది అన్నది స్థానిక పంచాయతీ సెక్రెటరీని, వీఆర్వో ని అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని స్థానిక పంచాయతీ అధికారులకు సూచించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

### - నలుగురు అరెస్ట్, రూ.72,700, నగదు స్వాధీనం.!

**కశింకోట, జనవరి 5:ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో.. కశింకోట పోలీసులు జూద వ్యసన పరులపై ఉక్కుపాదం మోపుతున్నారు. సోమవారం రాత్రి కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారయ్య పేట గ్రామ శివారులో రహస్యంగా పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.72,700/ 52 పేక ముక్కలు స్వాధీన పరుచుకున్నారు. ఈ దాడిని కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో, ఎస్ఐ మనోజ్ కుమార్ వారి సిబ్బంది అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టవిరుద్ధమైన జూదం, పేకాట వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం: ఎంపీపీ రాజాన శేషు

**ఎలమంచిలి, జనవరి 6, ప్రభాతవార్త**



మండలంలోని మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో ఎంపీపీ రాజాన శేషు రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజాన శేషు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో భూ పట్టాదారు పాసుపుస్తకాల పై జగన్ ఫోటోతో ముద్రించారని పూర్వీకుల నుండి వచ్చిన భూ ఆస్తులపై,తల్లిదండ్రులు కష్టపడి కొనుక్కున్న పొలం పట్టాదారు పాసుపుస్తకాల పై మీద జగన్ ఫోటో ఏమిటంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతుల శ్రేయస్సు దృశ్య రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్య నాయుడు , కాండ్రకోట ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ చలపతి, సన్యాసిరావు (నాయుడు) రైతులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత కామేశ్వరమ్మ కన్నుమూత..పలువురు నివాళులు

**ఎలమంచిలి, జనవరి 6, ప్రభాతవార్త**



పట్టణంలో బాలిక ఉన్నత పాఠశాలలో సుమారు 30 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుని గా పనిచేసి, ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత పిల్కాన కామేశ్వరమ్మ (88) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు నివాళులు అర్పించారు. ఆమె తన శేష జీవితంలో ప్రైవేట్ పాఠశాల నిర్వహించి, విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు, కూచిపూడి, భరతనాట్యం, మహిళలకు లలిత, విష్ణు సహస్ర నామాలు నేర్పుతూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె మృతి వార్త తెలిసి వందలాది మంది శిష్యులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ప్రోటోకాల్ విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కసింకోట, జనవరి 6, ప్రభాతవార్త**



ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీనియర్ టిడిపి నాయకురాలు పెదపాటి కళ్యాణి డిమాండ్ చేశారు. అనకాపల్లి మండలం కొత్తూరులో ఆర్డీవో కార్యాలయాన్ని ఆనుకొని ఎర్ర చెరువు పార్క్ ను మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాదులు ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాల ప్రారంభోత్సవ శిలాఫలకంపై మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పేరు వేయకపోవడం శోచనీయమన్నారు. అధికారులు ఇంకా వైసీపీ మత్తులోనే ఉన్నారని విమర్శించారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలం లోని పెదబోదుగల్లం హై స్కూల్ లో బుధవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత అందజేసిన ఉచిత సైకిళ్ళను బుధవారం గ్రామ సర్పంచ్ పాతిమున్నీషా బేగం హై స్కూల్ హెచ్ఎం ఎస్ .జయశ్రీ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాతి మున్నీషా బేగం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసిన అనితమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం జాతీయ రహదారిపై లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు మండల లోనే దేవవరం శివారు ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన పైల గణేష్ దేవవరం గ్రామం నుంచి ఒంటిమిట్ట వస్తుండగా శివారు గ్రామీణ రాంబద్రపురం జంక్షన్ వద్ద నక్కపల్లి నుంచి తుని వైపు వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అక్కడకు అక్కడే మృతి చెందాడు.! భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ కార్యాలయానికి ఫార్మా కంపెనీల చేయూత..

### - అభినందనీయం జిల్లా ఎస్పీ "తుహిన్ సిన్హా"

**నక్కపల్లి, ప్రభాతవార్త**







అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలనా పరమైన పనులు వేగవంతంగా ఆటంకం లేకుండా సాగడానికి వీలుగా, పరవాడలోని ప్రముఖ ఫార్మా కంపెనీలు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధులు ద్వారా మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా, వసుధ ఫార్మా కంపెనీలు అందించిన సహాయంపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కొనియాడారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులలో భాగంగా మాన్ కైండ్ ఫార్మా: విద్యుత్ అంతరాయం కలగకుండా కార్యాలయానికి అవసరమైన భారీ జనరేటర్ ను అందించారు. లూపిన్ ఫార్మా, వసుధ ఫార్మా కంపెనీలు: కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం బ్యాకప్ వ్యవస్థను సమకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది తోపాటు పోలీస్ అధికారులు ప్రజలకు నిరంతరం సేవలందిస్తుంటారు. పవర్ కట్స్ వల్ల పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ జనరేటర్, యుపిఎస్ వ్యవస్థలు ఎంతగానో ఉపయోగపడతాయని. సామాజిక బాధ్యతతో స్పందించి ఈ పరికరాలను అందించిన మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా వసుధ ఫార్మా యాజమాన్యాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మో హనరావు, మాన్ కైండ్ ఫార్మా ప్రతినిధులు రామలింగం, నరేష్, లూపిన్ ఫార్మా ప్రతినిధులు గంగరాజు, వెంకట్, వసుధ ఫార్మా ప్రతినిధులు రామరాజు, శ్రీ హర్ష, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, మల్లికార్జునరావు, రామకృష్ణారావు, మన్మధరావు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, శిరీష, ఐటీ కోర్ శ్రీధర్ ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 5వరోజు షుగర్ ఫ్యాక్టరీ కోసం ఉరితాళ్లతో నిరసన

**చోడవరం,జనవరి 6, ప్రభాతవార్త**



షుగర్ ఫ్యాక్టరీ కోసం బకాయిల కోసం గత ఐదు రోజులుగా చేస్తున్న నిరసన దీక్షలులో భాగం గా మంగళవారం రైతులు, రైతు సంఘాలు కార్మికులు కార్మిక సంఘాలు ఉరి తాళ్ల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమాన్ని గుర్తించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ షుగర్ ఫ్యాక్టరీ పర్సన్ ఇంచార్జి మన సమస్యలని తెలుసుకొని సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడుతున్న అఖిలపక్షపార్టీలు. రైతు సంఘాలు,రైతులు, కార్మిక సంఘాలు, రైతు కూలీ సంఘాలు ఆందోళన ఎందుకు చేస్తున్నారు అనే విషయం పై విచారణకు అనకాపల్లి ఆర్డిఓ ని నియమించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి, గత సీజన్లో చెరుకు సరఫరా చేసిన రైతుల పేమెంట్లు ఇప్పించమని, చనిపోయిన రైతుల తాలూకా మెంబర్స్ వెల్ఫేర్ ఫండ్ ఇప్పించమని కార్మికులు తాలూకా జీతభత్యాలు ఇప్పించమని విధులకు రాకుండా ఆపు చేసిన ఎన్.ఎం .ఆర్. కార్మికులు కారుణ్య నియామక ఓచర్ పేమెంట్ కార్మికులను విధులకు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. వారి భవితవ్యంపై ఏ విధమైన భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం పాలకొండ సుగర్ ఫ్యాక్టరీ కి తరలిస్తున్న చెరుకు విషయంలో రైతు సోదరులు పడుతున్న కష్టాల అంతులేకుండా పోతుంది. ట్రావెలింగ్ చార్జీలని 800 రూపాయలు తగ్గిస్తూ టన్ను ఒక ఇంటికి 2500 రూపాయలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తే ఈ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలు గురించి ప్రజలు తగిన మూల్యం చెల్లిస్తారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక రెండు నియోజకవర్గాల శాసనసభ్యులు స్పందించివెంటనే చర్యలు చేపట్టి రాబోవు క్రసింగ్ సీజన్ 202627 సీజన్ ఫ్యాక్టరీని తెరవాలని అఖిలపక్ష పార్టీలు, రైతు, కార్మిక సంఘాల,తరఫున రైతుకూలీ నాయకుల తరఫున అనకాపల్లి ఆర్డీవో కి విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు అఖిలపక్ష పార్టీలు నాయకులు సానాపతిసత్యారావు కార్మిక సంఘం నాయకులు సరగడం రామనాయుడు. రైతు కూలి సంఘం కార్యదర్శి కార్యదర్శి కోన మోహన్ ఏడవక శ్రీను,దండుపాటి తాతారావు, తనికెళ్ళ జగన్, పొట్నూరు అప్పలరాజు, రాయి సూరిబాబు, ఏడవక గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆ గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయి: గ్రామస్తులు ప్రకటన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఎన్ నరసాపురం గ్రామపంచాయతీ నందు ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు చెత్త సేకరించే విషయంలో సక్రమంగా పనిచేస్తున్నారని చేస్తున్న కార్మికుల వలన ఎటువంటి ఇబ్బందులు లేవని గ్రామస్తులు తెలిపారు. మంగళవారం గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్. నరసాపురం గ్రామంలో ఎక్కువ మంది రోజువారి కూలి మీద ఆధారపడి ఉంటారని, దగ్గర్లో ఉన్న పరిశ్రమకు వెళ్లి పని చేసుకుని వస్తుంటారని, దాని కారణంగా పారిశుద్ధ్య కార్మికుల విషయంలో వచ్చిన ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్ ద్వారా చెత్త సేకరణ జరగలేదని వచ్చిన నివేదికలో జీరో వచ్చిందని, ఇది సరైనది కాదని, ఎటువంటి ఐవిఆర్ఎస్ కాల్స్ రాలేదని గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు, వార్డు సభ్యులు మంగళవారం చెప్పారు. గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు చెత్త సేకరణ చేస్తున్నారని, గ్రామంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో సర్పంచ్ నూకరత్నం, వార్డు సభ్యుల పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు చెత్త సేకరించే విషయంలో సక్రమంగా పని చేస్తున్నారని చెప్పారు. దగ్గర్లో ఉన్న హెట్టిరో మందులు పరిశ్రమ లో పనిచేసేందుకు వెళ్లిపోవడం వలన ఫోన్లు బయట విడిచిపెట్టి విధులు ముగించి వచ్చేంతవరకు ఆ ఫోన్లో అక్కడే ఉండడం వలన వచ్చిన ఫోన్ కాల్ కు సమాధానం లేకపోవడంతో మా గ్రామంలో పనులు జరగలేనట్లు వివరాలు రావడం గ్రామస్తులుగా బాధ కలుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



మా గ్రామంలో పారిశుధ్య కార్మికుడు లేకపోవడం వలన పక్క గ్రామం నుంచి కార్యదర్శి పివిపి రాజశేఖర్ ప్రత్యేక శ్రద్ధతో ఒక వ్యక్తిని నియమించి ఆ వ్యక్తి ద్వారా ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో చెత్త సేకరణ చేపడుతూ గ్రామానికి దూరంగా ఉన్నా కొండమీద కూడా వెళ్లి చెత్త సేకరిస్తుంటాడని, ఈ విధంగా నివేదిక రావడం మమ్మల్ని అందరినీ గందరగోళానికి దారితీస్తుందని, దీనిని జిల్లా అధికారుల దృష్టిలో ఉంచుకొని మా గ్రామంలో చెత్త సేకరణ జరుగుతుందా లేదనేది నేరుగా వచ్చి పరిశీలించవచ్చుని పేర్కొన్నారు. ఇదే కాకుండా గ్రామంలో గతంలో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన దెందుకూరు సీతారామరాజు, ప్రస్తుతం ఎంపీడీవోగా పని చేస్తున్న బి. చైతన్య ,డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు తరచూ గ్రామానికి వచ్చి పర్యవేక్షణ చేస్తూ వస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## తమ నాయకుడిని పరామర్శించిన ఆటో యూనియన్ సభ్యులు

**ఎస్ రాయవరం. ప్రభాతవార్త**



పెద్ద గుమ్ములూరు గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు యేజర్ల నవీన్ రాజును స్థానిక ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు పరామర్శించారు. మంగళవారం ఉదయం పెద్దగుమ్ములూరు నర్సీపట్నం రోడ్డు లో ఉన్న శ్రీ సాయి దుర్గ ఆటో యూనియన్ కు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్ అధ్యక్షుడు బోడపాటి నరేంద్ర నేతృత్వంలో తమ ప్రియతమ నాయకుడు నవీన్ రాజు ను పరామర్శించారు. ఇటీవల కాలంలో నవీన్ రాజు అస్వస్థతకు గురై విశాఖలో చికిత్స పొంది తిరిగి స్వగ్రామమైన పెద్దగుమ్ములూరు రావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆటో యూనియన్ సభ్యులు ఆరా తీశారు. గతంలో మాదిరిగా నవీన్ రాజు తిరిగి ఆరోగ్యంతో ఉండి ఆయన సలహాలు సూచనలు మేరకు తామంతా వెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఉపాధ్యక్షులు దమ్ము రవి కుమార్, కార్యదర్శి వనుం అచ్చారావు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

### - ట్రైని డి ఎస్ పి కృష్ణ చైతన్య సీఐ ధనుంజయరావు..

**ఎలమంచిలి, జనవరి 6, ప్రభాతవార్త**






పట్టణంలో రాంనగర్ టిడ్కో కాలనీ లో సోమవారం సాయంత్రం నివాసితులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ట్రైనింగ్ డి ఎస్ పి చైతన్య సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మాట్లాడుతూ మీరు నివాసం ఉంటున్న బ్లాక్లలో ఎటువంటి సంఘటనలు జరిగిన112,100 కి కాల్ చేయడం, మీ బ్లాక్లలో అద్దెకు వచ్చేవారిని ఎక్కడినుంచి వచ్చారు,ఉద్యోగరీత్యా,వ్యాపార రీత్యావచార, ఫ్యామిలీ ఉందా వివరాలు కనుక్కొని ఇల్లు అద్దెకు ఇవ్వాలని ఇంటి యజమానికి చెప్పాలి అని అన్నారు. పరిసర ప్రాంతాలలో కొత్తవారు ఎవరైనా మన పరిసరాలలో తిరుగుతుంటే వారిని గమనించాలి అడగాలి,బంగారానికి మెరుగు పెడతామని మోసగాలు వస్తారు వారిని ఒక కంట కనిపెట్టి ఎవరు మోసపోకుండా చూడాలి.అపార్ట్మెంట్లు ఉండటం వల్ల మోసపోయే ప్రమాదంవుంది. సెల్ ఫోన్లు వినియోగంలో కూడా జాగ్రత్తా ఉండాలి సైబర్ నేరాలు జరిగే ప్రమాదం ఉంది వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఓటిపిలు ఎవరైనా అడిగితే చెప్పకండి అని సి ఐ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ ఐ సావిత్రి,,టిడ్కో కాలనీ కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు ,ట్రెజరర్ ,బ్లాక్ఇన్ ఇన్చార్జులు.నివాసితులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు

**నర్సీపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**



నర్సీపట్నం టౌన్ పోలీసులు పెదబొడ్డేపల్లి, అబిడ్స్ సెంటర్ లోని ఎఎన్ఎంఆర్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను పర్యవేక్షిస్తున్నారు. ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం, సెల్ఫోన్ వినియోగం వంటి ఉల్లంఘనలపై ఈచాలనలతో జరిమానాలు విధించబడుతున్నాయి. భవిష్యత్తులో రహదారి భద్రత కోసం అన్ని వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సీఐ షేక్ గఫూర్ సూచించారు. కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు

## నోయిడా బాక్సింగ్ టోర్నమెంట్లో నర్సీపట్నం బాక్సర్ మోనిక

**నర్సీపట్నం,జనవరి 6,ప్రభాతవార్త**



న్యూఢిల్లీ నోయిడాలో జరుగుతున్న సీనియర్ మహిళల బాక్సింగ్ టోర్నమెంట్లో ప్రిలిమినరీ బౌట్స్లో నర్సీపట్నానికి చెందిన బాక్సర్ బొంతు మోనిక అద్భుత ప్రదర్శన కనబరిచింది. 7075 కేజీల విభాగంలో ఇంటర్నేషనల్ కేరళ బాక్సర్ హాజ్రా జరిన్ ను ఆమె పరాజయం పాలుచేసింది. ఈ విజయంతో మోనిక తదుపరి రౌండ్కు అర్హత సాధించింది. వరల్డ్ బాక్సింగ్ గోల్డ్ మెడలిస్ట్ అయిన అస్సాం బాక్సర్ లవ్లినా బోర్గోహైన్ తో మోనిక తలపడనుంది.

# అవంతిలో సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి సంబరాలు

**మాకవరపాలెం జనవరి 6 ప్రభాతవార్త**





అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలు ప్రస్తుత తరానికి తెలియజేసే విధంగా కళాశాల ప్రాంగణాన్ని ముగ్గులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ మేరకు మంగళవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ మాజీమంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు భోగి మంటలు వేయడంతో సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంబరాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయి అన్నారు. విద్యార్థులు విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూనే భారతీయ విలువలు సాంప్రదాయాలు కాపాడుకుంటూ ముందుకు సాగాలన్నారు. పండగలు సంబరాలు విద్యార్థులలో ఐక్యత స్నేహభావం, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి అన్నారు. కార్యక్రమంలో అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగలు రైతులు పంటలు చేతికి వచ్చే ఆనందంతో దేవుని, పితృదేవులకు పూజలు చేస్తారన్నారు. కనుమ పండుగ రోజున ప్రత్యేకంగా పశువులను పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పండగను ప్రధానంగా రైతులు పండగగా అభివర్ణిస్తారన్నారు. సంబరాల్లో భాగంగా బసవన్నల,విన్యాసాలు, భజనలు, విద్యార్థి విద్యార్థుల కోలాటాలు, విద్యార్థి విద్యార్థుల కోలాటాలు ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థి విద్యార్థుల నృత్యాలు, శ్రీరామ కీర్తనలతో కళాశాల ప్రాంగణం మారు మ్రోగింది.సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థుల మధ్య వస్త్రధారణ, రంగవల్లిలు, గాలిపటాల పోటీలు, స్లో సైక్లింగ్, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అవంతి చైర్మన్ శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులను అందజేశారు. జనవరి 24, 25 తేదీలలో అవంతిలో జరిగే సాంకేతిక సదస్సుకు (సినర్జీ 2026) గోడ పత్రికను, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పరీక్ష ఫలితాలను, చైర్మన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. డాక్టర్ ఇ.గోవింద ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ట్రైండ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు కళాశాల అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 1/6/2026 10:34 PM Page 1



## నర్సీపట్నంలో పెట్రోల్ దొంగలు హల్ చల్



**నర్సీపట్నం,జనవరి 6,ప్రభాతవార్త**
నర్సీ పట్నం మున్సిపాలిటీలో పెట్రోల్ దొంగలు రెచ్చిపోతున్నారు. కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి రాత్రులు అపార్టుమెంట్లు, నివాసాలు ఉండే గృహాల వద్దకు వెళ్లి ద్విచక్ర వాహనాలు పెట్రోల్ దొంగతనం చేసి అమ్ముకుంటున్నారు. సోమవారం తెల్లవారుజామున శారదానగర్ ముంబై టైలర్ వీధి నలంద స్కూల్ పక్కనున్న అపార్ట్మెంట్లో ఇద్దరు యువకులు బైకులకు ఉన్న తాళాలను పగలగొట్టి పెట్రోల్ దొంగతనం చేసి వెళ్లిపోయారు. దీంతో వాహన యజమానులు గగ్గోలు పెడుతున్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించి గస్తీ ముమ్మరం చేసి ఈ పెట్రోల్ దొంగలను పట్టుకొని శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## నక్కపల్లికి మహిళా ఎస్సైగా "సాహిబా అంజుమ్"

### - శిక్షణ పూర్తి చేసుకున్నారు.. ఇక్కడే పోస్టింగ్ కొట్టారు..



**నక్కపల్లి, ప్రభాతవార్త**
ఎస్సై శిక్షణ కోసం నక్కపల్లి సర్కిల్ కు విశాఖ నుంచి వచ్చిన సాహిబా అంజు ఆరు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకొని పట్టుదలతో శిక్షణ పొందిన చోటే పోస్టింగ్ సంపాదించారు. నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్లో మహిళ ఎస్సైగా సాహిబా అంజుమ్ కు పూర్తి బాధ్యతలు అప్పచెప్పారు. ఈ మేరకు జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు అందాయి. నక్కపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ జూరెడ్డి మురళి పర్యవేక్షణలో ఎస్సై సాహిబా అంజూమ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆమె మర్యాదపూర్వకంగా డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్, సిఐ జూరెడ్డి మురళి ,ఎస్సై సన్నీ బాబులను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు పనిచేస్తానని చెప్పారు.

## సూపరిండెండెంట్ చినబాబుకు ఘన సత్కారం



**మాకవరపాలెం జనవరి 6 ప్రభాతవార్త**
విధి నిర్వహణతో పాటు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించిన యుడిసి చినబాబు సేవలు మరవలేని పని వైద్యాధికారి సీతారామలక్ష్మి అన్నారు.ఈమేరకు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని యుడిసిగా పని చేస్తూ పదోన్నతిపై అల్లూరి సీతారామరాజు జిల్లా( పాడేరు) డిఎంహెచ్ఓ సూపరింటెండెంట్ గా వెళ్లిన చినబాబును ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. మాకవరపాలెం పిహెచ్సి, బూరుగుపాలెం పిహెచ్సి వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఘనంగా సత్కరించారు. సందర్భంగా వైద్యాధికారులు సీతారామలక్ష్మి, శిరీష్మా, శ్రీనివాసరావు,శరత్, యుడిసిగా చిన్నబాబు అందించిన సేవలను కొనియాడారు. మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి తగిన రీతిలో శాఖాపరమైన సేవలందించడంలో చినబాబు కీలకపాత్ర వహించారని ఈసందర్భంగా వక్తలు గుర్తు చేసుకున్నారు. శాఖాపరమైన సలహాలు సంప్రదింపులకే పరిమితం కాకుండా, సిబ్బందికి ఎటువంటి వ్యక్తిగత అవసరాలు సలహాలు సూచనలు అవసరమైనప్పుడు, తనదైన సరళిలో చినబాబు సహకరించడంలో పలువురు సిబ్బంది కొనియాడారు. మాకవరపాలెం యుడిసిగా విధులు నిర్వహిస్తూ పదవోన్నతిపై అల్లూరి సీతారామరాజు జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా నియామకం అవడం పట్ల ఆసుపత్రి సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో చినబాబుకు వైద్య సిబ్బంది వేరువేరుగా సాలువలతో ఘనంగా సత్కరించారు. మాకవరపాలెం పిహెచ్సి సిహెచ్ ఓ రమేష్, బూరుగుపాలెం ఎంపి హెచ్ ఓ రామచంద్ర, పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్ ప్రభాకర్, ఎల్ హెచ్వి, యుడిసి శ్రీనివాసరావు, పిహెచ్సి సిబ్బంది శివ,రాజా, ఆరోగ్య కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరు గంగాలమ్మ దేవతను దర్శించుకున్న "తోట నగేష్"



**నక్కపల్లి ప్రభాతవార్త**
చరిత్ర కలిగిన ఏలూరు గంగాలమ్మ జాతర సందర్భంగా మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తోట నగేష్ మంగళవారం దర్శించుకున్నారు. గంగాలమ్మను దర్శించుకోవడానికి వచ్చిన నగేష్ ను ఏలూరు డిప్యూటీ మేయర్ శ్రీ శ్రీనివాస్ తో పాటు ఆలయానికి చెందిన పలు ప్రముఖులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాలమ్మ తల్లి జాతర విశేషాలను నగేష్ కు వివరించారు. ఏడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర ఉత్సవాలకు వస్తుంటారని సుమారు నెలల్లే రోజులు పాటు ఈ జాతర జరుగుతుందని ఆయనకు తెలియజేశారు. ఈ జాతర జరిగిన అన్ని రోజులు ఎటువంటి శుభకార్యాలు ఏ ఒక్కరు గృహంలో జరగకుండా ఆశ్చర్యంగా వస్తున్న సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తూ ఉంటారని తెలియజేశారు. ఇటువంటి చరిత్ర కలిగిన అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని నగేష్ అన్నారు. నగేష్ ను డిప్యూటీ మేయర్ శ్రీ శ్రీనివాస్ తో పాటు పలువురు ఘనంగా సత్కరించారు. ఆలయ పూజారులు గోత్రనామాలతో పూజా కార్యక్రమంలో నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఆయనతోపాటు దర్శించుకున్న వారిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మందల శివ, గాయత్రి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ సురేంద్ర తదితరులు ఉన్నారు.

## ధర్మవరం అగ్రహారంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఎస్ రాయవరం, ప్రభాతవార్త**
మండలంలోని ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీనియర్ ఉపాధ్యాయునిలు ప్రశాంతి, లలితాంబ,భవాని లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి మాట్లాడుతూ సావిత్రిబాయి మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకాలో నైగాన్ గ్రామంలో జగదేవ్ పాటిల్కు ప్రథమ సంతానంగా జనవరి 3, 1831 లో సావిత్రిబాయి జన్మించిందని. సావిత్రిబాయికి ఎనిమిది సంవత్సరాల వయసులో, 13 సంవత్సరాల జ్యోతిరావ్ గోవిందరావు పూలేతో బాల్య వివాహం జరిగిందన్నారు. భారతదేశంలో మొట్టమొదటిగా బాలికల కోసం పాఠశాలలు స్థాపించి చదువు చెప్పిన తల్లి అని చెప్పారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు అరుణ. రజియా, కరుణ , మోహిని జయలక్ష్మి, శ్రీలక్ష్మి గారా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిలకు స్కూల్ మెటీరియల్ పంపిణీ




**ఎస్ .రాయవరం,ప్రభాతవార్త**
మండలంలో ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాంది ఫౌండెంట్ చైర్మన్ ఆనందమహేంద్ర వారి సహకారంతో 6,7,8 9తరగతులలో చదువుచున్న విద్యార్థినిలకు.కిట్స్.బ్యాగ్స్ షూస్, షాక్సు, నోట్ బుక్స్, పెన్స్, టి షర్ట్స్, పాడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ప్రశాంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవాల పెంపకంతో నిరంతర ఆదాయం




**రాంబిల్లి జనవరి 6 ప్రభాతవార్త**
పాడి జీవాల పెంపకంతో నిరంతరం ఆదాయం పొందవచ్చని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఏఆర్) పదవ ప్రాంతం సంచాలకులు డా. షేక్ ఎస్ మీరా కోరారు, రాంబిల్లి మండలం హరిపురంలో బీసీటీ కెవికె మంగళవారం ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన రైతు శాస్త్రవేత్తల చర్చ గోష్టి లో పలుచోట్ల అమలవుతున్న వివిధ రకాల పశు వైద్య విధానాలను పశుగ్రాసాల ద్వారా దిగుబడి పెంచుకునే పద్ధతులను వివరించారు, జిల్లా పశువైద్యాధికారి డా. రామ్ మోహన్ రావు, ఏడి. మదీనా ప్రసాదరావు రైతుల సందేహాలను నివృత్తి చేశారు, ఈ సమావేశంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రతిభ సాధించిన అభ్యుదయ రైతులను సన్మానించారు, ఈ సమావేశంలో బీసీటీ చైర్మన్ బి. శ్రీ రామమూర్తి కెవికె సీనియర్ శాస్త్రవేత్త డా. శైలజ కుద్ర, పశు వైద్యాధికారి విజయ శాస్త్రి, అచ్యుతాపురం ఎలమంచిలి ఏ.డి లు గణేష్, గంగాధర్ కెవికె శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడి చేసిన నేరస్తుడికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

### - రూ.50జరిమానా - పోక్సో చట్టం కింద నేరాల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, తీర్పు: అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి



**పాడేరు,జనవరి6, ప్రభాతవార్త**
పాడేరు పోలీస్ స్టేషను పరిధిలో జరిగిన బాలికపై అత్యాచార, అపహరణ కేసులో నేరం మోపబడిన వ్యక్తిని నేరస్తుడిగా గుర్తించిన స్పెషల్ కోర్టు నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష విధించిందని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ తెలియజేశారు. ఈ కేసులో నమోదైన ఫిర్యాదు మేరకు నిపుణులతో కూడిన, సాంకేతిక విచారణ ద్వారా అన్ని సాక్ష్యాలను సేకరించి, రికార్డు సమయంలోనే ఛార్జీ షీట్ దాఖలు చేసినట్టు ఎస్పీ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు విభాగం అధికారులు, న్యాయస్థానంలో సమర్పించిన నిరూపణల ఆధారంగా ఈ తీర్పు సాధ్యమైందన్నారు. పాడేరు పోలీస్ స్టేషన్ లో సెక్షన్లు: 88/2024, 376(3), 366(ఏ),452 ఐపీసీ మరియు సెక్షను 5(ఎం) ఆర్/డబ్ల్యు6 పోక్సో చట్టం కింద పాడేరు మండలం వంతలమామిడి పంచాయితీవ్ కుమ్మారితోము గ్రామానికి చెందిన అమ్మిన అర్జున్(29) గత ఏడాది జూన్ 11 వ తేదీ తెల్లవారు జామున 2.30 3.00 గంటల మధ్య ఒక చిన్నారి బాలికపై అపహరణ, లైంగిక దాడి జరిగిన సంఘటనకు సంబంధించి పై చట్టా లకింద ఆగస్ట్3వ తేదీ 2025లో ఛార్జీ షీట్ దాఖలు చేశామన్నారు.దీంతో నేరం రుజువు కావడంతో విశాఖపట్నం. పోక్సో చట్టం కింద నేరాల విచారణ ప్రత్యేక న్యాయస్థానం నేరస్తుడు అమ్మిన అర్జున్ (29) 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష విధిస్తూ తీర్పు సోమవారం వెల్లడించిందన్నారు. ఈ కేసుకు సంబంధించిన నిందితుడిని సంఘటన జరిగిన వారం రోజుల్లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. అల్లూరి జిల్లా పోలీసు విభాగం జాగ్రత్తగా, శాస్త్రీయంగా, సాక్ష్యాధారిత విచారణ నిర్వహించన్నడ..విచారణలో సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ, సాంకేతిక డేటా పరీక్ష, ఫోరెన్సిక్ సాక్ష్యాలు,సాక్షుల ప్రమాణాలు చేర్చబడ్డాయన్నారు. సమర్థవంతమైన విచారణ తర్వాత, కేవలం 54 రోజుల్లోనే ఛార్జీ షీట్ దాఖలు చేయడా జరిగిందన్నారు. అల్లూరి జిల్లా పోలీసు విభాగం యొక్క నిరంతర సమన్వయం, పర్యవేక్షణ వలన వేగవంతమైన విచారణ సాధ్యమైందన్నారు.. ఈ కేసు లో నిందితుడు పై పోక్సో చట్టం కింద విశాఖపట్నంలోని ప్రత్యేక న్యాయస్థానం నేరస్తుడిని దోషిగా గుర్తించిందన్నారు.. న్యాయస్థానం నేరస్తుడికి 20 సంవత్సరాలు కఠి నకారాగార జైలు శిక్షతో పాటు రూ/50 వేలు జరిమానా విధించిందనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.అలాగే బాధిత బాలిక పునరావాసం కోసం రూ/2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించినట్టు ఎస్పీ తెలిపారు. ఈ కేసు పోలీసు, ప్రాసిక్యూషన్ యొక్క బలమైన నిబద్ధతను, న్యాయం అందించడం, బాధితురాలి రక్షణ, మహిళలు, పిల్లలపై నేరాల పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని సూచిస్తున్నాయన్నారు ఈ కేసు విచారణలో ప్రశంసనీయ సేవలు అందించిన ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ఎస్పీ (అప్పటి ఎఎస్పీ) కె.ధీరాజ్, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్,డి.నవీన్ కుమార్, అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ప్రస్తుతం ఎట్చర్ల ఎస్ఐ జి.లక్ష్మణరావు,హెచ్ సిలు,కానిస్టేబుల్స్ తదుపరి విచారణను సమర్థవంతంగా పర్యవేక్షించిన పాడేరు సీఐ, డి.దీనబంధు,పాడేరు ఎస్ఐ జి.గోవిందరావు, హెచ్ సి,వై.నాగేశ్వరరావు లనితీరుపై ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు.ఈ సమావేశంలో డీఎస్పీ అభిషేక్ పాల్గొన్నారు.

## రబీలో సాగు చేసిన ప్రతీ రైతు ఇ పంట నమోదు చేసుకోవాలి..



**రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త**
రబీలో సాగు చేసిన ప్రతీ రైతు వారి పంటల వివరాలతో "ఈ పంట" నమోదు చేసుకోవాలని జడ్డంగి రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు వి.శ్రీను తెలియజేస్తున్నారు. మంగళవారం చెరుకుంపాలెం గ్రామంలో ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు రబీలో వేసిన వరి పంటను ఈ పంట నమోదు చేశారు. జడ్డంగి మదేరు ఆనకట్ట పరిధిలో 270 ఎకరాలకు ఇప్పటి వరకూ 45 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యాయని అన్నారు నాట్లు వేసిన ప్రతి రైతు యొక్క పొలాలని సందర్శించి పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రతీ రైతు వారి 20మీ దూరం లో సర్వే నెంబర్ ఉన్న పొలంలో మాత్రమే ఇ పంట నమోదు జరుగుతుందన్నారు. రైతు సాగు చేసిన పంట, రకం, రైతు, కౌలు రైతు, నీటి వసతి వంటి అన్ని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సకాలంలో నమోదు చేసుకోవాలన్నారు.

## డ్వాక్రా మహిళల జీవనోపాదులు మెరుగుదలకు వన్ ధన్ వికాస కేంద్రాలు



**రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త**
డ్వాక్రా మహిళలు జీవనోపాదులు మెరుగుదలకు వన్ ధన్ వికాస కేంద్రాలు దోహద పడతాయని ఏ. పి. డి దేగలయ్య అన్నారు. మంగళవారం ప్రభాతవార్తతో వన్ ధన్ వికాస కేంద్రాలపై వివరించారు. రంపచోడవరం డివిజన్ ఏడు మండలాల్లో 110 వన్ ధన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజనులు వారే వ్యాపారపరంగా ఎదుగడానికి దోహదమని ఏ. పి. డి. దేగలయ్య అన్నారు. వలసలు నివారణకు దోహదమన్నారు. పసుపు, చింతపండు, కొండచీపుర్లు, జీడిమామిడి యూనిట్లు ద్వారా వారి జీవనోపాదులు మెరుగుదల జరుగుతుందన్నారు. వన్ ధ న్ వికాస కేంద్రాలు పరిశీలనకు డి. పి. యం దుర్గాప్రసాద్ ను పనిచేస్తున్నారని తెలిపారు. పసుపు ( వై, రామవరం, మారేడుమిల్లి), చింతపండు ( మారేడుమిల్లి ), కొండచీపుర్లు ( రంపచోడవరం, మారేడుమిల్లి ), జీడిమామిడి ( ఏడు మండలాలు ) జరుగుతుందన్నారు. జీడిమామిడి పిక్కలు నుండి పప్పు వేరు చేసి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్ జరుగుతుందన్నారు. జీడిమామిడిని 14 క్లస్టర్స్ గా విభజించామన్నారు. 61 వందన్ వికాస్ కేంద్రాల్లో ఒక్కో చోట 300 మంది జీడిమామిడి యూనిట్లులో ఉంటారన్నారు. మండలాలు వారీగా జీడిపప్పు ప్యాకింగ్ వరకూ ఇవ్వనున్న మిషన్లు ఇలా ఉన్నాయి. గంగవరం.. 3, అడ్డతీగల. 3, రంపచోడవరం. 3, రాజవొమ్మంగి.. 3, వై. రామవరం, దేవీపట్నం, మండలాల్లో మిషన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పూణే జాతీయ వర్క్‌షాప్

### - మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మకు ఆహ్వానం



**పాడేరు,జనవరి 6, ప్రభాతవార్త:**
పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి - రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ మహిళలకు అనుకూలమైన మోడల్ గ్రామ పంచాయతీలు పై జాతీయ వర్క్‌షాప్ - మహారాష్ట్ర రాష్ట్రం, పుణేలోని యశ్వంత్రావ్ చవాన్ అకాడమీ ఆఫ్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్‌లో ఈ నెల 8వ తేదీ 9వ తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ వర్క్ షాప్ కు అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ కు ప్రత్యేక ఆహ్వానం అందటంతో పూణే జాతీయ వర్క్ షాపులో పాల్గొనడానికి మంగళవారం వెళ్ళారు. ఈ వర్క్‌షాప్ ఉద్దేశ్యం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ సందర్భంలో గుర్తించబడిన అమలు చేసిన ఉత్తమ ఆచరణలను అనుభవ పరంగా పంచుకోవడం మరియు విస్తృతంగా ప్రచారం చేయడం,.అలాగే ముఖ్యంగా థీమ్ - 9 : మహిళలకు అనుకూలమైన పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించడం అలాగే ఉత్తమంగా పనిచేసిన ఆరుగురు మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు,ఇద్దరు బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారులు,డైరెక్టర్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ సంస్థ రాష్ట్ర నోడల్ అధికారులు ఈ వర్క్‌షాప్ కు ఎంపిక చేసారు.పూణేలో జరగనున్న ఈ వర్క్ షాప్ కు అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు పంచాయితీ సర్పంచ్ లంకెల చిట్టెమ్మ కు ఆహ్వానం రావడంతో పూణేకు బయలు దేరి వెళ్ళారు.

## జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా కెజియా రాణీ నియామకం



**పాడేరు,జనవరి6, ప్రభాతవార్త**
బీజేపీ అల్లూరి జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గా కెజియా రాణి ని నియమించినట్టు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి మంగళ వారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెజియా రాణి మాట్లాడుతూ తమను గిరిజన మోర్చా,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు గా నియామకం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి కి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ కి,రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు పాంగి రాజారావు కి జిల్లా రాష్ట్ర నాయకులుకు కార్యకర్తలుకు కృతజ్ఞతలు కేజియా రాణి తెలియజేశారు. తమకుకు ఇచ్చిన బాధ్యత తో బీజేపీ ని గిరిజన ప్రాంతాల్లో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు.

## అడవిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**గూడెం కొత్త వీధి జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని తీములబంధ గ్రామంలో అటవీ అధికారులు గ్రామ ప్రజలకు అడవిలో జరిగే అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. వినూతనంగా "అడవిలో నిప్పు మానవాళి మనుగడకు ముప్పు" అంటూ తీములబంధ గ్రామ ప్రజలకు వివరించారు. అడవులను కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం ఎఫ్.ఎస్.ఓ డి పుష్పవతి, ఎఫ్.బి.ఓ ఆర్. భద్రం, ఎఫ్.బి.ఓ జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికు ముందస్తుగా 10 మందిపై బైండో వర్ కేసులు



**రాజవొమ్మంగి, జనవరి 06, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ నేపథ్యంలో ముందస్తుగా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మంది పై బైండొవర్ కేసులు నమోదు చేసి మంగళవారం రాజవొమ్మంగి తహసీల్దారు కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్. ఐ. శివకుమార్ తెలిపారు. ఎవరూ కూడా కోడి పందాలు, పేకాట వంటి జూద క్రీడల్లో పాల్గొనకుండా ఉండాలని, గతంలో కేసుల్లో ఉన్న వ్యక్తులపై బైండోవర్ చేయడం జరిగిందని ఎస్. ఐ వివరించారు.

## ప్రజాభిప్రాయాన్ని ధిక్కరిస్తే రాజ్యాంగాన్ని దిక్కరించినట్లే..!

### - సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్, ఆదివాసి పరిషత్ ధ్వజం ముదురుతున్న రంగురాళ్ల క్వారీ వివాదం



**కొయ్యూరు జనవరి 6 ప్రభాతవార్త**
మండలంలోని బకులూరు రంగు రాళ్ళ మైనింగ్ లీజు ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆదివాసిలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా బైఠాయించి రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ప్రజలు తమ గ్రామాల పరిధిలో గల ముల్లు కొండలోనీ ఏర్పాటు చేసిన రంగురాళ్ల క్వారీ నిలిపివేయాలని, పొట్టిక సత్యనారాయణ కి జారీ చేసిన లీజును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బకులూరు పంచాయతీ గిరిజనులు మండలకేంద్రంలో శాంతియుత ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బకులూరు పంచాయతీ సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకపక్క ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అడవులను రక్షించాలంటూ గ్రామాల్లో మీటింగ్లు పెడుతుంటే, మరో పక్క రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆదివాసులకు జీవనాధారమైన అడవులను అందులోని ఖనిజ సంపదను ఆక్షన్ల పేరుతో దొడ్డిదారిలో లీజులకి ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రంగు రాళ్ళ మైనింగ్ లీజు రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అడవి సంపద పై ఆదివాసిలదే హక్కు అని ఆయన అన్నారు. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ మైనింగ్ ఆక్షన్ లో వచ్చిందని సాకులు చూపిస్తూ పై అధికారుల ఒత్తిడి మేరకే పనిచేస్తామని స్థానిక అధికారులు చెప్పటం సరికాదని, స్థానిక రెవిన్యూ మైనింగ్ డిపార్ట్మెంట్ ప్రజల అభిప్రాయాన్ని, ఏజెన్సీ చట్టాలను గౌరవించి నివేదికలిస్తే ఆదివాసులకు అన్యాయం జరగదని, కానీ ఎప్పుడో 2006లో తప్పుడు మార్గంలో ఏర్పాటు చేసిన గ్రామసభ తీర్మానాన్ని అప్పుడు సర్పంచ్ గా పనిచేసినటువంటి పొట్టికి సత్యనారాయణ దొడ్డి దారిలో 2013లో గ్రామసభ తీర్మానం చేసినట్లు చూపించి 2025 లో మైనింగ్ లీజు తీసుకోవటం ఎంతవరకు ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ఏజెన్సీలో మైనింగ్ డిపార్ట్మెంట్ వ్యవస్థ తీరు సరిగ్గా లేదని, ఏజెన్సీ సంపాదన దోచుకోవటానికి తప్పుడు గ్రామసభలు, తప్పుడు నివేదికలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బకులూరు ప్రజలు రంగురాల క్వారినీ ఏకాభిప్రాయంతో ఐక్యంగా వ్యతిరేకిస్తున్నారని. ప్రజా వ్యతిరేకతను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా గుడ్డిగా ముందుకెళ్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు. ప్రజా అగ్రహానికి గురైన ఏ ప్రభుత్వాలు కూడా ఇప్పటివరకు మనుగడ కొనసాగించలేదని ఆయన హెచ్చరించారు. రంగురాళ్ల క్వారీకి వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడుతున్న బకులూరు గ్రామపంచాయతీ ప్రజలకు ఆదివాసి సంక్షేమ పరిషత్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. రంగురాళ్ల క్వారీ ప్రారంభం అయితే స్థానిక ఆదివాసి ప్రజల పంట పొలాలు నాశనం అవుతాయని, ప్రజల నివాస స్థలాలు నివాస గృహాలు దెబ్బతింటాయని, ఆ ప్రాంతంలో జీవనాధారంగా ఉన్న అడవి సంపద అంతరించిపోతుందని, పర్యావరణ కాలుష్యం జరిగి, ప్రజలు అనారోగ్యం పాలవుతారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై పునర్ ఆలోచన చేసి రంగురాళ్ల మైనింగ్ నిలుపుదల చేయాలని ఆయన కోరారు. లేనియెడల ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బకులూరు గ్రామపంచాయతీ ప్రజలు రంగు రాళ్ళ మైనింగ్ ను వ్యతిరేకిస్తూ చేసిన పీసా గ్రామసభ తీర్మానాన్ని తాసిల్దార్ వారికి వినతి పత్రంగా అందజేసారు. ఈ రిపోర్టును ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పీఠ ప్రసాద్, కూడా చిన్నయ్య, రెడ్డి ఆదినారాయణ, కోపూరి లోవరాజు, కోపూరి పద్మ, అన్నపూర్ణ, బచ్చుల కృష్ణ, నాగరాజు ,లక్ష్మణ్, దేవుడు, చిన్న బాబు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు వైవిబి. రాజేంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసిన అల్లూరి జిల్లా అధ్యక్షులు బొర్రా నాగరాజు



**పాడేరు, జనవరి 6, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ విశాఖ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు బొర్రా నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ కు పూల గుచ్చాన్ని అందజేసి జిల్లాలో నెలకొని ఉన్న పలు సమస్యలను బొర్రా నాగరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి, ముత్యాల్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు, అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త**
శీతాకాలంలో వచ్చే రొంప, దగ్గు వల్ల వచ్చే సమస్యలు, న్యూమోనియాపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జడ్డంగి పి. హెచ్. సి. వైద్యాధికారిణి డా. పావని వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ తో సమావేశం జరిగింది. ఈసందర్భంగా డా. పావని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ ప్రతీ రోజు గృహ సందర్శన చేసేటప్పుడు వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవారిని గుర్తించి వారి వివరాలను పి. హెచ్. సి కు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అనారోగ్య సమస్యలు ఉంటే వారికి ప్రాథమిక సేవలను అందించా లన్నారు. రోజు ఆశలు లాగిన్ అవ్వాలన్నారు. దోమ తెరలు వినియోగం, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యసేవలపై తెలియజేయాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పావని, డా. నాగార్జున, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, ఎంపి హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి. లు నీలాద్రి లక్ష్మీ, భూముల రమణ, ఏ. ఎన్. యం లు, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, కోన్ల రాజబాబు, యం. ఎల్. హెచ్. పి. లు, ఆశవర్కర్స్ పాల్గొన్నారు

## నేడు అక్షరాంధ్ర పుస్తకాల పంపిణీ కార్యక్రమం: ఏ పి ఎం సత్య ప్రసాద్



**ఎస్ రాయవరం ప్రభాతవార్త**
బుధవారం అక్షరాంధ్ర (ఉల్లాస్) పుస్తకాల పంపిణీ కార్యక్రమం వెలుగు ఆఫీస్ నందు ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఏ పి ఎం సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..



చీపురుపల్లి జనవరి 6 ప్రభాతవార్త

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సహకార సంఘ ఉద్యోగులు ఏఐబిఈ, జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చీపురుపల్లి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఏఐఈఏ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 9 వరకు నిరసన కార్యక్రమాలు జరుపుతున్నట్లు ఉద్యోగులు వివరించారు. ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, గత అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2019, 2024 సంవత్సరాల పెండింగ్ వేతనాల విడుదల, గ్రామ సహకార సంఘ సిబ్బందికి గ్రాచ్యుటీ పెంపు, ఆరోగ్య బీమా సౌకర్యాల మెరుగుదల, పదోన్నతులు-ప్రోమోషన్లు, అదే విధముగా డిఎల్ఎస్ఎఫ్ ద్వారా ఉద్యోగ భర్తీలు వంటి అంశాలను ప్రస ప్రభుత్వము పరిశీలించాలని కోరారు.ఉద్యోగుల కష్టాలను పరిగణనలోకి తీసుకోకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసొసైటీ కార్యదర్శులు బెల్లాన గోపాలం, చందక దినేష్ కుమార్, జగదీష్, పి.సంతోష్ కుమార్‌తో పాటు సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక పెట్టుబడులు, సేవింగ్స్‌పై అవగాహన ఉండాలి



గరివిడి జనవరి,6 ప్రభాతవార్త

విద్యార్థులకు ఆర్థిక పెట్టుబడులు, సేవింగ్స్, స్టాక్ ఎక్స్ఛేంజి ,సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. బాల భాస్కర రావు,సెబీ ట్రైనర్ డాక్టర్ శ్రీను అన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ బి.టెక్ విద్యార్థులకు ఫైనాన్సియల్ సేవింగ్స్, పెట్టుబడు లు,స్టాక్ ఎక్స్ఛేంజి, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సెబీ ట్రైనర్ లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రైమరీ మార్కెట్, కాపిటల్ మార్కెట్, సెకండరీ మార్కెట్,మని మార్కెట్ స్టాక్ ఎక్చంజి విధులు తదితర అంశాలపై విద్యార్థులు తగిన పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. బ్యాంకింగ్,యూపీఐ భద్రత అంశాలపై వారు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, పాల్గొన్నారు.

## గణపతిరాజుకి అభినవ ఆచార్య బిరుదుతో సత్కారం



గరివిడి జనవరి,6 ప్రభాతవార్త

శ్రీరాం నగర్ శ్రీరాం విద్యాపీఠ్ పూర్వ కార్యదర్శి, ప్రొఫెసర్ గణపతి రాజు వెంకటపతి రాజుకి అభినవ ఆచార్య బిరుదుతో గరివిడి క్షత్రియ పరిషత్ ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు. గరివిడి క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో క్షత్రియ సంఘ ప్రతినిధులు ,సీనియర్ కార్మిక నాయకులు ముదునూరు జగన్నాధరాజు,పూర్వ ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ గొట్టిముక్కల అప్పల నరసింహ రాజు,కొండపాలెం మాజీ ఉప సర్పంచ్ సాగి భాస్కర రాజు తదితరులు గణపతి రాజు కి దుస్సాలు వతో సత్కరించారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను వారు కీర్తించారు. అభినవ ఆచార్య బిరుదు ని ప్రధానం చేశారు.సన్మాన పత్రాన్ని,జ్ఞాపికను బహూకరించారు. పలువురు క్షత్రియ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, జనవరి 6, ప్రభాతవార్త

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు2026ఖి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నృత్య పోటీలను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లాలోని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీలు నిర్వహిం చాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ పోటీలను రెండు కేటగిరీలలో నిర్వహించాలని, పిల్లల విభాగం (15 సం.ల లోపు వయస్సు గల వారు) జనరల్ విభాగం (15 సం.ల కంటే ఎక్కువ వయస్సు గల వారు) కింద నిర్వహించబడాలని అన్నారు. ఈ నృత్య పోటీల్లో కేవలం గిరిజన నృత్యాలు, జానపద నృత్యాలు మరియు దేశభక్తి నృత్యాలు మాత్రమే ప్రదర్శించవలసి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మొదట మండల స్థాయిలో పోటీలను జనవరి 7 లోగా నిర్వహించాలని, మండల స్థాయి విజేతలకు జిల్లా స్థాయి పోటీలు జనవరి 9వ తేదీన మధ్యాహ్నం 3:00 గం.లకు నిర్వహించ బడతాయని అన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి: రూ. 5,000, ద్వితీయ బహుమతి: రూ.2,500, తృతీయ బహుమతి: రూ.1,500. ఈ కార్యక్రమ నిర్వహణకు గాను జిల్లా పాఠశాల విద్యా అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అందరూ ఎంపీడీఓలు, ఎంఈఓలు మరియు సాంస్కృతిక కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. మండల స్థాయి నుంచి ప్రతిభావంతులైన కళాకారులు పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## ఉత్సాహంగా అంతర్ కళాశాలల ఆటలు పోటీలు



గరివిడి జనవరి,6 ప్రభాతవార్త

తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం సౌజన్యంతో గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ కళాశాలల ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు ఉత్సాహం వంతంగా సాగుతున్నాయి. బాలుర వాలీబాల్ పోటీల్లో గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు గెలుపొందగా, తిరుపతి డైరీ టెక్నాలజీ, ప్రొద్దుటూరు మధ్య జరిగిన పోటీలో ప్రొద్దుటూరు విజేత గా నిలిచింది. కాలమ్స్‌లో గన్నవరం, టేబుల్ టెన్నిస్ లో గరివిడి, తిరుపతి కళాశాల లు జయకేతనాన్ని ఎగుర వేసాయి. బాలిక ల బాస్కెట్ బాల్,వాలీబాల్ పోటీల్లో గరివిడి విద్యార్థులు విజయం సాధించగా,బాల్ బాడ్మింటన్‌లో గన్నవరం, టేబుల్ టెన్నిస్‌లో తిరుపతి కళాశాలలు ఆధిక్యం కనబరిచాయి. కళాశాల అసోసియేట్ డీన్ డా.మక్కేన శ్రీను, తిరుపతి పశు విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ వి.వైకుంఠ రావు,డాక్టర్ బి.జయ చంద్ర, డాక్టర్ వై.ఆర్.అంబేడ్కర్, డా.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పోటీలనుఆసక్తిగా తిలకించి ఆనంద పరవశులయ్యారు.

## రైతు సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి : తహసిల్దార్ రాములమ్మ వెల్లడి

వార్త ప్రభావం



వేపాడ, జనవరి6, ప్రభాతవార్త:

రైతు సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నట్లు వేపాడ తహసిల్దార్ జె రాములమ్మ తెలిపారు.ఖ వీఆర్వో పని తీరుపై మండిపడిన రైతులుఖ అన్న శీర్షికన మంగళవారం వార్త పత్రికలో ప్రచురితమైన వార్తకు తహసిల్దార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లా డుతూ సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరైనందున నీలకంఠరాజపురం గ్రామసభకు హాజరు కాలేకపోయానని, కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ నిమిత్తం రెండు రోజులు ఆ గ్రామానికి వెళ్లడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చారు. రెవెన్యూ సిబ్బంది రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తనకు ఫిర్యాదు చేయాలని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ,ఏ విధమైన సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

## పిహెచ్‌సిలో ఆశా డే సమావేశం



బలిజిపేట జనవరి 6 ప్రభాతవార్త

బలిజిపేట మండలంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే మీటింగ్ మంగళవారం నాడు జరిగింది పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ మీటింగ్ కి జిల్లా ఇమ్యూనైజే షన్ ఆఫీసర్ వై. విజయ్ మోహన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కార్డులను అన్ని తనిఖీ చేసి సూపర్వైజర్లకు ఏఎన్ఎంలకు సిహెచ్ఓలకు కొన్ని సూచనలు ఇచ్చారు.అంతే గాక పీహెచ్సి లో రికార్డులు వ్యాక్సిన్ ఐఎల్ ఆర్లను కూడ తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో వైద్య అధికారిని డాక్టర్ క్రాంతి కిరణ్ మయి డాక్టర్ మాధురి గారు వైద్య అధికారిని బి. రేవతి పాల్గొన్నారు.

## భోగాపురం మండలంలో పర్యటించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రభాతవార్త – భోగాపురం

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళ వారం భోగాపురం మండలంలో పర్యటించారు. వరి పొలాల్లో ధాన్యం నూర్పు చేస్తున్న రైతులతో మమేకమై, ధాన్యం సేకరణ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సహకారం గురించి ఆరా తీశారు. స్థానిక అప్పమ్మ పేరం టాలు గుడి వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతు ప్రభు త్వం రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత పాలనలో రైతులు ధాన్యం అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని, తీరా కొనుగోలు జరిగినా సకాలంలో డబ్బులు ఖాతాల్లో జమ చేయలేదని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో విజయనగరం జిల్లాలో మంచి దిగుబడి వచ్చిందని, ఇది ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని మంత్రి చెప్పారు. పీజీలకు (పాడీ కొనుగోలు కేంద్రాలకు) ఎలాంటి సమస్యలు లేవని, చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం సేకరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, డిప్యూటీ కలెక్టర్ ఎస్. సేతుమాధవ్, అగ్రికల్చర్ కమిషనర్ ఢిల్లీరావు, జనసేన నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార చట్టంపై అవగాహన..



చీపురుపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం పైన మంగళవారం చీపురుపల్లి అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ లకు బోధ నేతల సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం మన్యం జిల్లా సమన్వయ అధికారి ఎం మాణిక్యం పాల్గొని సమాచార హక్కు చట్టం కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి రెసిడెన్ స్కూల్ ప్రిన్సిపల్ రాణి శ్రీ వివిధ ప్రిన్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు జ్ఞానుల పండగ క్రిస్టమస్ ముగింపు వేడుక



సాలూరు జనవరి 6 ప్రభాతవార్త

సాలూరు పట్టణ 5 వార్డు నెకోలెస్ రెల్లివీధిలో క్రిస్మస్ ముగింపు వేడుకలలో భాగంగా ముగ్గురు జ్ఞానుల పండగ యూత్ ఆధ్వర్యంలో 350 కుటుంబాలకు బాలఏసు ప్రసాదం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. దీనికి మాజీ కౌన్సిలర్ జనసేన నాయకులు గుమ్మ.నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు పెద్దలు నిమ్మకాయలు విజయ్ కుమార్,వడ్డాది ప్రకాష్, జ్యోవేష్, నానాజీ, మోహన్,శ్రీను ఘణంగా స్వాగతం పలికారు. నాగార్జున మాట్లాడుతు 5 వార్డు ప్రజలకు ఇంకా యూత్ కు ఎప్పుడు అండగా ఉంటానని అలానే తనవంతు సహకారం అందిస్తానని క్లారిటీ ఇచ్చారు.అనంతరం నాగార్జున చేతుల మీదుగా బాలయేసు ప్రసాదం పంపిణీ చేశారు.యూత్ లీడర్స్ సంజు, సాగర్,ముఖేష్, తిలక్,జీవన్,అనిల్,లడ్డు,లక్కీ,సరోజినీ,అవి,లీనా,పొట్టిలక్ష్మి పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ వంతెనపై స్టాపర్ బోర్డులు ఏర్పాటు



నెల్లిమర్ల, జనవరి 6, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఫ్లైఓవర్ వంతెన పై నెల్లిమర్ల ఎస్సై బి.గణేష్ ప్రమాద నిర్మూలన బోర్డులు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాల నిర్మూలనలో భాగంగా నెల్లిమర్లలో గల ఫ్లై ఓవర్ వంతెన మీద రోడ్డు ప్రమాదాలు నిర్మూలనలో భాగంగా ఈ స్టాపర్లు ఏర్పాటు చేసినట్లు ఎస్సై గణేష్ వివరించారు. గత మూడు సంవత్సరాల యాక్సిడెంట్లను విశ్లేషణ చేయగా ఎక్కువ ప్రమాదాలు ఆ ప్రాంతంలోనే జరుగుతున్నందున రోడ్డు ప్రమాదాలను నిర్మూలించేందుకుగాను ఈ స్టాపర్‌లో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.త్వరలో మరికొన్ని జంక్షన్‌లో ఇలాంటి స్టాపర్లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల షెడ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

శృంగవరపుకోట,జనవరి6,ప్రభాతవార్త

ఎస్.కోటలోని ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన నూతన పశువుల షెడ్‌ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి రఘురాజు, సర్పంచ్ సంతోషీ కుమారి, ఎంపీటీసీ సింహాచలం, నాయకులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసు ఎస్ఎస్ఏ మహోత్సవ్‌ను విజయవంతం చేయండి : పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర

గజపతినగరం, జనవరి 6 (ప్రభాతవార్త):

తమ శాఖ అమల్లోకి తీసుకువచ్చిన సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ,10 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని,చేసుకోవాలని అన్నారు. ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, ఆ దిశగా పోస్టల్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో అంగన్వాడి కేంద్రం నుంచి ప్రాథమిక పాఠశాలల వరకు వివరాలు సేకరించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సర్కిల్ ఆఫీసు ఆదేశానుసారం ఈ నెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు సుకన్య మహోత్సవ్, టీడీ సంకల్ప్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది అంతా దీనిపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కోరారు.సంక్రాంతి పండగ నేపథ్యంలో సొంతూర్లకు వస్తున్న ప్రతి చిన్నారులకు అక్కౌంట్ తెరవాలనే ఉద్దేశ్యంతో ఈ నెల ఒకటో నుంచి 10వ తేదీ వరకు ఎస్ఎస్ఏ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.

## ఏపీ వ్యవసాయ శాఖ పశుసంవర్ధకశాఖ మంత్రికి ఎమ్మెల్యే వినతిపత్రం



బొబ్బిలి జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖ మంత్రికు సమస్యలపై వినతి పత్రం అందజేసిన బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీఎస్ కే రంగారావు. బొబ్బిలి ఏఎంసీ సముదాయము నందు నూతన గోడౌన్లు కాంపౌండ్ వాల్ కమర్షియల్ షాపుల నిర్మాణానికి మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో వెటర్నరీ ఆసుపత్రుల భవనాలను శిధిలావస్థలో ఉన్నాయని తెరలా నిర్మల గ్రామాల్లో ఉన్న వెటర్నరీ ఆసుపత్రుల అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని అన్నారు వీలైనంత త్వరగా నూతన పవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మంత్రికి వినత పత్రం అందజేశారు ఏం తో పాటు ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు నర్సిపల్లి వెంకటేశు రెడ్డి శంకర్రావు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ లావణ్య కుమార్ పర్యటన

పార్వతిపురం, జనవరి6, ప్రభాతవార్త

స్టేట్ ఎన్ ఆర్ జి ఎస్ కౌన్సిల్ నంబర్ లావణ్య కుమార్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ఉపాధి హామీ లో జరుగుతున్న పనుల గురించి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్ర రావుని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్య క్రమంలో పనులు జరపమని జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేసి కంప్లీషన్ స్టేటస్‌లో పెట్టాలని అన్నారు. వేతనదారుల కు పెద్ద ఎత్తున పనులు కల్పించి సకాలంలో చెల్లింపులు జరిగేలా చేయాలని కోరారు. ఫారం పాండ్లు జిల్లా యొక్క టార్గెట్ మరియు మండలాల యొక్క టార్గెట్ తెలుసుకొని ఎన్ని మంజూరు చేశారు తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కంపోస్ట్ యూనిట్లు పెద్ద ఎత్తున పనులు జరపాలని కోరారు. పశువుల షెడ్ల నిర్మాణాలు ఇంత వరకు ఎన్ని మంజూర య్యాయి ఇంకా ఎన్ని అవ్వాలని తెలుసుకుని మంజూరు అయిన అన్ని పశువుల షెడ్డులు సకాలంలో పూర్తిచేసి అలాగే చెల్లింపులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో జరుగుతున్న బీటీ, సిసి రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## శివరాంపురం గ్రామంలో పొలం పిలుస్తోంది : ఏఓ శిరీషా



సాలూరు జనవరి 6 ప్రభాతవార్త :

సాలూరు మండలం శివరాంపురం గుమడాంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏఓ శిరీషా ఆధ్వర్యంలో నిర్వహించగా సహాయ వ్యవ సాయ సంచాల కులు జి.సత్యవతి పాల్గొన్నారు. ఆమె వ్యవసాయంలో అధిక యూరియా వాడకంపై అనర్థాలు ఇంకా నానో యూరియా ఉపయోగాలు తెలిపారు. ఏఓవ్యవసాయ యాంత్రీకరణలో డ్రోన్ ఉపయోగం గురించి క్లారిటీ ఇచ్చారు. అనంతరం మొక్కజొన్న పంటలో నానో యూరియా పిచికారి చేయడం వలన ప్రయోజనాలు అలాగే అక్కడ రైతు పొలంలో నానో యూరియా పిచకారి చేయించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు :వల్లంపూడి ఎస్సై సుదర్శన్



వేపాడ ,జనవరి 6,ప్రభాతవార్త

మండలంలోని కుమ్మపల్లి జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియం త్రణ నిమిత్తం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు వల్లంపూడి ఎస్సై ఎస్ సుదర్శన్ తెలిపారు. కొత్తవలస దేవరాపల్లి ఆర్ అండ్ బి రహదారి లో కొమ్మపల్లి జంక్షన్ వద్ద మలుపు ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నందున వాహనాలు వేగాన్ని తగ్గించడానికి భారీ వాహనాల ట్రైర్లను, డ్రమ్ములను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు ఏఎస్ఐ బొబ్బిలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



కురుపాం,జనవరి 6, ప్రభాతవార్త:

గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ,మెరుగైన ఆరోగ్య అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డా.టి.జగన్ మోహనరావు సూచించారు. నీలకంఠాపురం, మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం సందర్శించి అక్కడ నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. గర్భిణీ, శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని ఆరోగ్య తనిఖీ వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఎంసిపి కార్డులో పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. ఏ ఏ ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షణకు టీకాలు వేస్తున్నామో అవగాహన కల్పించి షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయాలన్నారు. ప్రతీ గర్భిణీ ని కాన్పు సమయానికి ముందుగా ఆసుపత్రిలో చేర్చేలా జాగ్రత్త పడాలన్నారు. సర్వే సమగ్రంగా నిర్వహించి క్యాన్సర్ లక్షణాలు గుర్తించే లక్ష్యంగా ఎన్సిడి మరియు 4డి లు గుర్తించేందుకు ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ సకాలంలో చేపట్టి వ్యాధి నిర్ధారణ జరిపి,నిర్ణీత లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు,సిబ్బంది హాస్టల్స్ సందర్శిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలని,సిక్ రూమ్,సిక్ రిజిస్టర్స్ నిర్వహణపై పరిశీలించాలన్నారు. మారుమూల,గిరిశిఖర గ్రామాల్లో మందులు,వైద్య పరీక్షల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ స్థాయిలో ఏ చిన్న అనారోగ్య సమస్య తలెత్తినా ఆశలు, సిహెచ్.డబ్ల్యుకు వెంటనే తెలియజేయాల న్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ పిహెచ్సీ లో మందుల లభ్యత,ల్యాబ్ పరిశీలించి అక్కడ రోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా కెఎంకె. వల్లి, డా సిహెచ్. వెంకటేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ క్యాలెండర్ ఆవిష్కరణ



దత్తరాజేరు, జనవరి 6 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ తరపున నూతన క్యాలెండర్. ను మండలపరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ కుమార్ సిబ్బందితో కలిసి మంగళవారం ఆయన రూములోక్యాలెండర్.ను ఆవిష్కరణ చేశారు నూతన సంవత్సరంలో అందరికీ విజయాలు కలిగి ఉద్యోగ సిబ్బందికి పదోన్నతులు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ.వో శివాజీ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ నవీన్ టైపిస్ట్ రవి పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నెల్లిమర్ల, జనవరి 6, ప్రభాతవార్త

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లాన రాము నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వలిరెడ్డి గిరిబాబు డిమాండ్ చేశారు. సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ సంఘం రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు జరుగుతున్న దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా డిసిసిబి నెల్లిమర్ల, గుర్ల బ్రాంచీల పరిధిలోని ఉద్యోగులు మంగళవారం గుర్ల డిసిసిబి బ్రాంచ్ వద్ద గిరిబాబు ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులను ప్రదర్శించారు. పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రామనాయుడు గిరిబాబు మాట్లాడుతూ జీవో 36 ను అమలు చేయాలని డి ఎల్ ఎస్ ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లింపు చేయాలని వారు డిమాండ్ చేశారు. రామ నాయుడు, గిరిబాబు లతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యుడు మండల శ్రీను, బెల్లాన గౌరీ నాయుడు, ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు రామనాయుడు, గిరిబాబు తెలిపారు.

## రాజముద్రతో రైతులకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ



పాచిపెంట జనవరి,6 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతులుకు రీ సర్వే చేసి రాజముద్ర తో రైతులకు పట్టాలు పంపిణీ చేసిన ఘనత సీఎం దక్కిందని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో ఈనెల రెండవ తేదీ నుండి మండలంలో గల రెవెన్యూ గ్రామాల్లో ఈ సర్వే అయినా భూములకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా మండలంలో మాత మూరు గురువు నాయుడుపేట గ్రామాల్లో మంగళవారం రైతులకు పాస్ పుస్తకాలు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ చేతుల మీదగా పంపిణీ చేశారు. మాతమూరులో 334 పాస్ పుస్తకాలు గురువు నాయుడుపేట గ్రామంలో 370 పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షులు కే.రవీంద్ర, డిప్యూటీ తహసిల్దార్, రంగారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ డి.రమణ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



సాలూరు జనవరి 6 ప్రభాతవార్త

ఏపీ గవర్నమెంట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు పట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయిలో "సంక్రాంతి పండగ సంబరాలు" నిర్వహిం చారు. అందులో భాగంగా నృత్య పోటీలు జానపద, గిరిజన సంస్కృతి, సాంప్రదాయ దేశభక్తి వంటి ప్రాతిపదిక రంగాలలో నృత్య పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ ప్రోగ్రాం ఎండిఓ గొలపల్లి పార్వతి పర్యవేక్షణలో జరగగా క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయిని జ్యోతి, ఎంఈఓ వెంకట్రావ్ ఇంకా సీనియర్ ఉపాద్యాయులు కెవి సత్యనారా యణ మాష్టార్ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు అధిక డిఎపి వినియోగించడంతో జింకు లోపాలు



పాచిపెంట, జనవరి 6,ప్రభాతవార్త

అధిక డిఏపి లేదా ఇతర కాంప్లెక్స్ ఎరువులు వినియోగం వలన మొక్కజొన్న పంటలో జింక్ లోపాలు కనిపిస్తున్నాయని మోతాదుకు మించి భాస్వరం ఎరువులు వాడకూడదని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో కేసలి గ్రామం లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మోతాదుకి మించి రసాయన ఎరువులు వాడకూడదని అధిక యూరియా వలన పురుగులు తెగుళ్ల ఎక్కువగా ఆశించడమే కాకుండా ప్రత్యుత్పత్తి దశలో మార్పులు కలిగి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు మొక్కజొన్న పూర్తి అయిన వెంటనే నవధాన్యాలు చల్లుకోవాలని 40 రోజులు తర్వాత కలియ దున్నుకుంటే భూసారం మెరుగుపడుతుందని మూడు నాలుగు సంవత్సరాల పాటు ఇలా చేయడం ద్వారా స్థిరమైన దిగబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ కుమార్ పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యం : కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

గరుగుబిల్లి జనవరి 6 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలోని ఎర్రన గుడి జంక్షన్ వద్ద మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ గరుగుబిల్లి మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం పార్టీ నాయకులు, కార్యకర్తల ముఖ్య బాధ్యత అని స్పష్టం చేశారు. మండల, గ్రామ స్థాయి నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పార్టీ బలం పెంచేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, 100 శాతం కూటమి అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. పార్టీ అభివృద్ధి, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ అంబటి రాంబాబు, నాయకులు సత్యనారాయణ, సింహాచలం, తవిటి నాయుడు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు పూర్ణచంద్రరావు, దివాకర్, షేక్ యాసిన్, జగదీష్, గరుగుబిల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విమానాశ్రయంపై రాజకీయ డ్రామా అవసరం లేదు : ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు

నెల్లిమర్ల, జనవరి 6, ప్రభాతవార్త

భోగాపురం విమానాశ్రయంపై రాజకీయ డ్రామా అవసరం లేదని ఎమ్మెల్సీ డా.పి.వి.వి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) వ్యాఖ్యానించారు. మండలంలోని మొయిద లోని తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లా డారు భోగాపురం విమానాశ్రయం విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలుసునని ప్రజలను ఎవరూ మభ్యపెట్టలేరని ఆయన స్పష్టం చేశారు.భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో మొదటి విమానం ల్యాండ్ కావడం అనేక సంవత్సరాల సంకల్పానికి వచ్చిన ఫలితమని ఆయన తెలిపారు.2019 ఎన్నికల లబ్ధి కోసంఅప్పటి సీఎం చంద్రబాబు కేవలం శంకుస్థాపన చేసి"మేమే చేశాం" అన్న భావన కల్పించే ప్రయత్నం చేశారని డాక్టర్ సురేష్ బాబు విమర్శించారు. ఎన్నికల అనంతరం సీఎం హోదాలోవైఎస్ జగన్ మోహన్ రెడ్డి భోగాపురం విమానాశ్రయంపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన వివరించారు. జగన్మోహన్ రెడ్డి అప్పట్లో కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరిపి, అన్ని అనుమతులు సాధించారని, భూ సేకరణలో న్యాయ చిక్కుల పరిష్కారం చేశారని వివరించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చేశారని,పునరావాసం కల్పించారని, ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. 2020 ఏప్రిల్‌లో విమా నాశ్రయ నిర్మాణ ఒప్పందం జరిగిందని, 2021 మేలో భూ స్వాధీన ప్రక్రియ జరిగిందని, 2022 నవంబర్‌లో కోర్టు కేసుల పరిష్కారం జరిగాయని అన్నారు. 2023 జనవరి నాటికి భూ సేకరణ పూర్తి అయిందని, 2023 మే 3న జగన్ మోహన రెడ్డి చేతుల మీదుగా అధికారిక శంకుస్థాపన జరిగిందని డాక్టర్ సురేష్ బాబు వివరించారు. 2026 నాటికి పూర్తి చేస్తామని అప్పుడే స్పష్టత నిచ్చారని చెప్పారు. నిర్మాణ పనులను ప్రముఖ సంస్థ జీఎంఆర్‌కు అప్పగించడం జరిగిందని, శంకుస్థాపన తర్వాత శరవేగంగా పనులు జరిగాయని ఆయన తెలిపారు.ఇంత చేశాక కూడాచంద్రబాబు సర్కార్ క్రెడిట్ చోరీకి ప్రయత్నించడం బాధాకరమని సురేష్ బాబు అన్నారు.ప్రజలకు నిజాలు తెలుసని, వాళ్లను మభ్య పెట్టడం ఎవరి వల్ల కాదని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయంవైఎస్ జగన్ సంకల్ప ఫలితమని, ఆ సంకల్పం నేడు రూపం దాల్చడం అందరికీ గర్వకారణమని డా.సురేష్ బాబు పేర్కొన్నారు.

## పాస్‌బుక్‌లు పంపిణీ



కంచిలి, జనవరి 6, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన భూమి యొక్క పాసుబుక్‌లను రైతులకు పంపిణీ చేశారు. మంగళవారం కంచిలి మండలంలో రైతులకు అందించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అన్ని విధాల ఆదుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ముద్రించిన పాసుబుక్‌లు పార్టీ పాస్‌బుక్‌లుగా ఉన్నాయని కూటమి ప్రభుత్వం అలా కాకుండా ప్రభుత్వ రాజముద్రతో పాస్‌బుక్‌లను ముద్రించి రైతులు అందజేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఐటీడీపీ కంచిలి మండల అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, బొడ్డ హరిబాబు, గరిబుట్టి మన్మధరావు, రౌతు లక్ష్మీనారాయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి

### -మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం -సీతంపేటలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి వెల్లడి



సీతంపేట, జనవరి 6 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాలలో డోలీరహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేటలో రూ.19 కోట్ల నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రతి గిరిజన నియోజక వర్గంలో ఒక 100 పడకల ఆసుపత్రి ఉండాలనే లక్ష్యంతో ఈ భవనానికి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసినప్పటికీ, మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశామని మంత్రి గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ప్రవేశపెట్టిన మన్యం హెల్పింగ్ హాండ్స్‌ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. సేవా దృక్పథం ఉన్న వ్యక్తులు వాలంటీర్లుగా ఆసుపత్రికి వచ్చే నిరక్షరాస్యులైన గిరిజనులకు, వృద్ధులకు సహాయం అందించడం అభినందనీయమని ఆమె కలెక్టర్‌కు అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు దుస్థితి వల్ల రోగులను డోలిమోతలు తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. మన్యం జిల్లాలో ఇప్పటికే అనేక కొత్త రహదారులను మంజూరు చేశామన్నారు. మన్యం జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతోందని, వచ్చే నెలలో సాలూరులో నూతన ఆసుపత్రిని ప్రారంభించబోతున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఐటీడీఏ పీవో పవర్ స్వప్నల్, టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు తేజావతి, టిడిపి ఇన్‌చార్జ్ పడాల భూదేవి, ఏఎంసీ చైర్మన్ సంధ్యారాణి, డి సి హెచ్ ఎస్ నాగభూషణరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్రీకన్య, ఎంపీడీవో బీబీ మిశ్రా, ఇమరక పవన్, సవరతోట ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



మెళియాపుట్టి, జనవరి 6 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం కోసమాల మరియు వసుంధర గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలన చేసి రైతులకు యాజమాన్య పద్ధతులపైన తగిన సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటలో ఎరువుల యాజమాన్యం అలాగే పురుగుల యాజమాన్యం గురించి తెలిపారు. మొక్కజొన్న పంటలు బాల్యదశ నుంచి కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. కత్తెర పురుగు ఆశించిన పంట పొలాలకు వేప నూనె ఒక లీటరు మరియు యమామెట్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఎరువులు యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి రబీలో పండించే మినుము, పెసర, వరి మరియు నువ్వులు తదితర పంటలపై అవగాహన కల్పించారు. అలాగే మండలంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువులు కావలసిన రైతులు స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకుల్ని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి ఎరువులను పొందవచ్చని తెలిపారు. తదుపరి రైతు సోదరులందరూ కూడా రబీలో ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇ-పంట చేసుకున్న రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నాయకులు క్రాంతి, జరిత, రైతులు ధర్మారావు, సింహాచలం, తిరుపతిరావు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ రీసర్వే



కోటబొమ్మాళి, జనవరి 6 (ప్రభాతవార్త):

రైతులు మేలు కోరే కూటమి ప్రభుత్వం భూ రీసర్వే జరుపుతుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం మండలం కిస్టుపురం గ్రామంలో భూ రీసర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడో 1992 సంవత్సరంలో భూ రీసర్వే జరిగిందని ప్రస్తుతం అధునాతనమైన సాంకేతిక నైపుణ్యంతో రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ భూ సర్వేని రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ ఎం.కృష్ణమూర్తి, దేశం నేతలు ముత్యాలరాజు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షలు సాయం

### మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 6 (ప్రభాతవార్త):

శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, దేవునల్తాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు గోపాలరావు ప్రమాదవశాత్తు వేట వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో మృతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ పరిహారంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, లేబర్ డిపార్ట్మెంట్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇవ్వడమే తమ బాధ్యత అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.


## పాతపట్నం నియోజకవర్గంలో రూ.22.862 కోట్లతో 54 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 6 (ప్రభాతవార్త):

నియోజకవర్గంలో ప్రజలకు విస్తృతంగా వైద్యసేవలు అందజేయాలనే దృఢ సంకల్పంతో 54 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా పలు ఆసుపత్రుల భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.22.862 కోట్ల వ్యయంతో కొత్తగా 54 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వీటిలో విలేజ్ హెల్త్ క్లినిక్స్, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్, ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల భవన నిర్మాణాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయిన అనంతరం నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమగ్ర ఆరోగ్య దృష్టితో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య మౌళిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు భాగంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సదుపాయాల బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ కీలకమైన ఆరోగ్య మౌళిక వసతుల అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్‌కి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ప్రజాపక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధాన ధ్యేయమని, పాతపట్నం నియోజకవర్గాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడానికి నిరంతర కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం



వీరఘట్టం, జనవరి 6 (ప్రభాతవార్త):

మండలంలోని చేపట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పనులతో పాటు జలశక్తి జన భాగీదారీ కింద చేపట్టిన పనులను కేంద్ర బృందం మంగళవారం తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా వారి బృందం మండలంలోని తలవరం, తెట్టంగి, కుమ్మరిగుంట, బిటివాడ, వండవ చిదిమి, పివిఆర్ పురం చినగోర, మూలలంక, నడుకూరు, నడిమికెల్ల గ్రామాల్లో ముమ్మర తనిఖీలను చేపట్టారు. ఈ మేరకు ఏ ఏ పనులు చేపట్టారు, ఎంత మేరకు జరిగాయి, నాణ్యత ఎంత, ఖర్చు పెట్టింది ఎంత, తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ పనులను పరిశీలించిన అనంతరం వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ నోడల్ ఆఫీసర్ వి.సుగుణకర రావు, డీఈవో సంతోష్ కుమార్, ఏపీడీ జె.శ్రీహరిరావు, టి.త్రివిక్రమరావు (పార్వతీపురం) ఏపీఓ, ఏపీవో జి.సత్యం నాయుడు, వి.కృష్ణ ప్రసాద్ తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే టీడీపీ లక్ష్యం -శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, జనవరి 6 (ప్రభాతవార్త)

టీడీపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రటరీల కోసం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ పలు సూచనలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకు వెళ్లడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రజలకు అందేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, వాటిని ప్రజలకు వివరించగలిగే విధంగా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్రమశిక్షణతో పని చేస్తే రానున్న కాలంలో మరింత ప్రజాభిమానం పొందగలమని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

## బాల బాలికల సంరక్షణే ధ్యేయం



వీరఘట్టం, జనవరి 6 ప్రభాతవార్త

బాల బాలికల సంరక్షణే ధ్యేయమని, ఆ దిశలోనే శక్తి టీమ్ పని చేస్తోందని ఏఎస్ఐ జి.ఝాన్సీ భాయి అన్నారు. మంగళవారం పాలకొండ డివిజన్ పరిధిలోని నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయపురం ట్రైబల్ వెల్ఫేర్ హైస్కూలు, పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్, ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్‌కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునన్నారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన, పోక్సో చట్టం, శక్తి యాప్, వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, హెచ్ సి ప్రకృతాంబ, కానిస్టేబుల్స్, ఏ.రాము, శోభారాణి పాల్గొన్నారు

## సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు



పాతపట్నం, జనవరి 6 ప్రభాతవార్త:

రాష్ట్ర జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆదేశాలపై పాతపట్నం మండల న్యాయ సేవ అధ్యక్షురాలు మరియు జూనియర్ సివిల్ జడ్జి (నరసన్నపేట ఎఫ్ఎసి) ఎస్.వాణి సూచనలపై మంగళవారం స్థానిక సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు స్వామి వివేకానంద వారి జయంతి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా యువత యొక్క అభివృద్ధి, డ్రగ్స్ నిరోధం అంశాలపై ఈ సదస్సును నిర్వహించారు. యువత ఉన్నత విద్యలను అభ్యసించి మంచి మార్గంలో వారి జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, స్వామి వివేకానంద చెప్పిన విధంగా ఉక్కు కండరాలతో కూడిన యువత దేశ అభివృద్ధికి మూల స్తంభాలని, అదేవిధంగా వ్యసనాలకు, మత్తు పదార్థాలు మరియు మారకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోర్టు సూపరింటెండెంట్ టివి రమణ, న్యాయవాదులు యుగంధర్, దాలయ్య, వసతి గృహ వార్డెన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్పు బాలకృష్ణమ్మ బాట ఆదర్శనీయమైనది



కవిటి, జనవరి 6 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఉపాధ్యాయ ఉద్యమ కెరటమై ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగు నింపిన మార్పు బాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయమని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. మండల కేంద్రంలో మార్పు బాలకృష్ణమ్మ 13వ వర్ధంతి సభ ఏపీటీఎఫ్ 1938 మండల శాఖ ఆధ్వర్యంలో జరిగింది. మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి మార్పు వారి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. మార్పు బాలకృష్ణమ్మ ఉపాధ్యాయ ఉద్యమ నేతగా నేటి ఉపాధ్యాయుల స్థితిగతులను పెంచడానికి చేసిన కృషి వక్తలందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బల్లెడ బాబురావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మొగలిపురి డిల్లేశ్వరరావు, కవిటి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెయ్యిల విశ్వనాథం, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బల్లెడ లక్ష్మణమూర్తి, ఆనింగి నాగేశ్వరరావు, భగవాన్, మురళి ప్రకాష్, గేదెల జానకిరావు ఏపీటీఎఫ్ అధ్యక్షులు బి.ధర్మారావు, బి.శ్రీరామ్మూర్తి, శమల్ల రాజబాబు, కొత్తపల్లి రంగారావు, మొర్రి గోపి, జల్లు విజయలక్ష్మి, శ్రీమణి, కృష్ణ భారతీదేవి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

## లోక కళ్యాణార్థం నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం



ఆముదాలవలస, జనవరి 6, (ప్రభాతవార్త)

ఆముదాలవలస అయ్యప్ప స్వామి దేవాలయంలో 4 రోజులుగా భక్తిశ్రద్ధలతో నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగ మహోత్సవం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, అయ్యప్ప స్వామి ఆలయం అర్చకులు అరవెల్లి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మంగళవారం ఆముదాలవలస అయ్యప్ప స్వామి సన్నిధానంలో గత నాలుగు రోజులుగా నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగ పూజలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల కుజదోషం, కాలసర్ప దోషం, ఏలినాటి శని దోషం తొలగి, ఉద్యోగం, సంతాన ప్రాప్తి కలుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. సమావేశంలో దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, 40 మంది దంపతులతో పూజలు నిర్వహించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీతా, విద్యాసాగర్ పరిసర ప్రాంతాలకు చెందిన దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎక్కల గ్రామంలో రహదారి పనులు ప్రారంభం



కంచిలి, జనవరి 6 ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌బాబు సహకారంతో కంచిలి మండలం ఎక్కల గ్రామంలో 24 లక్షలతో మంజూరైన గ్రామ ప్రధాన రహదారి పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, బుడ్డెపు కామేశ్వర్ రెడ్డి, బొడ్డ హరిబాబు, వాసాల రమేష్ రెడ్డి, పైల సూర్యనారాయణ (మాజీ సర్పంచ్), మద్దిలి ఆనంద్, కాతిల చందు, జీరు లోకనాధం, కొంతల శివ, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం మండలం టి.బరంపురం పంచాయితీ శాసనం, అరకభద్రలలో రాజముద్రతో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. మండలంలో తహశీల్దార్ వెంకటరావు ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లోపింటి పద్మనాభం, డి.కామేశ్వరరావు, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు పి.బాబ్జీ, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావులు పాల్గొన్నారు. రాజముద్ర పాస్ పుస్తకం రైతులకు ఉపయోగం గూర్చి వివరించడం జరిగింది. ఆర్ఐ చిరంజీవి, విఆర్ఓలు ధర్మారావు, బాబూరావు, గణపతి, రైతులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు



రణస్థలం, జనవరి 6 ప్రభాతవార్త :

యూరియా కొరతపై వస్తున్న అపోహలను నమ్మవద్దని, రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి డి.విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని కోష్టలో గల శ్రీ శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ ఎరువులు దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం రైతులకు ఎరువులను విక్రయించాలని ఆయన దుకాణ యజమానికి సూచించారు. అలాగే ఎరువులు రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎరువులు ధరలు నియంత్రణలో లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో వై.రాజశేఖర్ ఉన్నారు.

## రహదారి పై కళాశాల విద్యార్థుల వీరంగం

### -గుంపులుగా ఒకరిపై ఒకరు దాడులు -సినిమా ఫైటింగ్‌లను తలపిస్తున్న విద్యార్థులు -త్రిబుల్ రైడింగ్‌తో రెచ్చిపోతున్న ఆకతాయిలు



సంతబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త

నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం మెయిన్ రోడ్డుపై వీరంగం సృష్టించారు. బస్టాండ్ ఎదురుగా నడిరోడ్డుపై గుంపులుగా ఒకరికొకరు దాడులు చేసుకోవడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. విద్యార్థులలో ఎక్కడ ఏ గొడవ తలెత్తిందో తెలియదు గానీ నడిరోడ్డుపై రౌడీమూకల గుంపులుగా సినిమా మాదిరి దాడులు చేసుకోవడంతో చూస్తున్న స్థానికులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కొంతమంది స్థానికులు జోక్యం చేసుకున్నప్పటికీ విద్యార్థులు శాంతించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల జోక్యంతో విద్యార్థులు చెల్లాచెదురయ్యారు. ప్రతిరోజు కళాశాల విడిచిపెట్టే సమయానికి కొంతమంది ఆకతాయిలు బైకులపై త్రిబుల్ ర్యాష్ రైడింగ్‌లతో ప్రజలకు భయాందోళన కలిగిస్తున్నారని సార్వత్రిక విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరగక ముందే పోలీసులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థులు రోడ్లపై గొడవకు గల కారణం కళాశాల యాజమాన్యం తెలుసుకొని ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే మరి.

# శ్రీకాకుళం వార్త



## రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుడిగా రావాడ సీతారాం



రణస్థలం, జనవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కమీషన్ సభ్యుడిగా రావాడ సీతారాం నియమించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీచేసింది. సీతారాం నియమకంపై ఎచ్చెర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు డొంక సవరయ్య, రణస్థలం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుంగ వెంకటరమణ, లింగాల రామకృష్ణ, నిడిగింట్ల రమణ, దువ్వాన సంతోష్, బాణాల ఉమామహేశ్వరరావు, కేత రామకృష్ణ, కుప్పిలి పోలయ్య, గండి సురేష్ హర్షం వ్యక్తం చేస్తూ, ఎస్సీ కమీషన్ సభ్యులు సీతారాంకు వారు అభినందనలు తెలియజేసారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



ఆమదాలవలస, జనవరి 6 (ప్రభాతవార్త)

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆముదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్‌రావు తెలిపారు. ఆమదాలవల పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్ వివరాలను పరిశీలించారు. మండలంలో పలు దుకాణాల్లో కాంప్లెక్స్ ఎరువులు 22.90 మెట్రిక్ టన్నులు, పోటాష్13.3 మెట్రిక్ టన్నులు, యస్.యస్.పి 21.95 మెట్రిక్ టన్నులు, డీ.ఏ.పి 6.55 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులు కావలసిన రైతులు సంబంధిత ఆధారాలు సమర్పించి ఎరువులు పొంద వచ్చునన్నారు. ఎరువులు ఎంత నిల్వ ఉన్నాయో వివరాలను స్టాక్ బోర్డులో ప్రదర్శించాలని డీలర్లకు సూచించారు. ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆధార్ డ్రైవ్ సెంటర్‌ను సందర్శించిన ఎంపిడిఓ



పాతపట్నం, జనవరి 6 ప్రభాతవార్త:

స్థానిక సెయింటెన్స్ స్కూల్లో మంగళవారం నిర్వహించిన ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను ఎంపిడిఓ హెచ్‌వి రమణ మూర్తి సందర్శించారు. విద్యార్థులకు మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ (ఎంబియు) తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి.కృష్ణారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అస్సాం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి స్వగ్రామంలో ఘనస్వాగతం



సంతబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త

అస్సాంలో చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి సంతబొమ్మాళి మండలం కోటపాడు గ్రామానికి కోత రవి (ఐఏఎస్) మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పరిసర గ్రామ ప్రజలు, చిన్ననాటి స్నేహితులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే దండుగోపాలపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కూడా రవిని మర్యాద పూర్వకంగా కలిశారు. కోత మధుసుధనరావు, కోత ధర్మారావు, కోత సతీష్, పొందల రామకృష్ణ, అట్టాడ తిరుపతిరావు, మార్పు నాగభూషణ, అరింగి వసంతరావు, చాట్ల అప్పలరాజు, చాట్ల అప్పలస్వామి, లమ్మత చక్రవర్తి, వాడరేవు ప్రసాద్, అందవరపు నాగేశ్వరరావు, కోటపాడు బృందావనం యూత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### జిల్లావ్యాప్తంగా నృత్యపోటీల నిర్వహణ - సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా పోటీలు -నృత్య పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు -అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



వీరఘట్టం, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 'సంక్రాంతి సంబరాలు 2026' పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నృత్య పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లాలోని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీలు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ పోటీలను రెండు కేటగిరీలలో నిర్వహించాలని, పిల్లల విభాగం (15 సం.ల లోపు వయస్సు గల వారు) మరియు జనరల్ విభాగం (15 సం.ల కంటే ఎక్కువ వయస్సు గల వారు) కింద నిర్వహించబడాలని తెలిపారు. ఈ నృత్య పోటీల్లో సినిమా నృత్యాలకు ఖచ్చితంగా అనుమతి లేదని, కేవలం గిరిజన నృత్యాలు, జానపద నృత్యాలు మరియు దేశభక్తి నృత్యాలు మాత్రమే ప్రదర్శించవలసి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మొదట మండల స్థాయిలో పోటీలను జనవరి 7 లోగా నిర్వహించాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. మండల స్థాయి విజేతల వివరాలను అదే రోజున నిర్దేశించిన ప్రొఫార్మాలో జిల్లా నోడల్ అధికారికి ఎంపీడీఓలు సమర్పించాలని తెలిపారు. మండల స్థాయి విజేతలకు జిల్లా స్థాయి పోటీలు జనవరి 9వ తేదీన మధ్యాహ్నం 3:00 గం.లకు నిర్వహించబడతాయని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.5,000లు, ద్వితీయ బహుమతి రూ.2,500లు, తృతీయ బహుమతి రూ.1,500లు అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు గాను జిల్లా పాఠశాల విద్యా అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అందరూ ఎంపీడీఓలు, ఎంఈఓలు మరియు సాంస్కృతిక కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. మండల స్థాయి నుంచి ప్రతిభావంతులైన కళాకారులు పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## మందులు లేని సమాజమే లక్ష్యం

### నేచురల్ వెల్నెస్ శిబిరంలో డా.ఈమని శ్రీనివాసరావు -పాతపట్నంలో నేచురల్ వెల్నెస్ ఆరోగ్య శిబిరం



పాతపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీ నీలమణి దుర్గ చిల్డ్రన్స్ క్లీనిక్ నందు దొర పార్వతీశం, సింగుపురం నీలయ్యా మరియు సింగుపురం హిమగిరిలు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేచురల్ వెల్ నెస్ ఆరోగ్య శిబిరం ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది. ఈ వెల్నెస్ శిబిరాన్ని ముఖ్య అతిథిగా, వక్తగా విచ్చేసిన ప్రముఖ న్యూట్రిషనిస్ట్, వెల్నెస్ ఎక్స్‌పర్ట్ డాక్టర్ ఈమని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మందుల కంటే సహజ సిద్ధమైన జీవనశైలి మరియు సరైన పోషకాహారం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. ప్రకృతి సిద్ధమైన ఆహార అనుబం ధాల (అడ్వాన్స్ నేచురల్ ఫుడ్ సప్లిమెంట్స్) ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ఎలా నివారించవచ్చో రోగులకు వివరించారు. మారుతున్న జీవనశైలిలో పోషకాహారం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే మార్గాలను డాక్టర్ శ్రీనివాసరావు వివరించారు. స్థానిక ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన దొర పార్వతీశం, సింగుపురం నీలయ్య, హిమగిరిను అభినందించారు. ఈ శిబిరంలో పాతపట్నం మరియు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని నిపుణుల సలహాలు పొందారు. నీలమణిదుర్గ చిల్డ్రన్ క్లీనిక్ నిర్వాహకులు డాక్టర్ మంచు మదన్ మోహన్ ఈ శిబిరానికి వచ్చిన వారికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారని, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## 8న కొరసవాడలో ఉచిత వైద్య శిబిరం



పాతపట్నం, జనవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని కొరసవాడలో అమ్మ మెడికల్ కేర్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ శ్రీకాకుళం వారిచే ఈ నెల 8వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్ నల్లి నరేష్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కావున పాతపట్నం మండల పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమ్మ మెడికల్ కేర్ వారు తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకముల వ్యాధులకు ఉచితంగా తనిఖీ చేసి మరియు బిపి, షుగర్, ఈసీజీ, టుడీ ఈకో (హార్ట్ స్కాన్) ఉచితంగా చేయబడుతుందని, అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. కావున పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరానికి వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## విద్యార్థులకు రక్షణగా శక్తి యాప్‌ఎస్ఐ పీ.వెంకటలక్ష్మి



గాజువాక,జనవరి 6(ప్రభాతవార్త

విద్యార్థులు, ముఖ్యంగా బాలికల రక్షణకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని దువ్వాడ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ పీ.వెంకటలక్ష్మి అన్నారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట జెడ్పీ హైస్కూల్‌లో 9, 10 తరగతులకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు శక్తి యాప్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శక్తి యాప్‌తో పాటు శక్తి వారియర్స్ గ్రూపుల ద్వారా ఆకతాయిల ఆగడాలు, సంఘవ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చన్నారు. ఆపదలో ఉన్న బాలికలు, విద్యార్థులకు పోక్సో చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని, చట్టంలోని నిబంధనలు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐలు వినయ్, హేమసుందర్ మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పినాకిల్‌లో అధిక రక్తపోటుపై విజయం పుస్తకావిష్కరణ

ఆరిలోవ, జనవరి 6, ప్రభాతవార్త



అధిక రక్తపోటును సమర్థవంతంగా నియంత్రణలో ఉంచడానికి ఉపయోగపడే సలహాలను, సూచనలను అందించే అధిక రక్తపోటుపై విజయం అనే పుస్తకాన్ని పినాకిల్ హాస్పిటల్‌లో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్‌సి సిన్హా, పినాకిల్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ కేవీ ప్రసాద్, డాక్టర్ జివి రెడ్డి కలిసి మంగళవారం పినాకిల్ హాస్పిటల్స్‌లో ఆవిష్కరించారు. పినాకిల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కడియాల రాంప్రసాద్ రచించిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో హృద్రోగ నిపుణులు పలు సూచనలు అందించారు. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోకపోతే గుండె వ్యాధులు, మూత్ర పిండాల వ్యాధులు ప్రబలు తాయని అన్నారు. ఈ వ్యాధి వంశపారపరంగా లేదా జీవనశైలి లోపం వలన ఎక్కువగా విజృంభిస్తాయని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి నియంత్రణలో ఉంచుకోవడానికి అవసరమయ్యే సూచనలు డాక్టర్ కడియాల రాంప్రసాద్ ఈ పుస్తకంలో పొందుపరిచి ఉన్నాయని తెలిపారు. ఇది ప్రతి ఇంటా ఉంచుకోవలసిన పుస్తకం అని, ఈ పుస్తకంలో అంశాలను అవగాహన చేసుకుని అనుసరిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అక్రమ మద్యం పట్టివేత

ఆనందపురం, జనవరి 6, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, గంభీరం పంచాయితీ కల్లివానిపాలెం యాతపేటలో దాడి చేసిన ఆనందపురం పోలీసులు అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆనందపురం పి.శివ తన సిబ్బందితో కలిసి కల్లివానిపాలెం దుర్గ పాన్ షాప్లో తనిఖీ చేయగా 16 మద్యం సీసాలు లభ్యం కాగా స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడు ఉప్పాడ రమేష్ పై కేసు నమోదు చేసి ఎస్ఐ శివ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 72వ వార్డులో పందుల రాజ్యం.. అధికారులు నిద్రలో!



గాజువాక,జనవరి 6,ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జోన్-6 పరిధిలోని 72వ వార్డు ప్రజారోగ్యానికి ప్రమాదకర ప్రాంతంగా మారింది. రహదారులు, గల్లీలు, డ్రైన్లు మాత్రమే కాకుండా ఇళ్లలోకి దూరే స్థాయిలో పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నా జీవీఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టే వ్యవహరిస్తున్నారు. జీవీఎంసీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలే పందులకు శాశ్వత కేంద్రాలుగా మారాయి. చెత్తను రోడ్లపై చిందర వందర చేస్తూ పరిసరాలను దుర్వాసనతో నింపుతున్నాయి. డెంగ్యూ, మలేరియా, లెప్టోస్పైరోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. "పందులు ఇళ్లలోకి వస్తున్నాయి.. పిల్లలను బయటకు పంపలేకపోతున్నాం. ఇదేనా జీవీఎంసీ పాల?"చెత్త కుండీలే పందులకు అడ్డాలు. ఫిర్యాదు చేసినా అధికారులు కనిపించరు. వ్యాధులు వస్తే బాధ్యత ఎవరిది? జోన్ కమిషనర్దా? హెల్త్ ఆఫీసర్దా?" అని వార్డ్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చెందుతున్నారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాగా సానిటరీ ఇన్స్పెక్టర్ పై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వార్డులో ఆయన జాడ ఎక్కడ కనబడం లేదని,విధులకు డుమ్మా కొడుతూ సొంత పనులు చక్క బెట్టుకుంటున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. పందులు పెంపకం దారులతో కుమ్మక్కయి నెల వారి వసూళ్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తాన్ని శానిటరీ సూపెర్వైజర్ లు పంచుకుంటున్నారని స్థానికులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. దింతో పారిశుధ్య పనులు నిర్వహించడంలో పూర్తిగా నిరక్ష ్యం వహిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడ సానిటరీ ఇన్స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, పందుల బెడదు నుంచి రక్షి ంచాలని కమీషనర్ ను స్థానికులు కోరుతున్నారు.

## నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి: ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

### గాజువాకలో నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం



గాజువాక, జనవరి 6,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో దాసరి పైడితల్లి గుడి వద్ద నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసు హాజరై మాట్లాడారు. నాయి బ్రాహ్మణ కులస్తులు రాజకీయంగా మరింతగా ఎదగాలని, వారి పిల్లలు ఉన్నత విద్యలో రాణించి సమాజంలో మంచి పేరు సంపాదించాలని ఆయన ఆకాంక్షి ంచారు. షీలానగర్‌లో నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల కోసం స్థలం కేటాయించాలని గతంలో పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేస్తూ, ఆ కలను తన హయాంలోనే నిజం చేస్తానని హామీ ఇచ్చారు. వాయిద్య కళాకారుల కోసం ప్రత్యేక స్థలం కేటాయించడంతో పాటు, అవసరమైన నిధులు కూడా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘ పెద్దలు, సిటీ అధ్యక్షులు దేవగుప్త రమేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆరిపాక పెంటారావు, టీడీపీ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు, పోలారావు, శ్రీనివాస్, సుబ్బారావు, గోవిందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు

ఆనందపురం, జనవరి 6, ప్రభాతవార్త



పండగ సందర్భంగా పేకాట, కోడి పందాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చింత వాసునాయుడు హెచ్చరించారు. మండలంలోని దుక్కవానిపాలెంలో మంగళవారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వాసునాయుడు మాట్లాడుతూ పేకాట కోడిపందాలు నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. సంక్రాంతి సందర్భంగా అటువంటివి ఎవరైనా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఎంతటి వారి పైనైనా చర్యలు చేపడతామన్నారు. పండగ సందర్భంగా ఇంటిళ్లపాది ఊరెళ్తే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగిన తమ దృష్టికి తీసుకొని రావాలని ఈ సందర్భంగా అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

పద్మనాభం,జనవరి 6, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో యూరియా కోసం రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ప్రస్తుతం రబీ సీజనులో వేసిన వరి, మొక్కజొన్న, చోడి పంటలను సాగుచేస్తున్నారు. అయితే ఈ పంటలకి యూరియా అవసరం ఉంది. ప్రభుత్వం యూరియాను అరకొరగా సరఫరా చేసింది. దీంతో రైతులు రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.మంగళవారం మద్ది రైతు భరోసా కేంద్రం వద్ద బారులు తీరారు. దీంతో అధికారులు పోలీసులు సహకారంతో యూరియాను రైతులకి సరఫరా చేసారు. అయితే యూరియాను అరకొరగా ఇవ్వడంతో రైతులు పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి అవసరమైన యూరియాను సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ దాతృత్వం

### సత్వరమే చర్యలు చేపట్టిన వైనం - మోసపోయిన మహిళకు న్యాయం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహారాణిపేట పోలీసులు మరోసారి తమ దాతృత్వాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఒక ఎఆర్ కానిస్టేబుల్‌ను నమ్మి సుమారు రూ.11 లక్షలు ఇచ్చి మోసపోయానని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని కలిసి తన బాధను వ్యక్తం చేసింది.. దీంతో సీపీ బాగ్చి బాధితరాలకు తగిన న్యాయం జరిగేలా చేయమని మహారాణిపేట సిఐ దివాకర్ యాదవ్‌ను ఆదేశించారు. దీంతో బాధిత మహిళ ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్‌ను కలుసుకున్నారు. ఈ మేరకు సీఐ అతనిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో 15 రోజుల వ్యవధిలోనే అతని వద్ద నుండి బాధితురాలికి రూ.11 లక్షలు ఇప్పించగలిగారు. ఈ మేరకు బాధితురాలు సీపీ శంఖబ్రత బాగ్చికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్యాయం జరిగిందని చెప్పగానే క్షణాల్లో స్పందించిన సీపీ ఆదేశాలతో తనకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిన ఎమ్మార్ పేట సిఐ దివాకర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విబి జీ రాంజీ పథకం అవగాహన కమిటీ ఏర్పాటు

పద్మనాభం, జనవరి 6, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విబి జీ రాంజీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి బిజెపి తరుపున జిల్లా స్థాయి కమిటీని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ నియమిం చింది. కమిటీ కన్వీనర్‌గా రాష్ట్ర బిజెపి వైద్య విబాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, కోకన్వీనర్లుగా రెడ్డిపల్లి శ్రీనివాసరావు, పి.కృష్ణారావు, సిరపు రామలక్షి ్మలను నియమిం చారు. అయితే వీరు త్వరలో గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరిగి ఈ పథకం ప్రాముఖ్యతపై ప్రజలకి వివరించనున్నారు.

## గ్రామ సేవలో ముందున్న యువకుడు - వర్రి షణ్ముఖరావు

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామానికి చెందిన యువకుడు వర్రి షణ్ముఖరావు గ్రామ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్య ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నారు. డిగ్రీ, పీజీ, ఎంబీఏ పట్టాలు పొందిన షణ్ముఖరావు తన వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి గ్రామాభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నారు. తన పుట్టినరోజులు వంటి వ్యక్తిగత సందర్భాలను కూడా గ్రామ సేవకు అంకితం చేస్తూ, చిన్నప్పటి నుంచేనా గ్రామం బాగుండాలి – నా గ్రామానికి మంచి పేరు రావాలి"అనే ఆలోచనతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇంతకు ముందు వాలంటీర్‌గా పనిచేస్తూ డోర్ టు డోర్ తిరుగుతూ గ్రామ ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ సేవలు అందించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండే యువకుడిగా ఆయనకు గ్రామంలో మంచి గుర్తింపు ఏర్పడింది. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా సహకరిస్తూ ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. యువతను చైతన్యవంతం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామస్థుల ఆదరణ పొందుతున్నారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు లంకవానిపాలెం గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో కూడా గుర్తింపు పొందుతున్నాయి.ఈ సందర్భంగా ప్రస్తుత సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. అదే సమయంలో వర్రి షణ్ముఖరావు ప్రజలకు దగ్గరగా ఉంటూ గ్రామాభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఇలాంటి సేవాభావం భవిష్యత్తులోనూ కొనసాగాలని, గ్రామ అభివృద్ధికి యువత బాధ్యతగా ముందుకు రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేసినట్లు తెలిపారు.గ్రామ ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు కలిగి గ్రామ సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించే యువకుడిగా షణ్ముఖరావుకు మంచి పేరు ఉంది. గ్రామాభివృద్ధిలో యువత పాత్రపై గ్రామస్థుల మధ్య జరుగుతున్న చర్చల్లో ఆయన పేరు ప్రస్తావనకు వస్తోంది.నేడు లంకవానిపాలెం గ్రామంలోనే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో కూడా షణ్ముఖరావు పేరు వినిపిస్తోంది. గ్రామానికి సేవ చేయాలనే తపన, సేవా భావన, ప్రజలకు దగ్గరగా ఉండే స్వభావం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు. ఉన్నత విద్యను వ్యక్తిగత ప్రయోజనాలకే కాకుండా గ్రామాభివృద్ధికి వినియోగించాలనే దృక్పథంతో ముందుకు సాగుతున్న యువకుడిగా వర్రి షణ్ముఖరావు గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటున్నారు.

## చైనీస్ మాంజాపై పూర్తి నిషేధం

### ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

సంక్రాంతి పండుగ వేళ చైనీస్ మాంజా అమ్మ కాలు, నిల్వ, రవాణా, వాడకంపై విశాఖ పట్నం పోలీస్ కమిషనర్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 ప్రకారం దీనిపై పూర్తి నిషేధం ఉందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో, చైనీస్ మాంజా వల్ల ప్రజల భద్రతకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని కమిషనర్ హెచ్చరించారు. ఈ సింథటిక్ దారం వల్ల ద్విచక్ర వాహనదారుల మెడకు తగిలి ప్రాణాంతక గాయాలు కావడం. గాలి పటాలు ఎగురవేసే క్రమంలో పిల్లల వేళ్లు తెగి తీవ్రంగా గాయపడటం. పక్షులు, ఇతర వన్యప్రాణులు ఈ దారంలో చిక్కుకుని మరణించడం జరుగుతుందని హెచ్చరించారు. చైనీస్ మాంజా భూమిలో కలిసిపోదని దీనివల్ల పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుందని, అంతేకాకుండా, ఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే విద్యుత్ షాక్, అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు.



విశాఖ నగరం అంతటా ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందనీ, చైనీస్ మాంజాను విక్రయించేవారు, నిల్వ చేసేవారు, రవాణా చేసేవారు, వాడేవారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పిల్లలు కేవలం సాంప్రదాయ కాటన్ (నూలు) దారంతో మాత్రమే గాలిపటాలు ఎగురవేసేలా తల్లిదండ్రులు చూడాలని, ప్రమాదకరమైన పదార్థాలను వాడకుండా తల్లిదండ్రులు దగ్గరుండి పర్యవేక్షి ంచాలని నగర పోలీసుల విన్నపం. "చైనీస్ మాంజా అనేది ఒక ప్రాణాంతకమైన వస్తువు, అది పండుగ ఆటవస్తువు కాదు. నిషేధాన్ని ఉల్లంఘించిన వారు కఠినమైన క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది,"అని పోలీసు కమిషనర్ గారు పేర్కొన్నారు. చైనీస్ మాంజా అక్రమ విక్రయాలు లేదా నిల్వల గురించి తెలిస్తే ప్రజలు డైల్ 112కు, నగర పోలీస్ కమిషనర్ వ్యక్తిగత నంబర్ 7995095799కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించండి. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది, మానవ ప్రాణాలకు ముప్పు కలిగించకుండా, ప్రకృతిని హాని చేయకుండా బాధ్యతాయుతంగా సంక్రాంతి పండుగను ఆనందముగా జరుపుకోవాలని పోలీసు కమిషనర్ బాగ్చి తెలియజేశారు.

## పరదేశమ్మ ఆలయంలో అన్నదానం

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త

తాటిచెట్ల పాలెం రైల్వే కాలనీ గ్రామ ఇలవేల్పు శ్రీ పరదేశమ్మ ఆలయంలో ప్రతి నెల మొదటి వారం కుంకుమ పూజ సందర్భంగా జరిగే అన్నదానంలో భాగంగా మంగళవారం టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ తాటిచెట్లపాలెం పరిసర ప్రాంతాలలో కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పరదేశమ్మ ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ప్రతి ఆలయంలో కుంకుమ పూజలు అర్చనలు సందర్భంగా ఇటువంటి అన్నదానాలు చేయటం వలన ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు దాడి శ్రీనివాసరావు కోశాధికారి జీరు శ్రీనివాసరెడ్డి, మాజీ కార్యదర్శులు నూనెల పోలారావు, జిఆర్‌కె రాజు ఆలయ ప్రతినిధులు సదరం నూకరాజు, పోలారెడ్డి, వానపల్లి నూకరాజు, నాగేశ్వరరావు, ఎడ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంజనేయ స్వామికి సింధూర అర్చన



విశాఖపట్నం జనవరి 6 ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యనగర్లో 2లో వేంచేసి యున్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారికి శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు సింధూర అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నిధి లో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయ ణం జరిగింది. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## చట్టపరి రక్షణకు మీడియా అవసరం ఎంతో ఉంది

### సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది

### -విశాఖ ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి -నిజ నిర్ధారణతో కూడిన వార్తల ప్రచారం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతుంది -ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని విశాఖ ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఏసీపీ మర్యాదపూర్వకంగా కలుసుకొని అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏసీపీ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకువస్తూ, చట్ట పరిరక్షణకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజా భద్రతకు సంబంధించిన అంశాల్లో రిపోర్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ కలుసుకొని డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజ నిర్ధారణతో కూడిన వార్తల ప్రచారం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతుందని, పోలీస్‌శాఖ, మీడియా మధ్య సమన్వయం మరింత బలపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సాయి, బొబ్బిలి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ నిపుణుల సలహాపై కాలుష్య నియంత్రణకు కో పాలిమర్ వాడడం సముచితం

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త



భారత దేశంలో పలు పట్టణాలతో పాటు విశాఖపట్నంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది. పోర్టు వల్ల బొగ్గు కాలుష్యం కొంతవరకు తగ్గినప్పటికీ పలు కారణాలతో నగరంలో కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కటక్ లోని సర్ఫేస్ పొల్యూషన్ సంస్థ నుండి మెటీరియల్ రప్పించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించి భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలకు సంబంధించి టెస్ట్ రిపోర్టు మరియు ఒక వినతి పత్రాన్ని జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శంకర్ నాయక్ కు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ మంగళవారం అందజేశారు. బొగ్గు ధూళి, ఇతర కాలుష్య కారకాలను నియంత్రించేందుకు కో పాలిమర్ వినియోగించడం సముచితంగా ఉంటుందని దీనివల్ల దుష్ఫలితాలు ఉండవని ఆంధ్రా యూనివర్సిటీ పర్యావరణ నిపుణులు పేర్కొన్నట్లు తెలిపారు. కటక్ నుండి తెప్పించిన డస్ట్ నిరోధక మెటీరియల్ను ప్రయోగశాలలో నిపుణులతో ఎనాలసిస్ చేయించిన వారిచ్చిన టెస్ట్ రిపోర్ట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మెటీరియల్ సేఫ్టీ బ్రోచర్ని కూడా అందజేశారు. కెమికల్స్ స్ప్రేయింగ్ వెనీరింగ్ ద్వారా కాలుష్యం అరికట్టగలమని ముఖ్యంగా ప్రజారోగ్యం దృష్ట్యా ఈ ప్రక్రియ అవసరమని డాక్టర్ షిరీన్ రహమాన్ వివరించారు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఈ విషయమై స్పందించి ముందుకు రావాలని ఆమె నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. కో పాలిమర్‌తో బొగ్గు డస్ట్ పొల్యూషన్ బాగా తగ్గుతుందని షిరీన్ రహమాన్ పేర్కొనగా శంకర్ నాయక్ స్పందించి ఉన్నతాధికారుల దృష్టి ఈ విషయం తీసుకువెళ్లి కాలుష్య నియంత్రణకు తగు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## టెన్త్ విద్యార్థికి ప్లాంక్‌తో కొట్టిన టీచర్..

### విద్యార్థి తలకి గాయం, తీవ్ర రక్తస్రావం .. విమ్స్‌లో చికిత్స అందించిన తల్లితండ్రులు!!

### - సీతాంజలి స్కూల్ యాజమాన్యం నిరక్ష్యంపై విమర్శలు.. స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం... డిఈఓ ప్రేమ్ కుమార్



ఆరిలోవ, జనవరి 6, ప్రభాతవార్త

విద్యార్థులకు ఉన్నత చదువును అందించవలసిన ఉపాధ్యాయులే చిన్నారులపై విచక్షణీయంగా దాడికి పాల్పడుతున్నారు. ఆరిలోవ అంబేద్కర్ నగర్‌లో ఉన్న సీతాంజలి స్కూల్లో దారుణం చోటు చేసుకుంది. పదో తరగతి చదువుతున్న విద్యార్థి తరగతి గదిలో అల్లరి చేస్తున్నాడని మాథ్స్ టీచర్ ప్లాంక్‌ను ఆ విద్యార్థిపై విసరడంతో విద్యార్థి తలకి బలమైన గాయం అయింది. దీంతో ఆ విద్యార్థికి తీవ్ర రక్తస్రావం అవ్వడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గాయపడిన విద్యార్థిని విమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందజేశారు. తరగతి గదిలో ఇంత జరిగినా సీతాంజలి స్కూల్ యాజమాన్యం మాత్రం పట్టించకపోవడంపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా అబ్బాయికి ఇంత బలమైన గాయమైన స్కూల్లో కనీసం ప్రథమ చికిత్స కూడా అందించలేదని, విద్యార్థులపై స్కూల్ యాజమాన్యానికి ఇంత నిరక్ష ్యమ్మా అంటూ తల్లితండ్రులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం... జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ సీతాంజలి స్కూల్లో జరిగిన సంఘటనపై డిఈఓని వివరణ కోరగా... టెన్త్ విద్యార్థిపై దాడి జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకొని నిరక్ష ్యం వహించిన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని, స్కూల్ యాజమాన్యానికి నోటీసులు అందజేసి పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపడతామని డిఈవో ప్రేమ్ కుమార్ తెలిపారు.

## రబీ పంటల సాగుపై కృష్ణాపురంలో రైతులకి శిక్షణా కార్యక్రమం

పద్మనాభం, జనవరి 6, ప్రభాతవార్త



రబీ సీజనులో వేసిన పలు రకాల పంటలపై మంగళవారం మండలంలో కృష్ణాపురం గ్రామ పంట పొలాలలో రైతులకి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రాజుకుమార్, సౌజన్యలు మాట్లాడుతూ మెక్కజొన్న, వరి, చోడిపంటలకి సోకనున్న, అగ్గి తెగలు కలుపు నివారణలకి మందులను సూచించారు. జె.డి. అప్పలస్వామినాయుడు మాట్లాడుతూ మొక్కజొన్న పంటకి ఎరువుల అధికంగా వాడకూడదని సూచించారు. అలాగే యాజమాన్య పద్దతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ చలం, రైతులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి

మాధవధార, జనవరి 6, ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమంలో భాగంగా ఉప రవాణా కమీషనర్ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్ ఆదేశాలు మేరకు గంభీరం డ్రైవింగ్ ట్రాక్ నందు డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు రవాణా శాఖ అధికారులు రహదారి నియమ నిబంధనలపై ప్రతిజ్ఞ జాతీయ రహదారిపై రహదారి నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. మోటార్ వాహన చట్టం ప్రకారం నిర్దేశించిన వేగ పరిమితులు, మద్యం సేవించి వాహనం నడిపితే కలిగే అనర్థాల గురించి విపులంగా వివరించారు. వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే మద్యం, మాదక ద్రవ్యాల వినియోగం వాహన నియంత్రణపై కలిగించే దుష్ప్రభావాలను వివరించారు. రహదారి నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాల తగ్గుదలకు దోహదపడుతుందని సూచించారు.స్టెల్లా మేరీస్ స్కూల్,ఆదిత్య ఉమెన్స్ డిగ్రీ కాలేజ్‌లలో అవగాహన కల్పించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఆనందపురం, జనవరి 6, ప్రభాతవార్త



మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ జి.శ్యామ్ బాబు తెలిపారు. మండలంలోని సొంట్యాంలో మంగళవారం విద్యుత్ సమస్యలు, పీఎం సూర్య గర్ (సోలార్ రూఫ్ టాప్) పథకం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ జి.శ్యామ్ బాబు మాట్లాడుతూ, సొంట్యాంలో గ్రామ పంచాయతీలో సుమారు రూ.26 లక్షలతో మూడు ట్రాన్స్ఫార్మర్‌లు, 50 వరకు ఇంటర్మీడియట్ పోల్స్, 15 వరకు డ్యామేజ్డ్ పోల్స్ తీసి కొత్త పోల్స్ ఏర్పాటు చేసామని చెప్పారు. గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని చెప్పారు. పీఎం సూర్య గర్(సోలార్ రూఫ్ టాప్) పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. ఆ పథకం కింద 1కిలోవాట్‌కు రూ.30 వేలు, 2కిలోవాట్ కు రూ.60వేలు, 3కిలోవాట్‌కు రూ.78వేలు చొప్పున ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఎస్. రాజశేఖర్, లంక రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోరాడ వెంకట రమణా రావుఏఈ ఎం.అప్పల నాయుడు, లోకిరెడ్డి అచ్చి బాబు, కోరుకొండ వెంకట రావు, కోరుకొండ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 1/6/2026 10:33 PM Page 1






## ఘర్షణ పరిష్కారం సానుకూల దృక్పథ వికాసంపై అవగాహన శిబిరం

### - మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహణ

**కొయ్యూరు, జనవరి 6, (ప్రభాతవార్త)**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘర్షణ పరిష్కారం మరియు సానుకూల దృక్పథ వికాసం అనే అంశంపై ఒకరోజు అవగాహన శిబిరం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పీఎం-ఉషా పథకం కింద జీవితఖ పథకం ద్వారా మంజూరైన నిధులతో చేపట్టారు. ఈ శిబిరాన్ని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిట్టిబ్బాయి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం సీటీటీ డైరెక్టర్ శ్రీ ఆర్. మధుసూదన్ రావు ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరై విద్యార్థులకు ఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించే మార్గాలు, జీవితంలో సానుకూల దృక్పథం యొక్క ప్రాధాన్యతను సరళంగా వివరించారు. విద్యా జీవితం, వ్యక్తిగత జీవితం మరియు భవిష్యత్ వృత్తి జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా సమర్థంగా ఎదుర్కోవాలో ఉదాహరణలతో వివరించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ శిబిరానికి డా. వి. చిట్టిబ్బాయి అధ్యక్షత వహించగా, మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధ కస్పేనరేగా వ్యవహరించారు. కార్యక్రమ సమన్వయకర్తలుగా డా. జి. పుష్పధనుంజయ్, మరియు వరిత్ర అధ్యాపకురాలు భువనేశ్వరి దేవి విశేషంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపప్రిన్సిపాల్ డా.వి.కె.టి. మహాలక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. బి. కృష్ణ, మంగమ్మ, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు కుమారి, డా. శ్రీ విద్య, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు శేఖర్, రాజకీయ శాస్త్ర అధ్యాపకులు రమణ, హిందీ అధ్యాపకురాలు సౌమిత్రి తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు. శిబిరం అనంతరం విద్యార్థులు వనరుల వ్యక్తితో ముఖాముఖి పరస్పర చర్చలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, సానుకూల ఆలోచనా విధానంతో సమస్యలను ఎదుర్కొనే అవగాహన కలిగిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. తమ స్పందనలను తెలియజేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 90 రాయితీ పై వేరుశనగ విత్తనాలు పంపిణీ

**గూడెం కొత్తవీధి జనవరి 6 (ప్రభాతవార్త)**



మండలంలోనీ దామనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రస్తుతం రబి సీజన్ లో గ్రామం లో వరి పంట నారుమడి దశలో ఉందన్నారు. వరి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు కోసం చెప్పడం జరిగిందనీ అలాగే ప్రస్తుతం గ్రామంలో వేరుశెనగ పంట వేయడానికి రైతులు ఆశక్తి గా ఉన్నారనీ కావున రైతులకి 90 రాయతీ పై వేరుశెనగ విత్తనాలు ఇస్తామని మండల వ్యవసాయ అధికారి దాసరి గిరి బాబు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కుందేరి రామ కృష్ణ, నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పిఎస్‌పికే ట్రస్ట్ చే వృద్ధులకు రగ్గులు, పండ్లు పంపిణీ

**కొయ్యూరు, జనవరి 6 ప్రభాతవార్త**



మండలంలోని పరిధిలోని తాటిమానుపాలెం గ్రామంలో పిఎస్‌పికే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి4 దత్తత గ్రామాల్లో భాగంగా తాటిమాను గ్రామాన్ని ఎంచుకొని, అక్కడ నివసిస్తున్న 10 మంది నిరుపేద వృద్ధులకు చలి రక్షణ కోసం రగ్గులు, పండ్లను పంపిణీ చేశారు. సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా వృద్ధులను ఆదుకోవడం సంతోషంగా ఉందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌పికే ట్రస్ట్ అధ్యక్షులు కె.ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్.చంద్ర రావు, కోశాధికారి ఎస్ లవరాజు, సభ్యులు కె. వీర్రాజు పాల్గొన్నారు. అలాగే గ్రామ కమిటీ సభ్యులు పాంగి చిన సన్యాసిరావు, కె.దార మల్లేష్, కే.వెంకట రమణ మరియు ఇతర గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రకు రుణపడి ఉంటాం

**కొయ్యూరు జనవరి 6, ప్రభాతవార్త**



తమ పంచాయతీ పరిధి గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు వెచ్చించి పంచాయతీ అభివృద్ధికి దోహదపడిన జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు రుణపడి ఉంటామని మండలంలోని కినపర్తి పంచాయతీ సర్పంచ్ రేమెల శ్రీనివాస్, ఇతర పంచాయతీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇంతవరకు తమ పంచాయతీలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో వీధి రోడ్లన్నీ బురదమయమై ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవతో తమ కష్టాలు తీరాయని ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏ ఎస్ ఆర్ జిల్లా కోఆర్డినేటర్‌గా హరిబాబు..

**అరకులోయ, జనవరి 6, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కోఆర్డినేటర్ గా అరకులోయ కు చెందిన కాపుగంటి హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య జర్నలిస్టుల సంఘం సర్వసభ్య సమావేశం రాష్ట్ర రాజధాని అమరావతిలో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో సమస్యలు చర్చలు ముగిసిన అనంతరం రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక కూడా జరపడం జరిగింది. ఈ ఎన్నికలలో ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రవికుమార్ ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా చలపతి రవికుమార్, కోశాధికారిగా పూసర్ల రాజా ఎన్నికయ్యారు. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల జోనల్ ఇన్చార్జిగా శ్రీనివాస్ ,, అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ గా కె.వి.జే మాణిక్యాలరావు, విశాఖ జిల్లాకు కోఆర్డినేటర్ గా ఎస్ వి ఆర్ గుప్తా , విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ గా సముద్రాల నాగరాజు, ఇంకా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం జర్నలిస్టులు వివిధ పదవులలో కార్యవర్గ స్థానాలలో నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రఖ్యాత పెనుగొండ క్షేత్రం పీఠాధిపతి బాల స్వామీజీ ఆశీస్సులు అందజేయడమే కాకుండా ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ జర్నలిస్టుల కార్యవర్గంలో అల్లూరి జిల్లాకు సంబంధించి అరకులోయ నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా రిపోర్టర్ పనిచేస్తున్న కాపుగంటి హరిబాబు కు కోఆర్డినేటర్ గా స్థానం లభించడంపై ఈ ప్రాంత జర్నలిస్టులతో పాటు అరకులోయ ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంఘం కార్యవర్గంలో అల్లూరు జిల్లా కో ఆర్డినేటర్ గా స్థానం లభించడంపై అరకులోయ సీనియర్ రిపోర్టర్ కాపుగంటి హరిబాబు ఆనందం వ్యక్తం చేయడమే కాకుండా తనకు స్థానం కల్పించిన ఆర్యవైశ్య సంఘ జర్నలిస్టులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

### పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్స్, సర్వే సమస్యలను

# సంక్రాంతిలోపు పూర్తిచేయాలి

- ప్రతి మండలంలో వారంలో ఒకరోజు ఆర్డీవో నేతృత్వంలో రెవెన్యూ కమిటీ
- పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించుటకు ప్రత్యక్ష పర్యవేక్షణ
- జిల్లాలో పెండింగ్ ఉన్న రెవెన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,జనవరి6, ప్రభాతవార్త:**



జిల్లాలో పెండింగ్‌లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, సర్వే సమస్యలను సంక్రాంతి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ పీవో ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా రెవెన్యూ సంబంధిత సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించాలని. మండలంలో వారీగా పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, రీసర్వే సంబంధిత సమస్యలు అధికారులను మండల తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి వారం ఒకరోజు ఆర్డీవో నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఒక్కొక్క మండలంలో పర్యటించి రెవెన్యూ దస్త్రాలపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలన్నారు. జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన జటిలమైన సమస్యలను సిసిఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్లడం పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి సచివాలయ సిబ్బంది, వీఆర్వో సర్వేయర్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ శత శాతం పూర్తి చేయాలని, పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. మండలాల్లో పెండింగ్ ఉన్న చౌక దుకాణాల రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాలకు సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు తీసుకోవాలన్నారు. రేషన్ పంపిణీ, స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు సమగ్ర సమాచారంతో చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సభ్యుల ఈ కెవైసీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గృహ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. జీవో ఎంఎస్ 23 ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను గుర్తించాలన్నారు. పౌష్ఠాహారలోపం(పౌష్టికాహార లోపం)తో బాధపడుతున్న ... సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటలో ప్రభుత్వ రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదు దారుని తో సమస్య యొక్క అంశంపై వివరించి సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. పెండింగ్ లో ఉన్న కుల ధ్రువీకరణ పత్రాలను కూలం కుషంగా పరిశీలన చేసి మంజూరు చేయాలన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కారం కాని భూ సమస్యలకు సంబంధించిన పరిష్కారం కాని సివిల్ సమస్యలను ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గల జిల్లా పిజిఆర్ఎస్ ఫిర్యాదుల విభాగంలో తనిఖీ చేసి పెండింగ్ అప్లికేషన్ల వివరాలు,సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, చింతూరు ఇంచార్జ్ పివో శుభం నొక్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత అరకు లక్ష్యంగా ప్రత్యేక క్యాంపు

### - ఎంపీడీవో లవరాజు

**అరకులోయ, జనవరి 6, ప్రభాతవార్త :**




పర్యాట కేంద్రమైన అందాల అరకులోయను పరిశుభ్రంగా ఉంచేందుకు గాను, ప్లాస్టిక్ రహిత అరకు ను లక్షయంగా చేసుకొని ప్రత్యేకంగా క్లీన్ అరకు అనే పేరుతో కార్యక్రమమును నిర్వహించినట్లు స్థానిక ఎంపీడీవో లవరాజు తెలిపారు. మంగళవారం దీనిలో భాగంగా మండలం లోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన సుంకర మెట్ట ఉడెన్ బ్రిడ్జి నుండి పద్మపురం, కెనరా బ్యాంకు వరకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ, రహదారికి ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ ను ఎరివేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీడీవో చెప్పారు. అదే విధంగా పర్యాటకులకు అరకులోయ లో ప్లాస్టిక్ వాడకం మరియు పబ్లిక్ స్థలాల్లో గర్బజ్ వేయకుండా అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమం లో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, వి బి జి ఆర్ ఏ ఎం జి సిబ్బంది పాల్గొని సుమారు గా 100 బ్యాగులతో ప్లాస్టిక్ ను సేకరించారు. అదేవిధంగా దుకాణాలు, హోటళ్ల యజమానులకు విధిగా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రోడ్ పైన చెత్త వేయకుండా అవగాహన కల్పించడం తో పాటు నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా వేయడం జరుగుతుందని నోటీసులు జారీ చేశారు.

## పూరీలు దగ్ధం..తృటిలో తప్పిన పెను ప్రమాదం..

### - ఎమ్మెల్యే ఆదేశాలతో వైసిపి నాయకులు నితవసర సరుకులు పంపిణీ

**గూడెం కొత్తవీధి, జనవరి 6, ప్రభాతవార్త**



మండలంలోని జీ.కే వీధి పంచాయితీ ఆర్.వి.నగర్ గ్రామంలో సోమవారం అర్ధ రాత్రి 12:30 గంటల సమయంలో మంటలు చెలరేగి నిక్కుల సావిత్రి కి చెందిన గృహం పూర్తిగా దగ్ధమైంది.విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు,అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు వెంటనే మండల నాయకులకు ఆదేశించడం తో జీ.కే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో 50 కేజీలు బియ్యం,చిరు ఆర్థిక సహాయం,మరియు నిత్యావసర సరుకులను మండల వైసీపీ నాయకుల తరలి వెళ్లి కుటుంబానికి పరామర్శించి నిత్యవసరాలు అందజేశారు.





హఠాత్తుగా చెలరేగిన మంటలతో ఇలా ఇల్లు మొత్తం కాలిపోవడం చాలా బాధాకరంమని తెలుపుతూ అన్ని రకాల ఆదుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టి ఆదుకునేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీ.కే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర,జీ.కే వీధి 2 ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, రింతాడ ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ,జీ.కే వీధి మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల యువజన అధ్యక్షులు కొర్ర బాబి,జీ.కే వీధి మండల ఎస్టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,జీ.కే వీధి మండల సోషల్ మీడియా అధ్యక్షులు పాతూను లక్ష్మణ్,ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు,ఆర్.వి.నగర్ వార్డ్ మెంబర్ అరికట అంజి,సూపర్ సర్పంచ్ కొర్ర కృపా,వైసీపీ సీనియర్ నాయకులు రాజారావు,కొర్ర శాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సరుకుల కోసం ఇక్కట్లు

**హుకుంపేట జనవరి 6,ప్రభాతవార్త**



మండలంలోని గత్తుం పంచాయతీ వెలుగపాడు కరకవలస బాలింతలు గర్భిణీ స్త్రీలు చీకటి పుట్టు అంగన్వాడి సెంటర్‌లో రెండు కిలోమీటర్లు మైళ్ళ దూరం అంగన్వాడి సరుకుల కోసం ప్రయాణాలు సాగిస్తున్నారు. కొండ ప్రాంతం కావడంతో రహదారి సౌకర్యం లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఎన్నోమార్లు ఉన్నత ఉన్నతాధికారులకు గ్రామస్తులు విన్నవించిన మినీ సెంటర్ ఏర్పాటుకు అవకాశం కల్పించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులతోనే ప్రయాణాలు సాగిస్తున్నారు ఐసిడిఎస్ శాఖ నిర్లక్ష్యంతోని ఇటువంటి తప్పిదాలు జరుగుతున్నాయని. గ్రామ మహిళలు ఆరోపిస్తున్నారు. వెలగపాడు గ్రామంలో మహి గర్భిణీ స్త్రీలు బాలింతలు పదిమంది వరకు ఉన్నారని. అరకవలస బాలింతలు గర్భిణీ స్త్రీలు 15 మంది ఉన్నారని వీరందరూ కలిసి చీకటి పుట్టు అంగన్వాడి సెంటర్ కు స్టాక్ తెచ్చేందుకు వెళ్లడం వలన ఎంతో ఇబ్బందిగా ఉందని మహిళలు అంటున్నారు. ఐసిడిఎస్ అధికారులు స్పందించి వెలుగపాడులో మినీ సెంటర్ ఏర్పాటు చేస్తే కష్టాలు తీరుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు స్పందించి మినీ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలు కష్టాలు తీర్చాలని మహిళలు కోరుతున్నారు. వెలుగపాడు నుంచి గర్భిణీ స్త్రీలు చీ కటీ పుట్టు కొచ్చేందుకు రెండున్నర కిలోమీటర్లు నడవడానికి అనేక అవస్థలు పడుతున్నామని మహిళలు అంటున్నారు.

## 170 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం.. ఏ ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో 170 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని ఏ. ఓ చక్రధర్ అన్నారు. రాజవొమ్మంగి, జడ్డంగి గ్రామాల్లో ఆరుగురు ప్రవేటు డీలర్లు, రాజవొమ్మంగి గ్రోమోర్ షాపు, రైతు సేవా కేంద్రంలో ఈ యూరియా నిల్వలు ఉన్నాయని అన్నారు. నిర్ణిత ధర చెల్లించి యూరియాను తీసుకొని వెళ్ళవచ్చునని అన్నారు.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా మినుముల గోపాల పాత్రుడు

**పాడేరు, జనవరి 6: ప్రభాతవార్త:**



బీజేవైఎం అల్లూరి జిల్లా అధ్యక్షులు గా మినుముల గోపాల పాత్రుడు నీ నియమిస్తూ మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మతం శాంత కుమారి నియామక పత్రాన్ని గోపాల పాత్రుని కి అందజేశారు, గోపాల పాత్రుడు గతం లో ఏబీవీపీ లో జిల్లా, రాష్ట్ర బాధ్యతలు నిర్వహించి విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశారు, అనంతరం బీజేపీ లో చేరి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా బాధ్యతలు నిర్వహించారు,రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మారటం తో మొత్తం పాత కమిటీ రద్దు కాగా మంగళవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గా మినుముల గోపాల పాత్రుడు నీ ఆమె ప్రకటించారు, ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ శ్రేణులు, అనుబంధ సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా గోపాల పాత్రుడు మాట్లాడుతూ తనకి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గా అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి, బీజేపీ జిల్లా అధ్యక్షులు మతం శాంత కుమారి కి ధన్యవాదములు తెలిపారు, జిల్లా లో బీజేవైఎం బలోపేతానికి తన వంతుగా విశేషా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వైద్యశాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మోసం

- *గిరిజన మహిళకు రెండు లక్షల ముప్పై వేలు వెంటనే తిరిగి ఇవ్వాలని డిమాండ్*
- *టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి*

**పాడేరు, జనవరి 6, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పెట్ పేట మాలిపుట్టు గ్రామానికి చెందిన వంతల ఊర్మిళ తండ్రి రమ్ము జి ఎన్ ఎం జనరల్ నర్సింగ్ ఉత్తీర్ణత పొంది ఆమె ఉపాధి అవకాశాల కోసం వైద్య శాఖ ఆఫీస్ లో సమాచారం అడిగి తెలుసుకుంటున్న తరుణంలో విశాఖపట్నం కు చెందిన మురళి గణేష్ అనే వ్యక్తి డి.ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్నానని జనరల్ నర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని ఉద్యోగం కావాలంటే రూ/2,30,000 రెండు లక్షల ముప్పై వేల రూపాయలు 2023 డిసెంబర్ నెలలో ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటికి వంతల ఊర్మిళకి ఉద్యోగం ఇప్పంచలేదని గోమంగి పి హెచ్ సి లో నర్సింగ్ పోస్ట్ ఖాళీగా ఉందని పేక్ కాల్ లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. మురళి గణేష్ కు ఎన్ని సార్లు ఫోన్ చేస్తున్న కనీసం స్పందించటం లేదు సదరు మహిళను మోసం చేసిన మురళి గణేష్ తక్షణమే తీసుకున్న డబ్బులు రికవరీ చేసి సదరు మహిళకు న్యాయం చేయాలని పాండురంగ స్వామి డిమాండ్ చేసారు. అలాగే గిరిజన మహిళకు మోసం చేసిన మురళి గణేష్ కు శిక్ష పడేలా చూడాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అధికారులను కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**పాడేరు,జనవరి 6, ప్రభాతవార్త**

జి.మాడుగుల మండలం కుల్పాడు గ్రామం: కుల్పాడు గ్రామానికి చెందిన గసడి ధర్మరావు గుండెపోటుతో అకాలమరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను అరకు పార్లమెంట్ సభ్యురాలి భర్త చెట్టి వినయ్ అన్న పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల వైస్ ఎం.పీ.పీ కే.సత్యనారాయణ , రూడకోట సర్పంచ్ సురేష్, మాజీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కే. కాంతారావు, ఉద్యోగులు వెంకట్రావు, కామేశ్వర్రావు, సత్యనారాయణ, కే. లక్ష్మణ్ రావు, అలాగే అఖిల్, మర్రి బాలరాజు, క్రాంతి, చంటి, రవి, ఉద్రంగి శేఖర్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 72 పదోతరగతి పరీక్ష కేంద్రాలు

- పదోతరగతి ఉతీర్ణత పెంపుకు 100 రోజులు ప్రత్యేక ప్రణాళిక
- జిల్లా విద్యాధికారి డా. కె.రామకృష్ణారావు

**రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త**



అల్లూరి, పోలవరం జిల్లాలు పరిధిలో గల 72 పదోతరగతి పరీక్ష కేంద్రాల్లో 11, 985 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలను వ్రాయనున్నట్లు జిల్లా విద్యాధికారి డా. కె. రామకృష్ణారావు అన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత పెంపుకు 100 రోజులు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలను పరిశీలించారు. పదోతరగతిలో నూరు శాతం ఉతీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముస్తాబు కార్యక్రమము పాఠశాలలో అమలు జరుగు విధానాన్ని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ముస్తాబు కార్యక్రమం అమలు విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. డిఎస్సీ లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఉన్నత విలువలుతో కూడిన విద్యా ప్రమాణాలతో బోధన సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డా. కె. రామకృష్ణారావు, యం. ఇ.ఓటి. సూరయ్యరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మీ, సి ఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు శివకృష్ణ, బొజ్జయ్య, ఉదయ్, అందరూ పాల్గొన్నారు.



## మంపలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

**కొయ్యూరు జనవరి 6 ప్రభాతవార్త**



మండలంలోని మంప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు కాంపస్ బాక్సులు బహుమతిగా అందించారు. ప్రభుత్వ అందించే బీమా పథకాలు, అటల్ పెన్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఎం. రవితేజ, వై. చిరంజీవి, వి.రవి ప్రసాద్, వి. వరప్రసాద్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు.